
BOBBY.NANI
కొన్ని సంవత్సరములకు...
ముందు...
VAARADIONLINE DIGITAL PUBLICATIONS

కొన్ని సంవత్సరములకు... ముందు

బాబి.నాని

ఈ ''కొన్ని సంవత్సరముల ముందు '' రచనను ఫేస్బుక్ మిత్రుడు బాబి నానీ గతేడాది జనవరి మరియు ఫిబ్రవరిల్లో పేస్బుక్ ద్వారా 37 భాగాలుగా పోస్టుల రూపంలో వెలువరించారు. ఆ 37 భాగాల పోస్ట్ లను కూర్చి పుస్తకం రూపమిచ్చి వారధి ఆన్లైన్ యొక్క మొదటి డిజిటల్ ప్రచురణగా మీ ముందుకు సగర్వంగా తెచ్చింది ఇందుకు అనుమతినిచ్చినా '' బాబి నాని గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు

మురళీకృష్ణ [అడ్మిన్]

www.vaaradhionline.com

2017-2018

ముందుమాట

46 రోజుల నిర్విరామ, నిరంతర అనేకానేక ఆలోచనల ప్రవాహపు సంద్రములోనుంచి మీ ముందుకు వచ్చిన ఈ "కొన్ని సంవత్సరములకు ముందు... " మాహా కావ్యం.. చిత్తశుద్ధితో, స్తితప్రగ్నుడనై, ఇదే లోకంగా ఒక మహాయజ్ఞం గా భావించి తుదకు సంపూర్ణం చేసి మీకు అందించాను.. ఈ మధ్యలో నాకు ఎన్నో, ఎన్నెన్నో అనుభవాలు ఎదురయ్యాయి.. వాటిల్లో కొన్ని.. ...

వందల సంఖ్యలో మిత్రులను సమకూర్చుకున్నాను... మహా మహా పండితులతో, పరమ పురుషులతో ఒక స్నేహపూర్వక సాంగిత్యం సమకూరింది.. మాతృత్వాన్ని పంచె తల్లులు, ప్రేమను పంచే సోదరీలు, బయ్యా అంటూ ... నిష్కల్మషమైన మనసుతో కమ్మగా పిలిచే సోదరులు, మిత్రమా, నేస్తమా, స్నేహమా అంటూ సెలయేరులా సవ్వడి చేస్తున్న నా స్నేహితులు, స్నేహితురాళ్ళు, అల్లుడూ నువ్వు చిన్నారి పెళ్ళికూతురు రచయితను తలదన్నేలా రాస్తున్నావ్ రా అని వెనుకనుంచి భుజం తట్టిన మామయ్య లాంటి మహాత్ములను.. నాకు జన్మనిచ్చిన కొన్ని గంటలకే చనిపోయిన నా తల్లిని .... ఇన్ని సంవత్సరాలు అయినా కూడా నీ మాటలతో ఆమెను, ఆమె నాకు జన్మను ఇస్తున్న సమయాన్ని కళ్ళకు కట్టినట్లు చెప్పి ఒకరోజంతా కంటికి తీరికే లేకుండా చేసావ్ కదా బయ్యా ... అన్న ఒక సోదరుని మాటని ఎలా మరచిపోగలను... నా పిల్లల్ని నీలానే పెంచుకోవాలని వుంది నాని అన్న ఒక తల్లి అన్న మాటను ఏల మరవను.. పొగడ్తలకోసం, కామెంట్ల కోసం పనికిమాలినవి రాస్తూ నీ సమయాన్ని జ్ఞానాన్ని వృధా చేస్తున్నావని అన్న నా ఆప్త మిత్రుని మాటకు..... తిరిగి నేను కొంచం తననే వేలెత్తి అన్న మాటను .... ఎందుకు అలా అన్నానా ?? అని రెండు రోజులు తలుచుకొని బాధపడిన సంగతులని ఎలా మరువగలను... గూగుల్ లో ఈ కథను కాపీ చేసి ఇక్కడ పెడుతున్నావ్ ... అన్న ఒక మిత్రుడను ఎలా మరవను.. ఇలా ఒక్కటి కాదు, వంద కాదు, అంతకన్నా ఎక్కువ విమర్శలు, పొగడ్తలు నాకు ఎప్పుడూ వుంటూనే వుంటాయి.. విమర్శలలో నాలో వున్న లోపాల్ని, పొగడ్తలలో ఎదుటివారి ఆతర్యాన్ని లోతుగా అధ్యయనం చేస్తూ ఎప్పటికప్పుడు నన్ను నేను మార్చుకుంటూ, మలుచుకుంటూ వెళ్తున్నాను.. వెళ్తాను కూడా..

పొగడ్త అయినా, విమర్శ అయినా ఒకేలా స్పందిస్తూ వారి వెలకట్టలేని అభిమానాలను అందుకుంటూ ముందుకు వేళ్తానే తప్ప మధ్యలో విరామం తీసుకోవడం, అలసిపోవడం నాకు చేతకాదు అని

మరొక్కసారి విన్నవించుకుంటూ.. ఈ కథ రాయడం మొదలు పెట్టిన దగ్గరనుంచి చివరి పంక్తి వరకు చదువుతూ వస్తున్న నా ప్రియ మిత్రులకు అందరికీ పేరు పేరునా ధన్యవాదములు తెల్పుకుంటూ.. అలాగే మంచి మంచి చిత్రాలను అందించిన గూగుల్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ.. నేనేనా ఇన్ని పుటలు, ఇంతటి మహా కావ్యాన్ని రచించింది..అంతటి జ్ఞానాన్ని నాకు అందించి, జన్మ నిచ్చిన నా తల్లి, తండ్రులకు పాదాభివందనం చేస్తూ.. అసలు ఈ కథ రాయాలని నన్ను ప్రోద్బలించి నాతోపాటు పని చేస్తూ నాకు సోదరుని వరుస అయినటువంటి శ్రీధర్ అన్నకు నా నమస్సుమాంజలి తెల్పుకుంటూ.. అలాగే నా మరోసహోద్యోగి అయిన సురేష్ కి నా ఆనందాన్ని తెలియజేస్తూ ....

నా పక్కనే ఎప్పుడూ వెన్నంటే వుండి, అప్పుడప్పుడూ నా మస్తిష్కానికి అందని సూచనలు, సలహాలు ఇస్తూ వస్తున్న నా మార్గదర్శి అయిన నా అర్ధాంగి కి ఈ ప్రేమికుల రోజు చిరు కానుకతో తనకి అంకితం చేస్తూ ... ఇంతటితో సెలవు తీసుకుంటూ వున్నాను..

ఈ కథ నా జీవితంలో ఒక మైలురాయిగా మారిపోయింది.. నేనేంటో నాకే కొత్తగా నన్ను పరిచయం చేసింది...

చివరగా ఒక్క మాట..

ఇలా రాయడం పెద్ద కష్టమేమీ కాదు.. దానికి కావాల్సిందల్లా.. కొంచం ఓపిక, రాయాలనే తపన, శ్రద్ధ వుంటే చాలు... దయచేసి ఒకరు రాసినవి మీరు రాసినట్లుగా వారి ఎంగిలిని తాకకండి.. మీరేంటో మీరు తెలుసుకోండి.. స్వతహాగా రాయడం అలవాటు చేసుకోండి.. రేపటి మీ, మీ పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయండి.. కాపీ అనే బీటలులా వారి జీవితాన్ని మారనివ్వకండి.

--- బాబీ.నాని [రచయిత]

కొన్ని సంవత్సరములకు ముందు ....

ఒక నిరుపేద కుటుంబం వుండేది. తండ్రి పేరు శేఖర్, తల్లి పేరు మంజుల, బాబు పేరు రవి, పాప పేరు రమ్య..... తల్లి, తండ్రులు అయిన శేఖర్, మంజుల పొలం పనులలో ఎప్పుడూ కష్టపడుతూనే వుండేవారు.. వారు యెంత కష్టపడినా కూడా ప్రతీ రోజు వారి కుటుంబములో ఎవరో ఒకరు నీళ్ళు తాగి సరిపెట్టుకునే వారు... పాప (రమ్య)కు 5 ఏళ్ళు, బాబు (రవి) కు 8 ఏళ్ళు ... రమ్య చాలా చాలాకీగా ఉంటూ వుండేది. కాని రవి మాత్రం ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ అసహనంతో, అసంతృప్తితో, ఈ ప్రపంచంలో తను మాత్రమే వొంటరి అన్నట్లు ఉండేవాడు... తల్లి, తండ్రులు బిడ్డలకు సరిగా తిండికూడా పెట్టలేక పోతున్నామే అనే బాధ ఒక పక్క వుంటే, రవి ప్రవర్తన చూసి మరింత కృంగిపోయి జీవించుచుండగా ...ఒకరోజు ..

అందరితో చాలా పొదుపుగా మాట్లాడే రవి చాలా చలాకీగా ఈ మధ్య కాలంలో ఎవరితోనో మాట్లాడుతున్నట్లుగా అతని తల్లి, తండ్రులు గమనించారు.. కాని ఎవరితో అన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు... అలా కొన్ని రోజులు గడిచిపోయాయి... రవిలో రోజు రోజుకో మార్పు సంతరించుకుంటూ వుంది.. ప్రతీ పనిలోనూ వేగం, తెలివితేటలూ, చలాకీ తనం, అంత చిన్న వయస్సులోనే ఎవరితో ఎలా మాట్లాడాలో అలా మాట్లాడే స్వభావం అన్నీ కళ్ళముందే చక చకా జరిగిపోతున్నాయి... నిరుపేద కుటుంబం అయినందువల్ల రవి గవర్నమెంట్ స్కూల్ లో చదివేవాడు... ప్రతీ క్లాసు లో ముందంజలో ఉండేవాడు ... అతని తల్లి, తండ్రులు ఏంతో సంతోషంలో మునిగిపోయారు... కాని ఎందుకు ఇలా రవి లో మార్పు వచ్చినదో అనే అంశాన్ని పూర్తిగా విస్మరించారు... ఇదే విషయం ఒకరోజు మంజుల తన భర్తతో ప్రస్తావించగా ఏది ఏమైతే మనకెందుకు మన బిడ్డ మనకు దగ్గరయ్యాడు వాడి ప్రవర్తనలో మార్పు వచ్చింది ... జరిగిన విషయాలు మనకు అనవసరం జరుగుతున్న పరిస్థితులే మనకు ముఖ్యం అని శేఖర్ తన భార్య మంజులతో చెప్పాడు... ఆమె కూడా అందుకు అడ్డు చెప్పకుండా అంతటితో ఈ విషయాన్ని వదిలేసింది...

రవి పెరిగి పెద్దవాడు అవుతూ 10 వ తరగతికి వచ్చాడు.. తల్లి, తండ్రులు ఇద్దరూ ఆలోచనలో పడ్డారు... బిడ్డల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మనం అందరం ఈ గ్రామంలోనే వుంటే పిల్లలకు భవిష్యత్తు అనేది వుండదు... ఎదుగు, బొదుగు లేకుండా ఎన్నో ఏళ్ళనుంచి ఇక్కడే వున్నాం... రవి పెద్దవాడు అవుతున్నాడు బాగా చదువుతున్నాడు.. రమ్య కూడా వయస్సుకు వస్తుంది. తనకు మంచి

సంబంధం చూసి అత్తవారింటికి పంపించాలి... అందుచేత మనం మన పొలాన్ని ఎవరికైనా విక్రయించి ఈ గ్రామాన్ని వదిలి పట్నం పోదాం అక్కడ ఏదో ఒక పనిచేసుకుంటూ బిడ్డలను సక్కగా చూచుకుందాం .... అని మంజుల తన భర్త శేఖర్ తో చెప్తుంది ... శేఖర్ తన భార్య చెప్పిన మాటలను పదే పదే గుర్తుచేసుకుంటూ ఆలోచనలో పడిపోతాడు...

ఈ పొలం ఎన్నో తరాలుగా పెద్దలనుంచి మనకు సంక్రమించింది.. ఇప్పటివరకు ఇది మనకు ఒక ఆధారంగా నిలిచి వుంది.. ఇప్పుడు ఇది అమ్మాలంటే చాలా భయంగాను, భాదగాను వుంది మంజుల అని తన భార్యతో తన ఆవేదనను పంచుకుంటాడు శేఖర్ ... వెంటనే మంజుల ఇలా అంటుంది... మీరు చెప్పింది నిజమే అండి.. ఈ పొలం మనకు అమ్మలా ఇప్పటివరకు అండగా వుంది.. కాని పిల్లల భవిష్యత్తు ఈ పొలం మీదేకదా ఆధారపడివుంది.. మనకు వేరే ఆస్తి లేదు కదా.. మీరు ఇంకేమి ఆలోచించకుండా జరగాల్సిన పని చుడండి అని చెప్తుంది... అందుకు శేఖర్ సరే నాకు ఈ రాత్రికి గడువు ఇవ్వు నేను మరొక్కసారి ఆలోచించి పొద్దుగాలే చెప్తాను నా నిర్ణయం అని చెప్తాడు...

ఉదయం లేచి చూసేసరికి... వాళ్ళ అబ్బాయి రవి అక్కడ లేడు ... ఊరు మొత్తం వెతికి చూసారు ఎక్కడా కనిపించలేదు...

కొన్ని గంటల తరువాత రవి ఇంటికి వస్తాడు... రవిని చూసిన తల్లి, తండ్రులకు ఒకపక్క ఆనందం మరోపక్క కోపం తన్నుకు వచ్చాయి.. శేఖర్ గట్టిగా ఆవేశంతో ఏరా ఎక్కడకు వెళ్ళావ్ అంత ఉదయాన్నే ఎప్పుడూ లేదు ఏంటి ఈ కొత్త, కొత్త అలవాట్లు ఎవరు నేర్పించారు ఇదేనా నువ్వు స్కూల్ లో వెలగబెట్టే చదువు అని కోపంతో మాట్లాడుతుండగా .. మధ్యలో మంజుల జోక్యం చేసుకుని రేయ్ నాన్న, ఎక్కడకు వెళ్ళావ్ రా... మేమంతా యెంత కంగారు పడ్డామో తెలుసా ! అని చెప్పగానే రవి చెప్పిన సమాధానం విని నిర్ఘాంతపోతారు ...

నేను మన గ్రామానికి వుత్తరం వైపు వున్న తాతయ్య, నాన్నమ్మ ల ఇంటికి వెళ్లి వస్తున్నాను.. మీరు రాత్రి మాట్లాడుకున్న విషయం నేను విన్నాను... పొలం అమ్మాలా, వద్దా అని మీరు చాలా బాధపడుతూ వున్నారు కదా.. అందుకే తాతయ్య, నాన్నమ్మల అభిప్రాయాన్ని తెలుసుకొని వచ్చాను.. అని చెప్పగానే శేఖర్, మంజుల ఒకరి మొహాలు మరొకరు చూసుకున్నారు... ఇంతలో రమ్య వచ్చి హై అన్నయ్య నన్ను కూడా తాతయ్య, నాన్నమ్మ ల దగ్గరకు తీసుకు పోవచ్చుకదా అని

అడుగుతుండగా ... ఇంతలో శేఖర్, మంజుల తేరుకొని రమ్యా నువ్వు వెళ్లి పక్కన ఆడుకోమ్మా అని తనని పంపించేస్తారు...

రేయ్ రవి ఏం మాట్లాడుతున్నావ్ రా నువ్వు అని శేఖర్ అడుగగా... నిజం నాన్న... నేను తాతయ్య, నాన్నమ్మ ల అభిప్రాయం తీసుకున్నాను... వాళ్ళకు ఎలాంటి ఇబ్బంది లేదు అంట. మా భవిష్యత్తు కోసం మీరు తీసుకున్న నిర్ణయం సరియైనది అని ముఖ్యంగా ఈ ఆలోచనను చేసిన అమ్మను చాలా మెచ్చుకున్నారు.. అన్నట్లు మర్చిపోయా నాన్న, నిన్ను నానమ్మ మరీ మరీ అడగమని చెప్పింది.. నువ్వు రోజు రాత్రిపూట నానమ్మను తలుచుకొని ఏడుస్తూ ఉంటావంట కదా... అలా బాధపడకు అని చెప్పమని చెప్పింది... నీ వల్ల తను ఎప్పుడూ బాదపదలేదని చెప్పమని చెప్పింది..

ఇవన్నీ వింటున్న మంజులకు ఏమి అర్థం కాక అలానే నిస్తేజంగా నిలబడిపోయి వుంది... శేఖర్ మాత్రం కంటి నిండా నీటిని నింపుకొని అలా మాట పెగలని వాడిలా ఉండిపోయాడు.. ఏదో చెప్పాలనుకుంటున్నాడు శేఖర్ కాని గొంతు రావట్లేదు... కొన్ని నిమిషాలు అక్కడ నిశబ్ద వాతావరణం నెలకొంది..

మరికొన్ని నిమిషాల తరువాత ...

మంజుల ఆ నిశ్శబ్దాన్ని చేదించి .. ఏవండి ఏం మాట్లాడుతున్నాడు వీడు మీకేమన్నా అర్థం అవుతుందా అని అనగానే శేఖర్ వెంటనే రవి చెయ్యి పట్టుకొని తాతయ్య, నాన్నమ్మ లు ఉంటూ వున్న ... గ్రామానికి వుత్తరం వైపు వున్న స్మశానానికి తీసుకువెళ్లాడు.. మంజుల కూడా హడావిడిగా వారివేనుక పరుగులు తీస్తుంది.. అక్కడకు వెళ్ళాక గాని మంజులకు అసలు విషయం తెలియలేదు..

శేఖర్ రవి చెయ్యి పట్టుకొని అక్కడ రెండు పక్కనే వున్న సమాధుల దగ్గరకు తీసుకెళతాడు... ఇప్పుడు చెప్పురా రవి మీ తాతయ్య, నాన్నమ్మ లకు నన్ను క్షమించమని అని అక్కడ వున్న సమాధులమీద పడి ఏడుస్తూ వుండగా మంజుల వచ్చి శేఖర్ ని ఓదారుస్తుంది ... ఏమైంది అండి ? ఇవన్నీ వీడు ఎలా చెప్పగలుగుతున్నాడు ?? వీడికి ఎలా తెలుసు అని అడుగగా ... శేఖర్ మాట్లాడుతూ.. వాడికి చనిపోయిన మా అమ్మ, నాన్నలు కనిపిస్తున్నారు అని చెప్తాడు.. అది విన్న మంజుల ఆశ్చర్యంతో వెంటనే రవి దగ్గరకు వెళ్లి ఇలా అడుగుతుంది... నీకు కేవలం తాతయ్య,

నాన్నమ్మ లే కనిపిస్తున్నారా లేక అందరూ కనిపిస్తారా అని ... దానికి రవి మౌనంగా ఉండిపోతాడు... యెంత అడిగిననూ ససేమిరా చెప్పడు ... సరే గట్టిగా అడగడానికి ఇది సరియైన సమయం కాదని మంజుల ఆగిపోతుంది... కాసేపయ్యాక అందరూ ఇంటికి బయల్దేరుతారు...

కాని మంజులకు మాత్రం మనసు స్థిమితంగా లేదు... ఏవేవో భయాలు, ఎన్నో అనుమానాలు మనిషి వున్నా కాని మనసులో ఒకటే ఆందోళన... ఈ విషయాన్ని ఆరోజు రాత్రి తన భర్త శేఖర్ తో మాట్లాడుతుంది... ఏవండి నాకు ఎందుకో చాలా భయంగా వుంది వాడిని చూస్తుంటే... ఇది ఎక్కడకు దారితీస్తుందో అని అనుమానంగా వుంది.. ఒక్కటి మాత్రం చెప్పగలను వాడు మన దగ్గర ఏదో దాస్తున్నాడు... అదేంటో మనం కనుక్కోవాలి... దానికన్నా ముందు మనం వెంటనే ఈ వూరు వదిలి వెళ్లిపోవాలి.. ఇది చాలా అపాయంతో కూడుకున్న విషయం.. మీరు తేలికగా తీసుకోవద్దు అని భయపడుతూ చెప్తుంది. ఎందుకు మంజుల అంత భయపడుతున్నావ్ ?? ఇప్పటివరకు అంతా బాగానే వుంది కదా... రేపు వాడితో నేను ఏకాంతంగా మాట్లాడుతాలే దాన్నిబట్టి మనం నిర్ణయం తీసుకుందాం.. ఎలాగో వెళ్లాలని అనుకున్నాం కదా... అన్నీ అవే సర్దుకుంటాయి.. మనకు, మన పిల్లలకు ఏమి కాదు నువ్వు ధైర్యంగా వుండు... అని చెప్పి మంజులను నిద్రపించి శేఖర్ ఆలోచనలో పడతాడు..

శేఖర్ చిన్నప్పుడు జరిగిన కొన్ని సంఘటనలు ... తన కుమారుని విషయంలో మళ్ళీ ఎందుకు పునరావృతం అవుతున్నాయి అని ఆలోచిస్తూ వుండగా బయటనుంచి తనని ఎవరో చిన్నగా పిలుస్తున్నట్లు గ్రహిస్తాడు శేఖర్ ...

శేఖర్ బాల్య దశలో వున్నప్పుడు స్నేహితులు ఎవ్వరూ వుండేవారు కాదు కారణం వారి ఇల్లు వూరికి చాలా దూరంలో విసిరినట్లు వుండేది... చుట్టుపక్కన ఇరుగు, పొరుగు ఎవ్వరూ వుండేవారు కాదు... శేఖర్ వాళ్ళ తల్లి, తండ్రులు ఎప్పుడూ పనుల్లో మునిగిపోయేవారు.. శేఖర్ మాత్రం తనలో తనే ఏదేదో మాట్లాడుకుంటూ పిచ్చివాడిలా ఉండేవాడు.. అలాంటి ఒక పరిస్థితిలో శేఖర్ కొన్ని రోజులకు ఒంటరిగా ఉండటానికి అలవాటుపడిపోయి ఇంటికి వచ్చిన తల్లి, తండ్రులతో కూడా మాట్లాడేవాడు కాదు... ఇవన్నీ వాళ్ళకు తెలిసేవి కావు... వేళకు తింటున్నాడ, నిద్రపోతున్నాడ అనే విషయం కూడా పట్టించుకోకుండా వారి వారి పని వత్తిడిలో కాలం గడిపేవారు... శేఖర్ ఒక్కడే సంతానం కావడం వల్ల అతను ఇంకా కృంగిపోయేవాడు... కొన్ని సంవత్సరముల తరువాత (యుక్త వయస్సు లో వున్నప్పుడు) ...

శేఖర్ ని ఎవరో పిలిచినట్లు ఒక గొంతును తను వింటాడు... ఎవరో నన్ను పిలిస్తున్నారు అనుకోని మళ్ళీ సంకోచిస్తూ సందిగ్ధంలో వుండగా పదే పదే అదే గొంతుతో పిలుస్తూ వుంటే అటువైపుగా ముందుకు అడుగులు వేస్తూ వెళ్తాడు...

కొంచం దూరం వెళ్ళినతరువాత ఆ గొంతు శబ్దం చాలా దగ్గరగా వున్నట్లు అతను అనుభూతి చెందుతాడు... బాగా గమనిస్తే అతని వెనుకనే ఎవరో వున్నట్లు అతనికి అర్ధం అవుతుంది.. వెనువెంటనే వెనక్కి తిరగగానే ఎవ్వరూ లేరు..... అతనికి ఏమి అర్ధం కాక గట్టిగా గదమాయిస్తాడు .. ఎవరు నువ్వు నన్ను ఎందుకు ఇంత దూరం తీసుకువచ్చావ్... తీరా ఇక్కడకు వచ్చాక ఎందుకు నన్ను చూసి దాక్కుంటూ వున్నావ్.. అసలు ఏంటి నీ సమస్య అని కోపంతో అరవగా ...

ఆ గొంతు ఇలా అంటుంది.. నేను నిన్ను చూసి దాక్కోలేదు నీ పక్కనే వున్నాను.. నేను ఎవరనేది నీకు అనవసరం కాని నీకు ఒక ముఖ్యమైన విషయం చెప్పాలని ఇక్కడదాకా నిన్ను తీసుకొచ్చాను అని చెప్తుంది... ఈ మాటలు విన్న శేఖర్ ఒక్కసారిగా ఆశ్చర్యచికితుడై, భయబ్రాంతులతో మూగపోయిన గొంతుతో నువ్వు కనిపించట్లేదు నీ మాట మాత్రమే వినిపిస్తుంది ఎవరు నువ్వు ?? అని అడగగా ... నేను మళ్ళీ నీకు చెప్తున్నాను... నేను ఎవరనే విషయం నీకు అనవసరం నువ్వు ఆపదలో వున్నావ్ నిన్ను హెచ్చరించడానికే నేను వచ్చాను అని, ఎక్కువసేపు నేను ఉండలేను వెళ్లిపోవాలి అని కూడా చెప్తుంది.. అది విన్న శేఖర్ తన ముందు జరుగుతున్నది కలో, నిజమో తెల్సుకోలేని అయోమయ పరిస్థితిలో వుండగా ... ఆ గొంతు చెప్పడం మొదలు పెడుతుంది...

ప్రతీ మనిషికి ఒక జ్ఞాన రంధ్రం అనేది తల మధ్య భాగంలో పుట్టుకతో వస్తుంది... అది మన లోకానికి, పరలోకానికి ఒక వారధిలా, ద్వారంలా కూడా పనిచేస్తూ ఎన్నో మానవ మేధస్సుకు అందని విషయాలతో కూడి వుంటుంది.. అలాంటి ఒక శక్తివంతమైన జ్ఞాన రంధ్రం పిల్లలు ఏమి తెలియని వయస్సులోనే ఉంటూ వారు పెద్ద అవుతున్న సమయంలో నిదానంగా మూసి వేయబడుతూ చివరికి తల భాగం గట్టిపడి మంచికి, చెడుకు వున్న కొన్ని అతీత శక్తులకు సంబంధించిన ఆ ద్వారం మూసి వేయబడి మనిషి ఒక సామాన్య మానవుని వలె ఈ లోకంలో జీవనం కొనసాగిస్తారు .. ఇది సృష్టి రహస్యం.. ఇకపోతే ఈ జ్ఞాన రంధ్రం అనేది లక్షల్లో ఒక్కరికి మూసివేయబడదు. మరికొన్ని సంవత్సరములు వుండి నిదానంగా మూసివేయబడుతుంది... ఇప్పుడు నీ పరిస్థితి ఇదే.. మనిషికి జ్ఞానం వచ్చిన తరువాత ఈ జ్ఞాన రంధ్రం వుండడం అనేది చాలా అపాయంతో కూడుకున్న విషయం.. ఎన్నో శక్తులు ఇలాంటి ఒక అవకాశం కోసం ఎదురుచూస్తూ వుంటాయి... ఈ దశలోనే నేను నిన్ను

కనిపెట్టగలిగాను. అలానే నీతో సంభాషించగలుగుతున్నాను... ఇది అందరికీ సాధ్యం కాదు.. అని చెప్తుండగా మధ్యలో శేఖర్ దూరి నాకు ఏమి అర్థం కావట్లేదు అసలు ఏంటి ఇదంతా అని అనగానే సరే నేను చెప్పినట్లు నువ్వు చెయ్యి నిన్ను నువ్వు కాపాడుకో అని చెప్తుంది...

అందుకు సమాధానం ఏం చెప్పాలో అర్థం కాక సరే అని చెప్తాడు శేఖర్. నువ్వు వెంటనే పెండ్లి చేసుకొని ఒక బిడ్డకు జన్మ నివ్వాలి... అప్పుడే నీ ఈ సమస్యకు ప్రస్తుత పరిష్కారం అని చెప్పి మరో ముఖ్యమైన విషయం అని .... నిన్ను చాలామంది గమనిస్తూ వున్నారు ఎవరు ఏం మాట్లాడినా సమాధానం ఇవ్వకు...నువ్వు వాళ్ళ మాటలు వింటున్నావని వాళ్ళు కనుక గ్రహిస్తే ఇక నిన్ను ఎవరూ కాపాడలేరు.. ఈ విషయం చాలా ముఖ్యం అని చెప్తుంది.. ఇంతకీ వాళ్ళు అంటే ఎవరు అని ప్రశ్నిస్తాడు శేఖర్... వాళ్ళు అంటే కొన్ని దురాత్మలు అని చెప్తుంది...మరి నువ్వు ఎవరు అని అడగగానే కొన్ని రోజుల క్రితం నిన్ను అభిమానించే ఒక వ్యక్తిని ఇప్పుడూ అదే అభిమానంతో నిన్ను కనిపెట్టి నీకు ఈ నిజాన్ని చెప్తున్నాను సమయం వచ్చినప్పుడు నేనెవరనే విషయం తప్పక చెప్తాను అని చెప్పి వెళ్ళిపోయింది.. శేఖర్ ఎన్ని సార్లు అడిగిననూ ఆ గొంతు వినిపించకపోయే సరికి తను తిరిగి ఇంటిదారి పడతాడు...

శేఖర్ ఇంటికి వెళ్లేసరికి చాలా పొద్దు పోయింది... హడావిడిగా ఇంటికి వెళ్లి భోజనం చేసి తన పాన్పు మీదకు వెళ్లి ఉదయం నుంచి తనకు జరిగిన సంఘటనలను నెమరు వేసుకుంటూ ఆలోచనలతోనే అలానే ఘాడ నిద్రలోకి జారుకున్నాడు... తెల్లవారుజామున షుమారు 4 గంటలు కావస్తుండగా ఏదో అలికిడి వినిపిస్తే నిద్రమేల్కొని కళ్ళు తెరిచి చూడగా మళ్ళీ ఎవరో పిలుస్తున్నట్లు వినిపిస్తుంది.. కాని ఈ సారి పిలిచే స్వరం మాత్రం ఉదయం పిలిచినది కాదు అని నిర్ధారణ చేసుకొని ప్రత్యామ్నాయం ఆలోచించసాగాడు...ఉదయం తను చెప్పిన మాటలను గుర్తుకు తెచ్చుకుని వినపడనట్లు అలానే కళ్ళు తెరుచుకొని పడుకుండి పోయాడు... ఇక ఆలస్యం చెయ్యకూడదు అని అనుకోని తెల్లవారుజామునే వాళ్ళ తల్లి, తండ్రులకు ముఖ్యమైన విషయం చెప్పాలని వాళ్ళను పనికి కూడా పోనివ్వకుండా పంతంగా వున్నాడు...

వారు అడుగగా ఏంటి శేఖర్ ఎప్పుడూ లేనిది ఈరోజు మమ్మల్ని గుర్తించడమే కాకుండా మాతో మాట్లాడాలని అన్నావు. ఏంటి విషయం అని అడుగగా.. నాకు ప్రస్తుతానికి జాతక రీత్యా బాలేదని మరణం కూడా సంభవించవచ్చు అని ఒక స్వామిజి నాకు చెప్పారు. పరిష్కార మార్గం కూడా ఆయనే ఉపదేశించారు. వెంటనే నన్ను పెండ్లి చేసుకోమని ఒక బిడ్డకు జన్మ ఇవ్వమని చెప్పారు.... కొడుకు

మరణం అని వినగానే వారి పనులన్నీ మానుకొని దూరపు బంధువు వరుసకు మామ కూతురు అయిన ఒక లక్షణమైన అమ్మాయిని ఇచ్చి పెండ్లి జరిపించేసారు... అంతా హడావిడిగా జరిగిపోయింది... కాని అడుగడుగునా ఈ కార్యానికి ఎన్నో అడ్డంకులు అయిననూ నిర్విఘ్నంగా కొనసాగింది..

కొన్ని నెలల వ్యవధిలోనే ఆ నూతన దంపతులకు ఒక బాబు జన్మించాడు.. ఆ బాబే మన రవి ... పెళ్లి కాకముందు దాకా శేఖర్ అలాంటి ఒక విచిత్రమైన మనస్తత్వంతో ఉండుట చేత తనకు, మంజులకు పుట్టిన రవికి కూడా అవి వారసత్వంగా తన రక్తంలో కలుపుకొని జన్మించడం జరిగింది... అలానే రవికి కూడా జ్ఞాన రంధ్రం వుందని అప్పుడు శేఖర్ కి అర్థం అయింది....

ఇక్కడ శేఖర్ ఆలోచించే విషయం ఏంటంటే పెళ్లి చేసుకొని బిడ్డ పుడితే జ్ఞాన రంధ్రం పోతుందనే వాదన నిజమైనది.. అలానే ఇన్నిరోజులు నాకు ఎలాంటి అనుభూతి కలగలేదు.. ఇప్పుడు మళ్ళీ కొత్తగా ఏంటి ? అనే ఆలోచనలతో సతమతమౌతూ వుండగా... .. అలా పక్కన వున్న మంజులను, పిల్లలనూ కనులారా చూస్తూ వుండగా అక్కడ రవి కనిపించలేదు... మళ్ళీ ఒక స్వరం వినిపించింది ఒక్కసారిగా శేఖర్ హడలిపోయి లేచి నిలబడ్డాడు... తన భార్యను నిద్ర లేపడం ఇష్టం లేక .. తను మాత్రమే బయటకు వెళ్ళడానికి సిద్ధపడి ముందుకు అడుగులు వేయ సాగాడు..

తలుపు తెరిచి చూడగానే కాస్త దూరంలో రవి అక్కడ నిలబడి వున్నాడు... పరుగెత్తుకుంటూ వెళ్లి ఏమైంది రా రవి ఇంత రాత్రి వేళ ఇక్కడ ఏం చేస్తున్నావ్ రా వెళ్లి పడుకుందాం. అని అనగానే లేదు నాన్నా నీతో ఒకరు ఏదో మాట్లాడాలంట నన్ను చాలా ప్రాదేయపడుతున్నారు ... నువ్వు ఒక్క మాట వాళ్లతో మాట్లాడి వెళ్ళిపో చాలా దూరం నుంచి వచ్చారంట అని చెప్పగానే విషయం అర్థం చేసుకున్న శేఖర్ .. ఎవరితో మాట్లాడాలో, ఆ వచ్చింది ఎవరో అని లోలోన భయపడుతూ పైకి ధైర్యం తెచ్చుకొని ఎవరు రా నాన్న వారు ....అని ప్రశ్నించాడు...

రవి ఇలా చెప్పడం ఆరంభించాడు...

నాన్న మీకు గుర్తుందా ! మీ చిన్నప్పుడు నాకు లాగానే ఆత్మలతో సంభాషించే శక్తి మీకు వుండేది... ఆరోజుల్లో మిమ్మల్ని కనిపెట్టుకొని వుండి దురాత్మలనుంచి మిమ్మల్ని హెచ్చరించి మీకు ఒక మార్గదర్శకాన్ని చూపించిన ఒక ఆత్మ మీకు తెలుసు కదా.. తనే ఇప్పుడు నా పక్కన వుంది.. తను నిన్ను ఎన్నో సంవత్సరములనుంచి అభిమానిస్తునే వుంది..మీతో తను ఏదో చెప్పాలనుకుంటుంది...

మీరు అనుమతిస్తే తను చెప్పే మాటలు మీకు అందిస్తాను అని రవి వాళ్ల నాన్న గారితో అంటాడు... వాళ్ల నాన్న చిన్నగా తడి ఆరిన గొంతుతో ... ఇంతకీ తను ఎవరో ముందు కనుక్కో అని అంటాడు... రవి తనతో ఏదో మాట్లాడి ఇలా తను మాట్లాడుతున్నట్లుగా చెప్పనారంభిస్తాడు....

శేఖర్ నేను ఇప్పుడు నీకు చెప్పే విషయం నీకు చాలా ఆశ్చర్యంగాను, భాదగాను వుంటుంది.. కాని నేను ఆ రోజు నీకు చెప్పాను .... సమయం వచ్చినప్పుడు నేనే నీ వద్దకు వచ్చి చెప్తాను అని.. ఇప్పటికి ఆ సమయం రానే వచ్చింది...

శేఖర్ నువ్వు పుట్టకముందే నువ్వు నాకు పరిచయం.. అవును నువ్వు విన్నది నిజమే.. నీలో ప్రవహిస్తున్నది నా రక్తమే.. నేను మీ నాన్నగారి మొదటి భార్యను.. నీకు అమ్మను.... ఈ రోజు చాలా భాదాకరమైన రోజు ఏ తల్లి తన బిడ్డతో నేను నీ తల్లిని అని చెప్పుకోని వుండదు... బహుసా అలా చెప్పుకున్న మొదటి తల్లిని నేనే ఏమో ...

నా ప్రాణం పోతున్న సమయంలో కూడా నాకు ఇంత బాద కలగలేదు శేఖర్...

ఈ మాటలు వింటున్న శేఖర్ కి అతనికి తెలియకుండానే కళ్ళల్లో నీటి ప్రవాహం ధారలా సాగిపోతుంది... రవి కూడా అలానే కన్నీళ్ళు పెట్టుకుంటూ తన మాటల్లా చెప్తున్నాడు...

శేఖర్ మీ నాన్నగారు చాలా మంచివారు... ఆయన ఎలాంటి పొరపాటు చెయ్యలేదు నువ్వు ఆయన్ని తప్పుగా అనుకోవద్దు... మా ఇద్దరికీ పెద్దవాళ్ళు ఒకరిని ఒకరికి చూపకుండానే పెండ్లి చేసి ఈ ఊర్లో వున్న కాస్త పొలాన్ని మాకు అందించి మమ్మల్ని వెళ్లి బతకమని చెప్పారు... ఆరోజు నుంచి మేము ఇక్కడే ఆ పొలం పనులు చూసుకుంటూ ఇద్దరం కలిసి మెలిసి ఆనందంగా జీవితం గడుపుచుండగా ఒకరోజు.... మా ఆనందాన్ని మరింత రెట్టింపు చేసే వార్త మాకు అందింది ... నువ్వు నా గర్భాలయంలో ఊపిరి పోసుకున్నావని ...నేను, మీ నాన్న గారు ప్రపంచంలో నే అందరికన్నా ఎక్కువ సంతోషపడిన క్షణాలు అవేయేమో ...మా సంతోషానికి అవధులు లేకుండా పోయింది.. మీ నాన్న గారు నన్ను కంటికి రెప్పకంటే ఎంతో జాగ్రత్తగా చూసుకునేవారు... కాలు కదలనిచ్చేవారు కాదు.. ఇంట్లో డబ్బు లేకున్నా ప్రేమకు మాత్రం ఎప్పుడూ కొదవ వుండేది కాదు..

నువ్వు చూసిన మీ నాన్నగారు వేరు రా శేఖర్.. నేను పోయిన తరువాత ఆయన సంతోషానికి దూరం అయిపోయారు... నాతోనే నేను ఆ సంతోషాన్ని తీసుకెళ్ళిపోయానేమో...

కొద్ది కొద్దిగా నెలలు నిండటం జరుగుతూ వుంది.. ఇద్దరిమధ్యా ప్రేమ భంధం ఇంకా ఇంకా బలపడుతూ వుంది.. అలా ఎనిమిదో నెలలోనే పురిటినొప్పులు ఎలాంటి హెచ్చరికా లేకుండా ఒక అర్ధరాత్రి నాడు తారా స్థాయికి చేరుకున్నాయి.. మేము ఇద్దరమే ఇంట్లో వుండేవాళ్లం కనీసం ఇరుగు, పొరుగు కూడా ఎవ్వరూ వుండేవారు కాదు..గవర్నమెంట్ హాస్పిటల్ ఒకటి ఊరు చివర వుండేది అక్కడ ఇంత రాత్రిపూట ఎవ్వరూ వుండరు.. మంత్రసాని కోసం మీ నాన్నగారు బయలదేర బోతుండగా నేను వద్దని వారించాను... ఆ టైం లో నాకు మీ నాన్న పక్కన ఉంటేనే ధైర్యం గా ఉంటుందని అలా చెప్పాను.. నొప్పులు చాలా ఎక్కువ అవుతున్నాయి.. నేనేమో మెలికలు తిరిగిపోతున్నాను.. మీ నాన్నగారు ఏడుస్తూనే నాకు ధైర్యం చెప్తూ నా తల ఆయన వడిలో పెట్టుకొని కూర్చున్నారు...

ఏమి చెయ్యలేని నిస్సహాయ పరిస్థితిలో నేను, మీ నాన్నగారు వున్నాము.. ఆ రోజు రాత్రి మొత్తం ఈ లోకంలోనే ప్రత్యక్ష నరకాన్ని చవిచూసాను...ఎన్నో గంటల ఆవేదనకు నిలువెత్తు రూపం దాల్చి నా ముందుకు వచ్చావ్ రా నువ్వు... నిన్ను చూసిన ఆ క్షణం నేను ఇప్పటివరకు జరిగిన క్షణాలను మర్చిపోయాను .. యెంత ముద్దుగా ఉన్నవో తెలుసా ... నిన్ను గుండెలకు హత్తుకొని నీ నుదిటిపై ముద్దు పెట్టాలని పట్టుకోబోతుంటే అరె పట్టుకోలేకున్నానే అనుకుంటుండగా మీ నాన్న గారు పెద్దగా ఏడుస్తున్నారు.. ఎమైందా అని తిరిగి చూస్తే .....!!!!!

నేను మీ నాన్న వడిలో అలానే వున్నాను.. నన్ను పట్టుకొని మీ నాన్నగారు ఏడుస్తూ వున్నారు.. అప్పుడు కాని నాకు అర్ధం కాలేదు నేను నా దేహాన్నే కాదు, ఈ లోకాన్నే విడిచిపోయాను అని...

ఆ క్షణం నా ఆత్మ పడిన ఆవేదన అంతా ఇంతా కాదురా .. మీ నాన్నగారితో మాట్లాడాలని, నిన్ను చేతులారా తాకాలని యెంత ఆశపడ్డానో తెలుసా.. నా ఆశే మళ్ళీ నేను ఆత్మలా జీవించేందుకు దోహదపడింది.. కాని ఎన్నో సంవత్సరముల నరకయాతన తరువాత ఈ రోజు ఇలా నా బిడ్డవైన నీతో నా ఆత్మ ఘోషను పంచుకోగాలిగాను...

మీ నాన్నగారు చాలా రోజులు నిన్ను చూసుకుంటూ చాలా ఇబ్బందులు పడుచుండగా ఒకరోజు ... మీ నాన్న గారి దూరపు చుట్టాలు అయిన ఒక అతను వచ్చి నాకు ఒకటే కూతురు .. నేను, నా భార్య బతకడమే కష్టం గా వుంది అందుచేత మీరు నా కుమార్తెని వివాహం చేసుకోండి అని అడుగగా .. అందుకు మీ నాన్నగారు ససేమిరా అనడంతో వచ్చిన ఆయన తిరిగి ఇంటిముఖం పడతాడు...రోజులు గడుస్తున్న కొద్దీ మీ నాన్న గారు నిన్ను చూసుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు.. అలానే నువ్వు కూడా కనీస అవసరాలకు నోచుకోకుండా, ఏ సమయంలో నీ ఆకలి తీర్చాలో తెలియకుండా మీ నాన్నగారు కూడా సతమౌతున్న క్షణంలో. ...

మీ నాన్నగారికి బాగా కావాల్సిన స్నేహితుడు ఒకరు వచ్చి ఇలా చెప్తారు.. నువ్వు యెంత కాలం ఇలా ఉంటావు... నీ కోసం కాకపోయినా ఆ బిడ్డ కోసమైనా నీవు పెళ్లి చేసుకోవాలి వాడి భవిష్యత్తును నాశనం చెయ్యకు అని తనకు ఒక సలహా ఇచ్చి తనని పెళ్ళికి అంగీకరించేలా చేసి దగ్గరవుండి మరీ పెళ్లి చేస్తాడు... పెళ్లి అయిన ఆ రోజు రాత్రి మీ నాన్న గారు మీ పిన్ని గారి దగ్గర ఒక మాట తీసుకుంటారు... నా అంతట నేను కోరుకునేంత వరకు మన మధ్య దేహ సంబంధం వుండకూడదు. ముందు శేఖర్ ని బాగా చూసుకోవాలి.. తనకు తల్లి లోటు లేకుండా నువ్వు పెంచాలి.. ఈ విషయాలు ఏమి శేఖర్ కి తెలియకూడదు... అని మాట తీసుకున్నారు.. ఆమె కూడా మహా ఇల్లాలు లా అన్నిటికీ సర్దుకు పోతూ మీ నాన్నగారికి సకలోపచర్యలు జరుపుచూ, ప్రేమానురాగాలతో సంసారాన్ని చక్కబెట్టుకుంటూ నిన్ను ఇంతవాణ్ని చేసింది.. ఒక్క మాటలో చెప్పాలంటే నీ కోసం, మీ నాన్నగారి కోసం తన జీవితాన్నే మీకు అందించింది ... కాని కొన్ని కొన్ని సమయాల్లో నీ స్వల్ప నిర్లక్ష్యం వల్ల తనకు మరణం సంభవించింది... ఈ విషయం నీకు కూడా తెలుసు.. అందుకే నువ్వు అప్పుడప్పుడు రాత్రి పూట ఏడుస్తూ పశ్చాత్తాపం పడుతుంటావు...కాని ఆమె నిన్ను ఎప్పుడో క్షమించేసింది... కన్న ప్రేమకన్నా పెంచిన ప్రేమ చాలా గొప్పది రా శేఖర్...

శేఖర్ ఇంకో ముఖ్య విషయం నీకు నేను చెప్పాలి... ఇప్పటివరకు జరిగినది చెప్పాను .. ఇక చెప్పబోయేది నువ్వు చాలా జాగ్రతగా వినాలి.. అని చెప్పగానే శేఖర్ పెద్దగా ఏడుస్తూ నేలమీద కుప్పకూలి పోతాడు..

అమ్మా, అమ్మా అంటూ పిలిస్తూ చాలా రోదిస్తూ కనీసం నిన్ను ఇప్పటివరకు కూడా చూడలేదే అంటూ కుమిలిపోతుంటాడు...శేఖర్ ఇప్పుడు ఇలా కుమిలిపోతూ బాధపడటం వల్ల ఎలాంటి

ప్రయోజనం లేదు.. ముందు నేను చెప్పేది విను... అని మళ్ళీ చెప్పడం మొదలు పెడతాడు తను మాట్లాడుతున్నట్లుగా రవి ..

ఇక్కడ ఈ విషయం ఇలాంటి సమయంలో చెప్పకూడదు కాని తప్పట్లేదు... నేను చెప్పే ప్రతీ విషయాన్ని జాగ్రత్తగా విను శేఖర్ మళ్ళీ మళ్ళీ చెప్పడానికి ఇక నేను ఉండను... నీ ప్రయాణంలో నా గమ్యం వచ్చేసింది...

బరువెక్కిన హృదయంతో జారుతున్న అశ్రువులను తుడుచుకుంటూ సరే అమ్మ చెప్పు వింటాను అని శేఖర్ సమాధానం ఇస్తాడు..

శేఖర్ చిన్నప్పుడు నువ్వు పడిన సమస్యలే ఇప్పుడు నీ బిడ్డ రవి అనుభవిస్తున్నాడు.. ఇక్కడ మనం భయపడాల్సిన సంగతి ఏంటంటే నువ్వు చిన్నప్పుడు నీ ఆత్మతో, నీకు బలమైన భంధం కలిగి ఉండుటవల్ల నువ్వు దురాత్మల బారిన పడలేదు.. కాని ఇప్పుడు విషయం వేరే... రవి ని అవి కనిపెట్టేసాయి.. అంతే కాదు స్నేహపూర్వకమైన సంభాషణలను పలుకుతున్నట్లు నటిస్తూ తన ఆత్మకు చాలా దగ్గర అయ్యాయి.. ఇక మిగిలింది రవిని ఆక్రమించుకోవడమే .. ఇలా కనుక జరిగితే రవి నీకు దక్కడు ... రవిని నేను ఇప్పటివరకు అన్నీ విధాలుగా కాచుకొని వున్నాను. తనకు ఏది మంచి, ఏది చెడు , ఎవరితో ఎలా ప్రవర్తించాలి, సత్ప్రవర్తన కలిగి ఉండేటట్లు ప్రతీ క్షణం తనతో నీడలా వెంట ఉంటూ దురాత్మల సంభాషణలను అడ్డుకుంటూ వున్నాను.. అందుకే తను నువ్వు చిన్నప్పుడు వున్నట్లు కాకుండా ఈరోజు ఒక ఉత్తమ విద్యార్థిగా మన ముందు వున్నాడు.. ఇప్పుడు దురాత్మల సంఖ్య పెరిగింది.. నేను ఆపలేకున్నాను.. రవి ఆత్మ భయపడి తనని విడిచిన మరుక్షణమే అవి రవిని ఆక్రమించుకుంటాయి ... రవి చెప్పే ప్రతీ మాటను, చేసే ప్రతీ పనిని అవి గమనిస్తున్నాయి అంటే నువ్వే ఆలోచించు అవి రవి కి యెంత దగ్గరకు వచ్చాయన్న విషయాన్ని..

ఇప్పుడు మనం ఇలా మాట్లాడుకునే సంగతులు కూడా అవి వింటున్నాయి.. మనతోనే వున్నాయి ఇక్కడ.... నేను ఈ లోకాన్ని వదిలి వేరే లోకంలోకి వెళ్ళాల్సిన సమయం ఆసన్నమైనది.. పదుల సంఖ్యలో మన చుట్టూనే అవి తిరుగాడతున్నాయి... అందుకే నేను ఇవన్నీ నీకు చెప్పాలని వచ్చాను.. రేపటి సూర్యోదయం లోపల నేను వెళ్ళిపోతాను...

ఇవన్నీ వింటున్న రవిలోని ఆత్మ ఇంకా భయపడ సాగింది.. ఒక్కసారిగా ... అంతా నిశ్శబ్ధం అయిపోయింది...

రవి మాట్లాడురా ... మీ నానమ్మ ఏం చెప్తుందో చెప్పురా నువ్వు భయపడకురా నేను వున్నాను కదా అని అరవడం మొదలు పెట్టాడు శేఖర్.. అయిననూ రవి నోరుమెదపక పోవడంతో గట్టిగా ఒక దెబ్బ వేస్తాడు శేఖర్.. నాన్న నాకు చాలా భయంగా వుంది నాన్న ఇక్కడ చాలా ఆత్మలు నన్ను భయపెడుతున్నాయి అని చెప్తూ ఏడవడం మొదలు పెడతాడు రవి.. అవి యెంత భయపెట్టిన నువ్వు భయపడకురా అవి నిన్ను ఏమి చెయ్యలేవు మీ నానమ్మ మాటలు మాత్రమే విను రా అని చెప్పగానే సరే నాన్న ప్రయత్నిస్తాను అని చెప్పి ఆమె గొంతు కోసం వెతుకుతాడు రవి.. ఏవేవో పిచ్చి పిచ్చి గొంతుల అరుపులు, ఏడుపులు, ఆక్రందనలు, ఇవన్నీ వినిపిస్తున్నాయే కాని అసలు గొంతు అయిన వాళ్ళ నానమ్మది మాత్రం వినపడటం లేదు రవికి..

కొన్ని నిమిషాల తరువాత ఎక్కడో చిన్నని స్వరంతో నాయనా రవి అన్న గొంతు వినపడగానే నాన్న నేను నానమ్మను కనిపెట్టేసాను అని శేఖర్ కి చెప్తాడు రవి... అదే గొంతును అనుసరిస్తూ పరుగు పరుగున వెళతారు రవి, శేఖర్ లు ... ఈ మధ్యలో రవికి మిగిలిన దురాత్మలు వారి వారి ఆత్మ ఘోషణని చెప్పుకుంటూ కోపంతో బెదిరిస్తూ, భయపెడుతున్నాయి.. రవి చాలా భయపడుతూనే వాళ్ళ నానమ్మ కోసం గాలిస్తుండగా...

అలా అలా వాళ్ళు గాలిస్తూ స్మశానం దగ్గరకు వచ్చి ఆగుతారు.. కారణం.. వాళ్ళ నానమ్మ చివరి స్వరం అక్కడ వినపడుతుంది .. మళ్ళీ వినపడకపోయేసరికి పెద్ద పెద్దగా పిలుస్తాడు రవి... వాళ్ళ నానమ్మ రవికి ఇలా చెప్తుంది... రవి నేను వెళ్ళిపోతున్నాను... ఒక్క టే చెప్తాను గుర్తుపెట్టుకో... నేను ఇందాక కావాలనే వెళ్ళిపోయాను.. ఎందుకంటె నీ ఆత్మకు నీ మీద వున్న భంధం చూడాలని అనుకున్నాను.. కాని నేను అనుకున్న దానికన్నా నీకు, నీ ఆత్మకు చాలా బలమైన భంధం వుంది.. ఇన్ని దురాత్మలను నువ్వు ఎదుర్కొని ఇంత దూరం ప్రయాణించి చివరికి నన్ను కనిపెట్ట గలిగావు అంటే ఇది మాములు విషయం కాదు.. నీ శక్తి నీకు తెలియదు.. నువ్వు చెయ్యగలవు రవి... ఇంతకన్నా నేను నీకు చెప్పాల్సింది ఏమి లేదు... మీ నాన్నకు నా తరపున ఒక చిన్న బహుమతి ఇవ్వగలవా అని అడుగుతుంది వాళ్ళ నానమ్మ.. ఏంటి అని రవి అడుగగా.. నా ముఖాన్ని కొన్ని క్షణాలపాటు ఒక పొగమంచులా చూపగలను నువ్వు బొమ్మలు బాగా వేస్తావు కదా.. నా రూపం గీసి

మీ నాన్నకు ఇవ్వు రా రవి అని చెప్తుంది... అదే నేను చివరగా మీ నాన్నకు ఇవ్వగలిగిన బహుమతి అని చెప్పి కొన్ని క్షణకాలాలు ఒక పొగమంచు రూపంతో కనిపించి సుదూర లోకాలకు పయనమై వెళ్లిపోతుంది..

ఇదంతా చూస్తున్న శేఖర్ రేయ్ రవి కనిపెట్టావా ! మీ నానమ్మను అని అడుగగా ..
కనిపెట్టాను నాన్న .. అని జవాబిస్తాడు రవి....
ఎంతో ఆతురతతో ఏమన్నది రా రవి మీ నానమ్మా ? అని అడుగగా
నేనేంటో నాకే కొత్తగా పరిచయం చేసి నానమ్మ వెళ్ళిపోయింది నాన్నా అని సమాధానం ఇస్తాడు రవి.
పదండి నాన్న ఇంటికి వెళ్దాం... అక్కడ అన్నీ మాట్లాడుకుందాం అని ఇంటివైపు అడుగులు వేస్తారు ఇద్దరూ...

ఆ రోజు రాత్రి జరిగిన ఘటన ఒక ఎత్తు అయితే .... రవి, వాళ్ళ నానమ్మతో మాట్లాడిన చివరి మాటల్లోని ఆంతర్యం తెలియక శేఖర్ సతమతమౌతుంటే ఉదయం లేవగానే మంజుల ఎంటండి మీ మొహం అలా నీరంసంగా వుంది ఏమైంది? అని అడుగగా .. అన్నీ చెప్తాను నిదానంగా ఇప్పుడు నన్ను ఏమీ అడుగకు అని తన భార్యతో చెప్తాడు శేఖర్.. రవి లేచాడా అని అడుగగా.. ఎప్పుడో లేచాడు అండి.. ఏదో పేపర్ మీద గీస్తూ వున్నాడు చాలాసేపటి నుంచి అని చెప్తుంది.. అది విన్న శేఖర్ పరుగులు తీస్తూ రవి దగ్గరకు వెళ్ళగా రవి వేస్తున్న చిత్రాన్ని చూసి ఆశ్చర్యంతో అలా నిలబడి పోతాడు శేఖర్..

ఆ చిత్రం శేఖర్ చిన్న కూతురు రమ్య ది ... కేవలం చిత్రమే కాదు ఆ చిత్రం పక్కన ఇలా రాసుంది..
శేఖర్ నేను నిన్ను ఎప్పటికీ వదలను రా.. నీతోనే వుంటాను.. ఒక తల్లిగా జన్మను ఇచ్చి, స్నేహితురాలిగా హెచ్చరించి నీ తోనే వున్నాను.. బహుశా దేవుడికి కూడా నీ మీద మనసు కరిగిందేమో !.. నన్ను చూడాలనే నీ తపన నా రూపంలో నీ బిడ్డ ను పుట్టించి నీ లోటును తీర్చగలిగాడు ...

ఇది చదివిన మంజులకు ఏమీ అర్థం కాక తెల్లమొహం వేస్తూ ఏమైంది అండి ? ఏంటి ? ఈ చిత్రం అని అడుగగా అప్పుడు శేఖర్ జరిగినదంతా మంజులకు వివరిస్తాడు... కొంచం సేపు అయోమయంలోను, ఆశ్చర్యంలోను, భయంలోను మునిగి చివరికి మామూలుస్థితికి చేరుకొని ఇప్పుడు మనం ఏం చెయ్యాలండి అనగానే.. మనం ఏమీ చెయ్యలేము అంతా రవి చేతుల్లోనే వుంది..

నాకు నమ్మకం వుంది వాడు గెలుస్తాడు.. ఎందుకంటె వాళ్ళ నానమ్మ అంటే వాడికి చాలా ఇష్టం... వాడిని ఆమె ఇలా మార్చింది... ఇప్పుడు వాడు ఓడిపోతే ఆమె త్యాగానికి అర్ధమే వుండదు అని రవి వినాలనే శేఖర్ అలా పెద్దగా మాట్లాడుతాడు.. అప్పుడే ఆడుకుంటూ వచ్చిన రమ్యను వాళ్ళ నాన్న ఎత్తుకొని ముద్దుచేస్తూ అమ్మా అని పిలుచుకొని ఆనందపారవస్యంలో మునిగిపోతుండగా ....

నాన్న ఇప్పుడు నాకో విషయం తెలియాలి అని రవి లేచి నిలబడి వాళ్ళ నాన్నను గొంతు పెద్దదిగా చేసి అడుగుతాడు.. అందుకు శేఖర్ ఏంటి రా రవి నీకేం తెలియాలి ? అడుగు అని సమాధానం ఇస్తాడు .. నీ స్వల్ప నిర్లక్షం వల్ల నానమ్మ ఎందుకు చనిపోయింది ? . . . అసలు ఆ నిర్లక్ష్యం ఏంటి అని అడుగగా... సరే చెప్తాను రా ఆ సమయం కూడా ఆసన్నమైనది అని శేఖర్ ఇలా చెప్పడం ప్రారంభించాడు ...

నాకు, మీ అమ్మకు పెళ్లి అయిన కొత్తలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆ రోజు నాకు, మీ అమ్మకు గొడవ జరిగింది. అది చాలా స్వల్పమైనప్పటికీ నేను చెప్పిన మాట వినలేదనే పురుషాహంకారంతో నేను కోపంలో వుండగా... అదే రోజు ఉదయమే మా నాన్న గారు పొలంలో చాలా పని వుందని నాకు, అమ్మకు చెప్పి రేయ్ శేఖర్ నువ్వు సాయంత్రం త్వరగా తిని, నాకు కూడా తీసుకొని రారా అని చెప్పి పొలానికి పెళ్ళిపోతాడు.. అప్పటికే వాతావరణం మారుతూ వుంటుంది.. సాయంత్రానికి పూర్తిగా మారిపోయి పెద్ద గాలి, వాన వచ్చే సూచనలు కనిపిస్తుండటంతో శేఖర్ వాళ్ళ అమ్మ (రెండవ) గారు ఇలా అంటారు..

శేఖర్ !.... నాన్న మధ్యాహ్నం అనగా ఒంటరిగా పెళ్ళారు.. ఇక్కడ చూస్తేనేమో పెద్ద వర్షం రాబోతున్నట్లు వుంది.. (అప్పుడే చినుకులు పెద్దవిగా పడటం మొదలు అయింది.. దానికి తోడూ గాలికూడా వేగం పెరిగింది) నువ్వు ముందు వెంటనే తినేసి మీ నాన్నగారికి కూడా తీసుకుపెళ్ళు.. అలానే ఒక గొడుగు, లాంతరు కూడా పట్టుకెల్లు వీలు అయితే ఇద్దరూ వచ్చేయండి. లేకుంటే నువ్వు అక్కడ ... నాన్నకు తోడుగా వుండు. అని చెప్తుంది.. అది విన్న శేఖర్ చిరాకుగా నేను పెళ్ళను... నా కంటూ ఈ ఇంట్లో ఎలాంటి ఇష్టాలు, నా మాటకు విలువలు లేనప్పుడు ఇవన్నీ నేనెందుకు చెయ్యాలి ? అని కోపంగా వాళ్ళ అమ్మగారిని కసిరి వెళ్తుండగా .. మంజుల కూడా శేఖర్ కి ఏదో చెప్పడానికి ప్రయత్నిస్తే తనని కూడా లెక్కచెయ్యకుండా ముసుగు తన్ని పడుకుంటాడు...

నిమిష, నిమిషానికి వర్షం పెరిగి పోతూ వుంది.. గాలి కూడా విపరీతంగా ఉండటంతో శేఖర్ వాళ్ళ అమ్మగారికి కంగారు పెరిగిపోతూ వుంది.. అమ్మా ..... మంజుల నేను, మీ మామయ్య గారి దగ్గరకు వెళ్తున్నాను... వీడు వెళ్ళేలా లేడు .. ఆయన అక్కడ యెంత ఇబ్బంది పడుతున్నాడో ! ... నేను కుదిరితే వస్తాను. లేకుంటే ఆయనతోనే అక్కడే వుండి ఉదయాన్నే వస్తాను... అని చెప్పి బయలుదేరగా... అత్తయ్యా ! మీరు ఇంత వానలో వెళ్తున్నారా మళ్ళీ ఒక్కసారి ఆయనని అడగండి అని చెప్పగానే .... వద్దు మంజుల ...వాడు చాలా కోపంలో వున్నాడు. నువ్వు వాడిని బాగా చూసుకో ... వాడి కోపం ఎక్కువసేపు వుండదులే.. అని ఇంటినుంచి బయలుదేరుతుంది...

ఆ జోరుమనే గాలివానలో తడబడుతూ, తప్పటడుగులు వేస్తూ ఏంతో కష్టంతో వెళ్తూ వుండగా.. మార్గ మధ్యమున ఒక గుంటలో కాలు పెయ్యడం వల్ల, ఆ క్షణాన కిందపడిపోవడం, సన్నని రాళ్ళు కొన్ని తలలోకి చొచ్చుకు పోవడం జరుగుతుంది... వెంటనే పెద్దగా కేక పెట్టి ఆ వానాగాలిలో నిర్జీవంగా స్పృహ లేకుండా పడిపోతుంది.. కొన్ని నిమిషాల తరువాత శేఖర్ వల్ల నాన్న ఇంటికి వస్తాడు... మంజుల ఆశ్చర్యంతో మామయ్య మీరు ఒక్కరే వచ్చారేంటి ? అత్తయ్య ఏరి ? అని అడుగగా మీ అత్తయ్య నాకేం తెలుసు అమ్మా.. అయినా ఇంత వర్షంలో తనని ఎందుకు పంపారు అని అడుగగా చెప్పినా కూడా వినకుండా వెళ్ళింది అని చెప్తుంది.. ఇవన్నీ వింటున్న శేఖర్ వెంటనే లేచి వాళ్ళ అమ్మకోసం అంత వానలో పరుగులు తీస్తాడు శేఖర్ వెనకనే వాళ్ళ నాన్న గారు కూడా వెళ్తారు..

ఏంతో సేపు వెతుకులాట తరువాత ఆమెను అక్కడ పడివుండటం గమనిస్తారు.. పెద్దాసుపత్రికి తీసుకెళ్తే తలలో కొన్ని నరాలు తెగిపోవడం వల్ల ఆమె ఇక మంచం మీదే వుంటుంది.. కోమాలోకి వెళ్ళే పరిస్థితి కూడా వుంది కొద్ది రోజులే ..... బతకడం కష్టం అని డాక్టర్లు తేల్చి చెప్పేస్తారు.. అది విన్న కుటుంబ సభ్యులు కుప్పకూలి పోతారు.. ముఖ్యంగా శేఖర్, శేఖర్ వాళ్ళ నాన్న ఇంకా దుఃఖంతో మునిగిపోతారు... శేఖర్ వెళ్ళక పోవడం వల్ల వాళ్ళ అమ్మగారికి ఇలా జరిగిందనే భావన శేఖర్ ని, అలాగే తనకోసం ఇంత సాహసం చేసి ప్రాణం మీదకు తెచ్చుకుందనే వేదన శేఖర్ వాళ్ళ నాన్నలో బలంగా నాటుకుపోయింది .. అందుకే వారు ఇద్దరూ అంత వేదనలోకి వెళ్ళిపోతారు...

ఆమెను ఇంటికి తీసుకొచ్చి సకలోపచర్యలు జరుపుచూ పసిబిడ్డ వలె భావించి కుటుంబం మొత్తం సేవలు చేస్తూ వుంటారు.. అలా 6 నెలలు గడిచిన తరువాత ఒక రోజు ....

To be Continued ...

8th part

తులను ఒక్కసారి మననం చేసుకొని కథలోకి వెళదాం...

ఆమెను ఇంటికి తీసుకొచ్చి సకలోపచర్యలు జరుపుచూ పసిబిడ్డ వలె భావించి కుటుంబం మొత్తం సేవలు చేస్తూ వుంటారు.. అలా 6 నెలలు గడిచిన తరువాత ఒక రోజు ....

ఆమెలో కదలికలు రావడం శేఖర్ భార్య మంజుల చూస్తుంది... ఆమె ఏదో చెప్పాలని ప్రయత్నిస్తున్నట్లు గమనిస్తుంది.. కాని నోటి మాట లేనందువల్ల ఆమె కేవలం చేతి వేళ్ళు కదలిస్తూ సైగలు చెయ్యడం ఆరంభించింది... ఈ లోపల శేఖర్, వాళ్ళ నాన్న అక్కడకి చేరుకుంటారు... కాని ఎవరు ఎంత ప్రయత్నించిననూ ఎవ్వరికీ ఏమి అర్థం కావట్లేదు... చాలా సేపు ఆమె కొట్టు మిట్టాడి..... తుదకు పరమపదించారు... బాగవుతుందేమో అని అనుకునేలోపే ఇలా జరగడం యావత్ కుటుంబాన్ని దిగ్భ్రాంతికి గురిచేసి.. శోక సముద్రంలో నింపివేసింది ... ముఖ్యంగా శేఖర్ వాళ్ళ నాన్న గారి కన్నీళ్ళకు అడ్డుకట్ట లేకుండా నిరంతర ప్రవాహ ధారలా జాలువారే ఆ దృశ్యం బంధువుల హృదయాలను కలిచివేసింది ...

శేఖర్ వాళ్ళ నాన్న గారి మనసులో ఒకే ఒక ఆవేదన ....నాకు అన్నీ తానై .. తన జీవితాన్ని ధారబోసింది కాని నేనే ఆమెకు ఏమి చెయ్యలేక పోయానే అని క్రుంగిపోతూ అలానే జరగాల్సిన అన్నీ కార్యక్రమాలు పూర్తిగావిస్తారు... పెద్దకర్మ రోజున పనులు అన్నీ సంపూర్ణం అయిన తరువాత ఒంటరిగా చీకట్లో కూర్చొని వున్న వాళ్ళ నాన్న దగ్గరకి శేఖర్ వెళ్తాడు... నాన్న నన్ను క్షమించు నావల్లే అమ్మకు ఇలా అయింది అని కుమిలి కుమిలి ఏడుస్తూ వాళ్ళ నాన్న కాలు మీద పడతాడు.. అంతే శేఖర్ ఒక్కసారిగా హడలి పోతాడు...

వాళ్ళ నాన్న గారి దేహం నిర్జీవమైపోయి... శరీరం చల్లబడి పోయివుంటుంది... ఎప్పుడు ఊపిరి ఆగిపోయిందో కూడా తెలియదు.. ఆమెను తలుచుకుంటూ తుదకి ఆమెతోనే మరణపు కౌగిలికి భందీ అవుతాడు శేఖర్ వాళ్ళ నాన్న .. శేఖర్ జీవితంలో జరిగిన ఈ రెండు ఘటనలు తన జీవితాన్ని ఎంతో ప్రభావితం చేసాయి... తను పూర్తిగా మారిపోతాడు.. కుటుంబంకోసం జీవిస్తాడు... అమ్మ, నాన్నల పనిని తన భుజాలమీదకు ఎత్తుకుంటాడు.. గొడ్డులా కష్టపడుతూ ఈ భాదను దూరం చేసుకోవాలని, దిగమింగుకోవాలని ఎంతో ప్రయత్నిస్తూ వుండగా..

మంజుల నెల తప్పినసంగతి వింటాడు శేఖర్.. ఇక వారి ఆనందానికి అవధులు లేకుండా పోతుంది... అలా కొద్ది కొద్దిగా గతాన్ని మర్చిపోయి.. ఇలా ఈ రోజువరకు రాత్రి వేల మాత్రం అప్పుడప్పుడు నా గతాన్ని తలుచుకొని ఏడుస్తూ పదే పదే క్షమాపణ చెప్పుకుంటూ ఉంటాను రా రవి అని జరిగిన విషయాన్ని వివరిస్తాడు శేఖర్ తన కొడుకు రవి కి.

నన్ను క్షమించండి నాన్న మిమ్మల్ని ఇవన్నీ అడిగి మళ్ళీ బాద పెట్టాను. అని చెప్తాడు రవి. పర్వాలేదురా నీకు ఇవన్నీ తెలియాలి... కాని నాకు ఒక చిన్న సాయం చెయ్యాలి రా నువ్వు అని అడగగానే వెంటనే చెప్పండి నాన్న అని అంటాడు రవి. మీ నానమ్మ, తాతయ్యలు నీకు కనిపిస్తారు కదా.. నువ్వు వెళ్లి మీ నానమ్మ చివరి నిమిషంలో ఏదో చెప్పాలని తాపత్రయ పడింది అదేంటో కనుక్కోరా అని అడగగానే సరే వుండండి అని పక్కకు తిరిగి హా నానమ్మ నాన్న అడిగింది వినపడింది కదా చెప్పండి అని అనగానే మంజుల, శేఖర్ లు ఉలిక్కిపడి పోతారు..

ఎంటిరా రవి ఇక్కడే వున్నారా ఇంతసేపు మీ నాన్నమ్మ, తాతయ్యలు అని మంజుల అడగగానే అవును వాళ్ళు ఎప్పుడూ ఇక్కడే వుంటారు మనతోనే.. అప్పుడప్పుడు మాత్రమే వారి ఇంటికి వెళ్లి వస్తుంటారు అని చెప్తాడు.. కొంచం భయం, మరి కొంచం ఆనందంతో వుండగా ... రవి ఏదో వింటున్నట్లు గమనిస్తారు శేఖర్, మంజుల... యేమని చెప్పారు రా మీ తాతయ్య,నానమ్మ అని అడగగానే ఇలా చెప్పడం ఆరంభించాడు రవి..

ఆరోజు నీకు జరిగిన అన్యాయాన్ని చివరి దశలో వుండగా చెప్పాలని ఆశపడిందంట నానమ్మ... కాని దేవుడు ఆ అవకాసం ఇవ్వకుండా తీసుకెళ్ళినా చివరికి నువ్వు చేరాల్సిన చోటుకే చేరావని సంతోషపడిందని చెప్తుంది ... అదే నాన్న నిన్ను కన్నది మాత్రం నానమ్మ కాదని పెంచినది మాత్రం ఈ నానమ్మ అనే రహస్యాన్ని ఎప్పటికీ నీకు తెలియకుండా ఉంటుందేమో అని చాలా భయపడిందట .. కాని దేవుడు ఆమె ఆలోచనలకు మునుపే మీ అమ్మ రక్షణ బంధం నీ మీద చూపించి వున్నాడు అని చెప్తుంది అని అంటాడు రవి.... మీరు ఇక్కడ ఉండకండి ఇవన్నీ అమ్మేసి దూరంగా వెళ్ళిపోండి అని చెప్పి వెళ్ళిపోతారు ఆ దంపతులు...

ఈ విషయాన్ని రవి శేఖర్ కి తెలియజేయ్యగానే .. అనుకున్నదే తడువుగా విక్రయించే దానికి సన్నాహాలు చేస్తుంటాడు శేఖర్... ఎందరో వచ్చి, చూసి వెళ్తూ వుంటారు... కాని ఇంకా ఎవ్వరూ ముందుకు రాకపోవడంతో నిరాశతో వుండగా ఒకరోజు ....

9th part

ఈరోజు ఉదయం పోస్ట్ చేసిన ఎనిమిదవ భాగంలోని ఆఖరి పంక్తులను ఒక్కసారి మననం చేసుకొని కథలోకి వెళదాం...

ఈ విషయాన్ని రవి శేఖర్ కి తెలియజేయ్యగానే .. అనుకున్నదే తడువుగా విక్రయించే దానికి సన్నాహాలు చేస్తుంటాడు శేఖర్... ఎందరో వచ్చి, చూసి వెళ్తూ వుంటారు... కాని ఇంకా ఎవ్వరూ ముందుకు రాకపోవడంతో నిరాశతో వుండగా ఒకరోజు ...

ఆ పొలం అమ్మడానికి ఆశలు వదులుకుంటున్న తరుణంలో శేఖర్ ఇంటికి షుమారు 60 ఏళ్ళు ఉన్నటువంటి వృద్ధ అపరిచితుడు వస్తాడు.. ఎవరండి మీరు అని శేఖర్ అడుగగానే మీరేదో ఇక్కడ పొలం, ఇల్లు అమ్మకానికి పెట్టినట్లు నేను విన్నాను. నిజమేనా .... ! మీరేనా హక్కుదారులు ? అని అడుగగానే .... ! ఆ నేనే అండి ... ఇంతకీ మీరెవరు అని ప్రశ్నిస్తాడు శేఖర్... నా గురించి పెద్ద చెప్పుకోవడానికి ఏమీ లేదులెండి ముందు మీరు అమ్మడానికి అంగీకరిస్తే నేను రేపే వచ్చి ఏర్పాట్లు చేసుకుంటాను ఏ విషయం నాకు చెప్పండి అని ఆ అపరిచితుడు అడగగానే సరే .... నేను .... నా భార్యా, కుమారున్ని అడిగి మీకు ఒక గంటలో చెప్తాను మీరు ఎక్కడ ఉంటారో చెప్తే అక్కడికి ఈ కబురును చేరుస్తాను అని చెప్తాడు శేఖర్.. అవసరం లేదండి.. నేనే చిన్న పని చూసుకొని వస్తాను.. ఈ లోపు మీరు ఆ పని కానివ్వండి అని అంటాడు ఆ అపరిచితుడు.. డబ్బు విషయం అనే లోపలే మీరు చెప్పిన ధరకే నేను తీసుకుంటాను మీరు డబ్బు గురించి ----దిగులు పడకండి... నాకు, నా కుటుంబానికి ఈ చోటు ఏంతో నచ్చింది... నా భార్య నన్ను అడిగిన మొదటి కోరిక ఈ ప్రశాంత ప్రదేశంలో ఒక చిన్న ఇల్లు, సేద్యం చేసేందుకు చిన్న పొలం కావాలని కోరింది.. మా ఇద్దరి శేష జీవితం ఇక్కడే గడపాలని మేము భావిస్తున్నాం... ఎంతో సంపాదించాను... కాని ఏదో లోటు... ఆ లోటును బర్తీ చెయ్యడానికి భవ భంధనాలకు దూరంగా మేము ఇద్దరమే ఇక్కడ బ్రతకాలని ఆశపడుతున్నాం .. పిల్లలు ఇద్దరినీ మంచి చదువులు చదివించి విదేశాలకు పంపించేసాము... వారు అక్కడ బాగా స్థిరపడి, వారి, భార్యా, బిడ్డలతో సుఖముగా జీవించుచున్నారు... నేను, నా భార్య మొదట ఈ వ్యవసాయం లోనుంచే ఇంత వాళ్ళం అయ్యాము... ఆ రోజుల్లో ... మా పొలానికి మంచి ధర వచ్చింది. ప్రస్తుతం వున్న ధరకన్నా ఒక మహానుభావుడు హెచ్చు ధరకు కొనుగోలు చేసాడు... ఆ వచ్చిన డబ్బుతో నేను పట్నానికి వెళ్లి బాగా సంపాదించాను... అమ్మలాంటి పొలం విక్రయించాలంటే ఆ బాధ ఎలా వుంటుందో నాకు తెలుసు.. అందువల్ల మీకు ఒక సహాయం చెయ్య సంకల్పించి నేను ఈ

నిర్ణయం తీసుకోవడం జరిగింది... అని ఆ అపరిచితుడు అంటాడు... ఇవన్నీ వింటున్న శేఖర్ ఏంటి అని అడిగాడు...

నేను, నా భార్య జీవించి ఉన్నంతవరకు ఈ పొలం, ఇల్లు ఎవ్వరికీ విక్రయానికి పెట్టము ... మా ఇరువురి తదనంతం మళ్ళీ నీకు, నీ వారసులకు చెందు లాగున ఒక వీలునామా కూడా వ్రాసి నేను నా దగ్గర పెట్టుకుంటాను.. నా చివరి దశలో నేను నీకు కబురు చెయ్యగలను.. వచ్చి నీ పొలాన్ని నువ్వు తీసుకో అని చెప్తాడు. అందుకు శేఖర్ అయ్యా మీరు ఇలా అన్నారు అందుకు చాలా సంతోషంగా వుంది. కాని ఒకసారి నేను మీకు అందించిన తరువాత అది నాదెలా అవుతుంది ? ఒకవేళ మీరు దయాహృదయులై నాకు ఇచ్చిననూ తీసుకోవడానికి నా మనసు ఒప్పుకోదే అని అంటాడు శేఖర్.. సరే మీ ఇష్టం కాకపోతే మీరు మరొక్కసారి ఆలోచించుకొని ఏ విషయం ఒక గంట తరువాత చెప్పండి.. నేను మళ్ళీ వస్తాను అని వెళ్ళిపోతాడు....

మంజులకు, రవికి జరిగిన సంగతి మొత్తం చెప్తాడు శేఖర్.. శేఖర్ మాటకు వారు కూడా విలువ ఇస్తూ ఒకే మాటమీద వుంటారు.. ఆ రోజు ఆ అపరిచితుడు వచ్చి మాట్లాడేసుకొని... వెళ్లి రేపు వస్తాను మీరు రిజిస్టర్ చెయ్యడానికి సిద్దముగా వుండండి అని చెప్పి వెళ్ళిపోతాడు.. ప్రక్కరోజు చెప్పిన సమయానికి చెప్పినట్లు ఆ అపరిచితుడు వచ్చి వారి పొలాన్ని, ఇంటిని రిజిస్టర్ చేసుకొని వారికి అందుకు సంబంధించిన డబ్బును అందించి వెళ్ళిపోతాడు.. ఇక శేఖర్ వాళ్ళ కుటుంబం పట్నానికి వెళ్ళడానికి సిద్దమౌతుంటారు...

ఎప్పుడూ గ్రామం వదిలి బయట ప్రపంచాన్ని చూడని శేఖర్ వాళ్ళ కుటుంబం పట్నంలో ఎలా ఉండాలో అని హైరాణా పడుతూ దిగులుగా వుంటారు... ఏది ఎలా జరగాలో అలా జరుగుతుంది అని శేఖర్ తన మనసుకు తనే ధైర్యం చెప్పుకొని పట్నానికి బయలుదేరుతారు...

ఎప్పుడూ స్వంత ఊరు నుంచి బయట ప్రపంచాన్ని చూడని శేఖర్ కుటుంబం ఒక్కసారిగా పట్నంలో దిగగానే అంతా గందరగోళమునకు లోనౌతారు ... ఆ వాహనాల రాకపోకలు, జనసమూహం చూసి నివ్వెరపోతారు ... ఎలా బ్రతకాలిరా భగవంతుడా అనుకుంటూ వుండగా ఒక కూలి అతను వచ్చి చెప్పా పెట్టకుండా వారి సామానులను తీసుకుపోతుంటాడు... ఇక శేఖర్ కి కోపం చిర్రెత్తుకు వస్తుంది... అతన్ని మందలించి కొంచం ముందుకు వస్తుండగా అక్కడ ఒక అతను శేఖర్ ని ఆప్యాయపు

పలకరింపుతో పిలుస్తాడు.. శేఖర్ కి ఆ పిలిచిన వ్యక్తి ఎవరో తెలియకపోయినప్పటికీ తను కూడా చిరుమంద హాసముతో అతనిని పలకరిస్తాడు..

నమస్తే శేఖర్ గారు నా పేరు సురేష్.. నేను మీకు తెలియకపోవచ్చు కాని మీరు, మీ కుటుంబం ఇక్కడకు వస్తున్నారని నాకు చెప్పారు మీకు కావలసిన సౌకర్యాలు, అవసరాలు నన్ను దగ్గరవుండి చూసుకోమని పంపారు అని చెప్పగానే శేఖర్, శేఖర్ కుటుంబం తెల్లమొహం వేసుకొని అలా చూస్తూ వుండిపోయారు... శేఖర్ ఆ షాక్ నుంచి బయటకు వచ్చి .. చుడండి సురేష్ గారు మీరు పొరపడినట్లు వున్నారు మీరు అనుకునే వారిమి మేము కాదు.. అని ముందుకు అడుగులు వెయ్యబోతుంటే మీ పొలం, ఇల్లు కొన్న అతను మీకు గుర్తు వున్నారు కదా.. ఆయనే నన్ను పంపారు.. ఇప్పటికైనా నన్ను నమ్మి నాతో రండి.. అని తన వాహనం వైపు నడవ సాగాడు..

శేఖర్ ఆయన్ని పిలిచి ఏదో అడగబోతుంటే వెంటనే ......మీరు ముందు అలసిపోయి వున్నారు ఇంటికి వెళ్లి కాసేపు స్థిమితపడినతరువాత మీ ప్రశ్నలకు నేను సమాదానం ఇస్తాను అని సురేష్ శేఖర్ కి చెప్తాడు.. అందుకు శేఖర్ సమ్మతపడి సురేష్ వెనుక నడవ సాగారు శేఖర్ కుటుంబం.. కాసేపు పోయాక.. వారు వెళ్తున్న వాహనం ఒక ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన ప్రాంతంలోకి వెళ్తారు... ఆ ప్రాంతాన్ని వారు కన్నులు ఆర్పకుండా చూస్తూ వుండగా సురేష్ ఆ ప్రాంతంలో ఒక ఇల్లును చూపించి ఇక్కడే మీరు వుండబోయేది అంటూ బండిని ముందుకు కదిలిస్తుంటే శేఖర్ ..... ఇల్లు అన్నారు ఇంకెక్కడికి అని అంటూ వుంటే ఇక్కడకు దగ్గరలో ఒక మంచి స్కూల్, కాలేజీ పక్క పక్కనే వున్నాయి.. మీ రవిని కాలేజీ లో, రమ్య ని స్కూల్ లో చేర్పించమని ఆ పెద్దాయన నాకు మరీ మరీ చెప్పాడు.. ఇప్పుడు మీదే ఆలస్యం.. ఈ సంస్థల యందు చదివేందుకు ఒక్కొక్కరు ఏంతో ఆసక్తి కనబరుస్తారు.. అనగానే .. శేఖర్ గుండెలు గుబేలు అంటాయి... పెద్ద స్కూల్, కాలేజీ అంటున్నారు డబ్బులు యెంత ఉంటాయో అనుకుంటుండగా సురేష్ మళ్ళీ ఏదో చెప్పాలని ఇలా మొదలు పెడతాడు.. మీరు డబ్బుకోసం ఆలోచిస్తున్నారు కదా.. ఆ స్కూల్, కాలేజీ, మీరుంటున్న ఇల్లు కూడా ఆ పెద్దాయనదే అంతెందుకు నేను, నా కుటుంబం కూడా ఆ పెద్దాయన మీదే ఆధారపడి వున్నాం.. మాకు ఎంతో చేసాడు.. మీరు ఉచితంగా ఏదీ తీసుకోరని కూడా చెప్పాడు... మీకు తోచినది ఇవ్వమని చెప్పాడు.. అని చెప్తాడు..

శేఖర్ మనసులో ఆ పెద్దాయన మీద ఏంతో కృతజ్ఞతా భావాన్ని నింపుకొని స్కూల్ లో రమ్యను, కాలేజీ లో రవిని చేర్పించి ఇంటికి వస్తారు శేఖర్ కుటుంబం..

ప్రశాంతమైన ప్రాంతంలో, సౌకర్యవంతమైన ఇంట్లో, పిల్లల భవిష్యత్తుకు తొలి అడుగు పడిందనే సంతోషంతో శేఖర్, మంజుల ఇద్దరూ ఆనంద పారవశ్యంతో వుండగా.. శేఖర్ పక్కన ఇంట్లో ఒక కుటుంబం వుండేది.. ఆ కుటుంబంలో వున్నవారు అందరూ బాగా చదువుకొన్న వారే.. శేఖర్ కుటుంబం లాగానే వారుకూడా నలుగురు వుంటారు.. ఆ ఇంటిపెద్ద ఒక మానసిక వైద్య నిపుణుడు (psychiatrist). అపార అనుభవం వున్న వైద్యుడు..

ప్రక్క ప్రక్కనే ఇల్లు కావడం చేత కొన్ని రోజులు తరువాత ఒకరోజు మాటల్లో శేఖర్ రవి గురించి తనకి చెప్తాడు.. ఆ వైద్యుడు వెంటనే మీ అబ్బాయిని నా దగ్గరకు ఒకసారి తీసుకురండి.. తన మానసిక స్థితి సరిగాలేదు నేను ఒకసారి పరీక్షించి చూస్తాను అని చెప్తాడు.. అందుకు శేఖర్ ఆలోచనలో పడి సరేలే ఒక్కసారి చూపించుకొని వచ్చేద్దాం దానిలో ఏముందిలే అని అనుకొని .... రవిని అక్కడకు తీసుకువెళ్లాడు..

అక్కడకు వెళ్ళాక రవిని ఒక రూమ్ లోకి తీసుకువెళ్ళి అతని జ్ఞాపకాల లో లోతు పొరలలోనికి చొచ్చుకు పోతాడు .. ఆ వైద్యుడు... జరిగిపోయిన, జరుగుతున్న ప్రతీ జ్ఞాపకాలన్నీ తట్టి లేపుతూ ముందుకు పోతున్నాడు ... రవి చాలా ఇబ్బంది పడుతూ వుండగా అయిననూ వదలక ఆ వైద్యుడు నిర్విరామంగా కొనసాగిస్తూ ఉంటున్న సమయంలో ఒక ఖర్కశమైన స్వరం రవి నోట నుంచి ఆ వైద్యుడు వింటాడు.. ఏమి అర్ధం కాని అయోమయ స్థితిలో ఆ వైద్యుడు వుండగా.. ఆ స్వరం చాలా ఘంబీరంగా, భీకరంగా వైద్యుడను గదమాయిస్తుంది...

అలా గదమాయించగానే ఆ వైద్యుడు ....వీడు కావాలని చేస్తునాడు అనుకోని మళ్ళీ దగ్గరగా వచ్చి చూడగానే రవి మోహంలో మార్పులు గమనించాడు... రవి మొహం చాలా వికృతంగా ముఖ కవళికలు మారి వున్నాయి.. వైద్యుడు భయంతో కేకలుపెట్టగా బయటనుంచి శేఖర్, అక్కడ పనిచేసే పనివారు వచ్చి చూస్తారు. వారు కూడా ఆశ్చర్యంతో భయభ్రాంతులై భయపడుతుంటే.. శేఖర్ దగ్గరకు వెళ్లి రేయ్ రవి ఏమైంది రా ఇలా ఎప్పుడూ నిన్ను చూడలేదు అని అడుగగా సమాధానం చెప్పకుండా కోపంగా చూడటం మొదలు పెడతాడు రవి.. ఇక ఉపేక్షించేది లేదు అని అక్కడ వున్న వారందరూ రవిని గట్టిగా పట్టుకొని మత్తు మందును రవికి ఎక్కిస్తారు.. కొన్ని నిమిషాలలో అంతా ప్రశాంతం అవుతుంది.. తను మామూలు స్థితికి చేరుకుంటాడు.. శేఖర్ భయపడుతూ వుండగా.. ఆ వైద్యుడు శేఖర్ దగ్గరకు వచ్చి ఇలా చెప్తాడు..

శేఖర్ నువ్వు మీ అబ్బాయి గురించి చెప్పినతరువాత నేను అదంతా మీ అపోహ అని అనుకున్నాను. కారణం నా అనుభవంలో ఇలాంటివి ఎన్నో చూసాను.. కాని నేను చేసిన తప్పు వల్ల రవి జీవితానికి చాలా ఆపద పొంచి వుంది.. ... నేను రవి ఆలోచనల్లోకి, జ్ఞాపకాలలోకి వెళ్లి ప్రతీ విషయాన్ని పరిశీలనగా చూసి అన్నిటిని ప్రేరేపించాను... దాని ద్వారా రవి నిర్మించిన ఒక దృఢమైన కవచాన్ని నేను తొలగించినట్లు అయింది... రవి కి రవి ఆత్మకు మధ్య వున్న భందాన్ని నేను విఫలం చేసాను.. తద్వారా రవిని కనిపెట్టలేని కొన్ని ఆత్మలు తనని కనిపెట్టినట్లు వున్నాయి.. రవిని అవి లోబరుచుకున్నాయి... నేను చేసిన ప్రయత్నం వల్ల రవికి, ఆత్మలకు ఒక వారధి ఏర్పాటు అయింది.. అందుకే రవి ఆత్మ వాటికి అనుసంధానం అయింది.. ఇప్పుడు మనం రవి గురించి ఒక నిర్ణయం తీసుకోవాలి... వెంటనే అని చెప్తాడు ఆ వైద్యుడు...

సరే ఇప్పుడు నన్ను ఏం చెయ్యమంటారు అని శేఖర్ ఆ వైద్యుడను అడుగుతాడు.. మీరు వెంటనే మీ పొలం కొన్న జమీందారికి ఫోన్ చేసి ఇక్కడ జరిగిన విషయాన్ని చెప్పండి.. అంతా ఆయనే చూసుకుంటారు అని చెప్పగానే శేఖర్ ఆశ్చర్యంతో మీరేమన్నారో మరొక్కసారి చెప్పండి అని అడుగుతాడు.. అందుకు వెంటనే ఆ వైద్యుడు అదేనండి మీరు మీ పొలాన్ని ఒక పెద్దాయనకు విక్రయించారు కదా ఆయన.. ఇప్పుడు మీరు ఉంటున్న ఇల్లు కూడా ఆయనదే కదా అనగానే .. కాదు కాదు నాకు ఒక సందేహం అసలు ఈ విషయానికి, ఆ పెద్దాయనకి ఏంటి సంబంధం అని అడుగుతాడు శేఖర్.. ఇవన్నీ మీకు తెలియాలంటే ముందు మీకు ఆయన గురించి తెలియాలి అని ఆయన గురించి చెప్పడం ఆరంభిస్తాడు ఆ వైద్యుడు..

ఆయన పేరు భూపతి.. ఆయన చేసే సత్కార్యాల వల్ల ఆయనకు సమాజంలోని ప్రజలు గజేంద్ర రావు అని ఒక పేరు బహుకరించి పిలవడం మొదలు పెట్టారు.. కాని ఆయనకు అట్టహాసాలు, ఆర్భాటాలు లేనప్పటికీ అభిమానంతో పిలుస్తున్న పేరుతో "గజేంద్రరావు భూపతి" గా పేరు మార్చుకున్నాడు.. పేరుకు తగ్గట్టే అద్భుతమైన ముఖవర్చస్సు, ఘంబీర్యం, దయాగుణం గల మహోన్నతమైన వ్యక్తి.. అన్నిటికన్నా ముఖ్యం ఆయన జరగబోయే పరిణామాలను గుర్తించగలడు దానికి పరిహార మార్గాన్ని ఉపదేశించగలడు .. నాకు తెలిసి మిమ్మల్ని ఆయన ఇక్కడ తన ఇంట్లో పెట్ట డానికి గల కారణం కూడా ఈ సమయం కోసమే ఏమో.. ముందు మనం ఆయన్ని వెంటనే కలవాలి.. మీ ప్రతీ సమస్యకు ఆయన పరిష్కార మార్గాన్ని చెప్పగలడు... ముందు మనం వెళ్దాం.. తరువాత ఏం చెయ్యాలో ఆలోచిద్దాం అని వైద్యుడు శేఖర్ కి చెప్తాడు.. శేఖర్ అందుకు అంగీకరించి పక్కరోజు సూర్యోదయానికి

మునుపే ఈ విషయాలేమి తన భార్య మంజులకు తెలియనివ్వకుండా బయలుదేరుటకు సిద్ధం అవుతారు...

అనుకున్నట్లే ఆ రోజు ఆ వైద్యుడు, శేఖర్ కలిసి ఆ పెద్దాయన వున్న శేఖర్ వాళ్ళ స్వగ్రామానికి వెళ్లారు.. అక్కడకు వెళ్ళిన శేఖర్ ఒక్క సారిగా ఆశ్చర్యంతో అలా నిస్తేజంగా ఉండిపోతాడు... అక్కడ ఎటు చూసినా పచ్చని చెట్లు ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొని వుంది.. సహజంగానే ఆ గ్రామం చాలా అందంగా వుంటుంది.. ఈ పెద్దాయన మరింత అందంగా తీర్చిదిద్ది వున్నాడు.. .. అలా చుట్టూరా తేరిపారా చూస్తూ తను ఒకప్పుడు నివాసం వున్న ఇంటివైపు అడుగులు వేయ సాగారు...

తలుపు వేసి వుంది... కృతజ్ఞతా భావంతో శేఖర్ తలుపు దగ్గరకు వెళ్లి తలుపును టక్ టక్ మని తడతాడు.. వస్తున్నా వస్తున్నా అంటూ లోపలనుంచి ఒక స్వరంతో తలుపు తెరుచుకుంటుంది...

తలుపు తెరవగానే ఒక పెద్దావిడ .. ఎవరండి మీరు అంటూ అడుగుతుంది... అమ్మా గజేంద్రరావు భూపతి గారు వున్నారా అని అడుగగా ఆయన పొలం దగ్గర ఉన్నారండి అని చెప్తుంది.. శేఖర్, వైద్యుడు పొలం దగ్గరకు వెళ్లారు అక్కడ ఆ జమీందారు పంచ కట్టుకొని ఒక్కడే పొలం లో నాట్లు వేస్తూ వున్నాడు.. ఆ దృశ్యాన్ని చూసిన శేఖర్ ఆహా యెంత నిరాడంబరుడు ఈ పెద్దాయన అని అనుకోని గజేంద్రరావు భూపతి గారు నమస్కారములు అంటూ ఆయనను పలకరిస్తూ దగ్గరకు వెళ్లారు... అందుకు ఆయన నమస్కారం అండి.. కొంచం అటు పక్కన కూర్చోండి నేను కాసేపట్లో వస్తాను అని చెప్తాడు..

కొంత సమయం తరువాత గజేంద్రరావు భూపతి గారు వస్తారు.. రాగానే మొదటి మాటగా రవి పరిస్థితి ఇప్పుడెలా వుంది అని అడుగుతాడు.. వైద్యుడు వెంటనే అయ్యా నా వల్లే తప్పు జరిగిపోయింది అని చెప్పగానే ... విధిని ఎవరు మార్చగలరు అందులో అనువంతైననూ నీ తప్పు లేదు.. జరగాల్సింది జరుగుతుందిలే అని ఆ పెద్దాయన చెప్తాడు.. శేఖర్ వెంటనే మధ్యలో జమిందారు గారు ఇప్పుడు నేనేం చెయ్యాలి పరిష్కార మార్గాన్ని ఉపదేశించండి అని అడుగగా ..... ఇప్పుడు మనం చెయ్యాల్సిందల్లా ఒక్కటే రవిని ప్రతీ నిమిషం కని పెట్టుకొని ఉంటూ ఎప్పుడూ తనని ఏదో ఒక విధంగా తీరిక లేకుండా చేస్తూ రావాలి.. తన ఆలోచనలు ఎప్పుడూ ఖాళీగా ఉండకుండా ఏదో ఒక పనిని తనని తను మర్చిపోయేలా మనం చూడాలి.. ఇలా కనుక చేస్తే కొంతమేర మనం రవిని ఆ ఆత్మల బారిన పడకుండా ఆపవచ్చు... అని చెప్తాడు..

అందుకు శేఖర్ అయ్యా అలాగే చేస్తాను కాని రాత్రివేళ నిద్రపోవు సమయంలో మీరు చెప్పినవి ఎలా సాధ్యం అని అడుగగా... దానికి మీరేం దిగులు చెందకండి ఆ పని ఈ వైద్యుడు చూసుకుంటాడు..ఏం చెయ్యాలో మీకు తెలుసుకదా అని ఆ వైద్యుడను అడుగుతాడు .. అందుకు ఆ వైద్యుడు తెలుసు అని తల ఊపుతాడు...

శేఖర్ మాట్లాడుతూ అయ్యా నేను మిమ్మల్ని ఒక చిన్న విషయాన్ని అడగాలనుకుంటున్నాను... మీరు నా కుటుంబానికి ఎందుకు ఇంత సాయం చేస్తున్నారు ? ఇలా ఇవన్నీ మీకు ఎలా తెలియ గలుగుతున్నాయి ? దయచేసి వివరించగలరా ? అని అడుగుతాడు.. అందుకు ఆ గజేంద్రరావు భూపతి గారు నవ్వుతూ సరే అని ఇలా చెప్పడం ఆరంభిస్తాడు...

శేఖర్ నువ్వు అంటే మీ అమ్మగారికి యెంత ఇష్టమో తెలుసా.. నిన్ను కన్న తరువాత కనీసం నిన్ను తాకలేక పోయానే, నిన్ను ముద్దు చెయ్యలేక పోయానే అని భాదపడింది కాని అరె నేను మరణించానే అనే విషయాన్ని మర్చిపోయింది శేఖర్ మీ అమ్మగారు.. అలాంటి గొప్ప ఇల్లాలుకు నేను సోదరుడను అయినందుకు చాలా గర్వపడుతున్నాను .. అప్పట్లో నేను మీ అమ్మగారు ఎప్పుడూ పోట్లాడుకుంటూ వుండేవాళ్ళం.. తప్పు నాదే వుండేది... కారణం నాకన్నా పెద్దది కావడం వల్ల అన్నీ ముందుగా తనకే అందించేవారు అందుకని నేను గొడవ చేసే వాడిని ... నాకు తన మీద ప్రేమ, విలువ తెలిసే సమయానికి తనకు పెళ్లి కుదిరి అంతా హడావిడిగా జరిగిపోయి నా నుంచి దూరంగా వెళ్ళిపోయింది... తను దూరం అయినప్పుడు కాని నా అక్క విలువ నాకు తెలియలేదు.. తరువాత కొన్ని రోజులకు పొలం అమ్మేశాము చాలా కష్టాలు పడ్డాము... భంధువులు కనీసం మమ్ములను చూడటానికి కూడా రాకపోగా నానా రకాల మాటలతో మరింత భాదపెట్టేవారు... ఇవన్నీ నా మనసులో చెక్కుచెదరనివిగా వుండి నాలో కసిని పెంచాయి... తద్వారా నేను ప్రస్తుతం ఇది.. అని చెప్పగానే ..

శేఖర్ కొంచం భయంతో... సంతోషంతో మామయ్య అని పిలవబోయి మళ్ళి అయ్యా అంటుండగా.. అయ్యా ఎంటిరా మామయ్య అని నోరారా పిలువురా అల్లుడు.. అని అంటాడు ఆ గజేంద్రరావు భూపతి.. నేను అందుకేరా ఎవరో మీ పొలం కొనేది ఏంటి అదేదో నేనే కొని నా అక్క రూపంలో వున్న నా చిట్టితల్లి రమ్యకు ఇద్దామని ఆ రోజు మీకు అలా చెప్పాను.. అలా చేస్తే అయినా నా అక్కకి నేను ఈ రకంగా నా ప్రేమను వ్యక్తపరిచినట్లు నా మనసు ఆనందంతో స్తిమితపడుతుందనే చిన్న ఆశ.. ఆరోజే మీకు ఈ విషయాలన్నీ చెప్పాలని అనుకున్నాను... కాని ఇన్ని రోజులకు మేము గుర్తుకు వచ్చామా

అని మీరెక్కడ నన్ను అంటారో అని ఆగిపోయాను... ముందు మీతో దగ్గర కావాలని తరువాత సమయం కోసం ఎదురు చూసి ఇలా నీకు చెప్పాలని భావించాను.. ఇప్పటికి ఆ సమయం వచ్చింది.. ..

ఇకపోతే నువ్వు నన్ను అడిగిన రెండవ ప్రశ్న నాకు ఇవన్నీ ఎలా తెలుస్తున్నాయి అనే కదా.. దానికి సమాధానం నాకెలా తెలుస్తుంది దేవుని వర ప్రసాదం అనుకోవాలి... అని చెప్పి ... అల్లుడు నా చిట్టితల్లి ని చూడాలని వుందిరా... అని అడగగానే .. రండి మామయ్య ఈ రోజే వెల్దాం అని అక్కడ నుంచి శేఖర్ పాత ఇంటికి నడవసాగారు అందరూ..

ఇంటికి వెళ్ళగానే జరిగిన విషయాన్ని తన భార్యకు వివరిస్తాడు గజేంద్రరావు భూపతి...మనం అందరం ఇలా కలుసుకున్నందుకు చాలా సంతోషంగా వుంది.. కాని ఇది మనం సంతోషించాల్సిన సమయం కాదు.. అక్కడ నా మనవడు రవి కష్టకాలంలో వున్నాడు.. వాడికి మన అవసరం ఇప్పుడు ఎంతో వుంది.. మనం ఇప్పుడు వెల్లలేము ఇప్పటికే చీకటి పడింది... తొందరగా అంత ముద్ద తినేసి పడుకోండి... రేపు వేకువఝామున మనం బయలుదేరాలి... అని గజేంద్రరావు భూపతి గారి భార్య అంటారు.. అలాగే అత్తయ్య అని శేఖర్ అంటాడు.. అందరూ కలిసి ఆ రోజు రాత్రి వేల ప్రశాంతమైన, ఘాడమైన నిద్రను నిదురించి వేకువజామునే పట్నానికి బయలుదేరుతారు...

ఇంటికి వెళ్ళగానే మంజులకు జరిగిన విషయాన్ని తెలియపరచగానే ఆమె ఆనందానికి అవధులు లేకుండా ఉంటున్న సమయంలో..

ఆ సమయంలో మంజులకు హాస్పిటల్ లో జరిగిన విషయాన్ని చెప్తాడు శేఖర్.. దాంతో ఆమె కుప్పకూలి నేలకు వొరుగుతుంది ... నేను మీతో రవి ఉన్నాడని అనుకున్నాను అండి.... నా బిడ్డ అక్కడ వొంటరిగా హాస్పిటల్ లో అలా పడి వున్నాడా... ఒక్క మాట కూడా నాకు చెప్పలేదే అంటూ ఏడుస్తూ వుండగా.. మంజులా నువ్వు భాదపడకు అక్కడ మన వైద్యులు గారు అన్నీ సదుపాయాలు కల్పించి నాతోపాటు వచ్చారు.. మేమంతా వాడికోసమే కదా ఇదంతా చేసాము అని శేఖర్ చెప్పగానే ... సరే వెల్దాం పదండి నా బిడ్డ దగ్గరకు నేను వీలు అయినంత త్వరగా వెళ్ళాలి అని కళ్ళు తుడుచుకుంటూ అంటుంది మంజుల... అలా అందరూ కలిసి రవి వున్న హాస్పిటల్ కి వెళ్తారు..

అక్కడ నిర్జీవంగా పడివున్న రవి ని చూసి మంజుల విలవిలలాడుచు వుండగా గజేంద్రరావు భూపతి గారు మెల్లగా రవి దగ్గరకు వెళ్లారు.. రవి తల మీద చేతులు ఆనించి గట్టిగా కళ్లుమూసుకుంటారు... అలా ఆ నిశ్శబ్ద వాతావరణంలో కొన్ని నిమిషాల తరువాత మెల్లగా గజేంద్రరావు భూపతి గారు కళ్ళు తెరుస్తారు.. ఆయన ఏం చెప్తారో.... ఏం వినాల్సి వస్తుందో ....అని అందరూ కంగారుగా ఎదురుచూస్తుంటారు...

ఆయన తన గొంతు సరి చేసుకుంటూ శేఖర్ ఇలా రా అని తనని దగ్గరకు పిలుస్తాడు.. అదే తడువుగా శేఖర్ పరిగెత్తుకుంటూ దగ్గరకు వెళ్లి ఏంటి మామయ్య ఏమైంది అని అడుగగా .. రవిలో తన ఆత్మ లేదు రా... వేరే ఏదో ఆత్మ తనని లోబరుచుకొని వుంది.. రవి ఆత్మ బహుశా భయపడి వెళ్లిపోయినట్లు వుంది.. కాని మరలా చాలా ప్రయత్నించి వుంటుంది.. ఈ లోగా ఈ దురాత్మ ప్రవేశించడం మూలంగా ఆ ఆత్మ కొట్టు మిట్టాడుతూ వుండి వుంటుంది.. ఇది భయపడాల్సిన విషయమే అయినప్పటికీ మనం నమ్మకంతో మన ప్రయత్నం చేద్దాము.. అని చెప్పగానే శేఖర్ కళ్ళలో నీటి ధార ప్రవాహ ధారలా మారిపోయింది.. మంజుల పరిస్థితి కూడా అలానే వుంది.. ఇప్పుడు మనం ఏం చెయ్యాలి మామయ్యా అని అనగానే ముందు మనం రవిని కదలనివ్వకుండా ఉండేలా చూడాలి.. ఎందుకంటె రవికి చలనం వస్తే ఆ దేహంలో వున్న దురాత్మ ఇంకా బలపడి తన దేహంతో ఐక్యం అయిపోతుంది.. రవి శరీరం ప్రస్తుతానికి శక్తి హీనంగా వుంది కాబట్టి ఆ ఆత్మ ప్రస్తుతానికి రవిని ఏమీ చెయ్యలేదు.... మనం మాత్రం రవి ఆత్మను వెతికే పనిని మొదలు పెట్టాలి.. వెంటనే అని చెప్తాడు ...

అది ఎలా సాధ్యం మామయ్యా?? అని అడుగగా...

మనం ప్రయత్నిస్తే ఏదీ అసాధ్యం కాదు.. మనం ఇప్పుడు ముందుగా చెయ్యాల్సింది రవి లా ఆత్మలతో సంభాషించే ఒక వ్యక్తి ని మనం కనిపెట్టాలి.. ఇక్కడకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఒక కుగ్రామంలో అలాంటి ఒక వ్యక్తి వున్నట్లు నేను విన్నాను... మనం అతనిని వెతికి పట్టుకోవాలి. అని గజేంద్రరావు భూపతి అందరికీ చెప్తాడు..వైద్యుడు అయ్యా మీరు వచ్చే లోపల ఇక్కడ నా కర్తవ్యాన్ని నేను నిర్వహిస్తాను అని చెప్తాడు.. ఇకపోతే మంజుల, గజేంద్రరావు భూపతి గారి భార్య ఇద్దరూ కలిసి రవికి తోడుగా వుంటారు. అని అందరూ ఎవరి పనులు వారు నిర్ణయించుకుంటారు... అయ్యా ఒక్క మాట .. మనం రవికి ఇచ్చే ఈ మందు ఏడు రోజులకు మించి ఇస్తే తన ప్రాణానికే ప్రమాదం అని చెప్తాడు ఆ

వైద్యుడు.. అనుకున్నదే తడువుగా శేఖర్, గజేంద్రరావు భూపతి ఇద్దరూ ఆ వ్యక్తిని కనుగొనె దిశగా ముందుకు పయనమౌతారు ...

ఎన్నో గ్రామాలు.. ఎందరో మనుషులను కలుసుకుంటారు.. కాని ఎలాంటి ప్రయోజనమూ వుండదు... అతని గురించి చిన్న విషయం కూడా కనుగొనలేక పోతారు.. ప్రతీ గంట గడిచే కొద్ది శేఖర్ లో నిరాశ, భాద, దుఃఖం, కన్నీళ్ళు ఎక్కువైపోతూ పిచ్చిపట్టినట్లు ప్రవర్తిస్తూ వుండగా గజేంద్రరావు భూపతి శేఖర్ దగ్గరకు వచ్చి శేఖర్ నువ్వు పెళ్ళికాక ముందు దాకా ఇలాంటి ఒక శక్తిని కలిగి వున్నావ్ కదా.. మళ్ళీ నువ్వు ఎందుకు ప్రయత్నించ కూడదు... ఆలోచించు అని చెప్తాడు .. మామయ్యా మా అమ్మ గారు చెప్పారు పెళ్లి అనంతరం, బిడ్డ పుట్టిన అనంతం, నాకున్నటువంటి ఆ శక్తి కోల్పోతానని .. అలానే జరిగింది కూడా పెళ్లి అనంతరం ఎలాంటి ప్రభావాలు నాకు ఎదురుకాలేదు. అని శేఖర్ చెప్తాడు, . . నాకున్న అనుభవం ప్రకారం చెప్తున్నాను... నీలో ఇంకా ఆ శక్తి వుంది.. మీ అమ్మగారు చాలా తెలివైన ఆవిడ.. నా చిన్నప్పుడు కూడా ఇంట్లో ఎలాంటి సమస్యను అయినా అధిగమించే యుక్తి, శక్తి కలిగివుండేది.. లోతైన జ్ఞానంతో ప్రవర్తించేది.. ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుందనే విషయాన్ని నా జీవితంలో తనే నాకు నేర్పించింది, . . ఆ సమయంలో భాద్యతారహితంగా ఖాళీ గా వున్న నువ్వు, నీ మనసు తప్పుదారిన పడి ఆ ఆత్మల సంభాషణలతో నీ జీవితాన్ని ఎక్కడ నాశనం చేసుకుంటావో అని ఖాళీగా వున్న నీ మనసుకు ఒక భాద్యత అనే భంధాన్ని ఏర్పరచి నిన్ను, నీ మనసుని ప్రక్కకు మళ్ళించే ప్రయత్నమే ఆమె చేసిందని నాకు అనిపిస్తుంది..

ఇంకా నువ్వేంటో నువ్వు తెలుసుకోకపోతే నీ రవి నీకు దక్కడు .. త్వరపడు శేఖర్ ...వెంటనే అని బిగ్గరగా అరిచి చెప్తాడు గజేంద్రరావు భూపతి ... ఎలా మామయ్యా అని అడుగగా నీ మనసుని నీ ఆధీనంలోకి తీసుకో.. ఏకాంత సమయమున నీ మనసుతో ఐక్యం అవ్వు.. నీలో జ్ఞాపకాలను మళ్ళీ ప్రేరేపించు... నువ్వు తప్పక చెయ్యగలవు.. అని చెప్పగానే . శేఖర్ అలా చెయ్యడానికి సంసిద్ధుడు అవుతాడు...

ఒక్కడే ఆ గ్రామానికి దగ్గరలో వున్న ఒక నిశ్శబ్దమైన ప్రాంతానికి వెళ్తాడు .. చుట్టూరా ఎటు చూసినా సమాధులే కనిపిస్తున్నాయి.. చీకటి పడింది.. ఈ లోకంలోని సమస్త జీవరాసి నిద్ర అనే తాత్కాలిక మృత్యువు ఒడిలో ఒదిగిపోయి సేద తీరుతున్నారు... అదో ఊహకు అందని లోకం.. శారీరక చలనం లేని ఒక అద్భుత లోకం.. ఆ చీకట్లో ఘెల ఘెల మని చక్కని సంగీతం వినిపిస్తుంది.. టక్కున ప్రక్కకు

తిరగాగానే కాలికింద ఏదో నలిగిన శబ్దం.. ప్రక్కకు తీయగానే ఒక పురుగు నలిగిపోయి పడివుంటుంది.. ఈ క్షణం ఇలా ఇంత రాత్రివేళ నా కాలికింద దాని రాత ముగుస్తుందని ఊహించలేదు అనుకుంటూ ఆ సంగీతం వస్తున్న వైపు తిరుగుతాడు శేఖర్.. అతనికి కాస్త దూరంలో చితిమంటలు కనిపిస్తాయి.. ఓహ్ ఆ సంగీతం ఇక్కడనుంచి అన్నమాట అని మనసులో అనుకుంటూ వుండగా ఆ చితిమంటలలో కాలుతున్న ఒక దేహం రెప్పపాటు కాలంలో లేచి కూర్చుంది .. అప్పటివరకు ధైర్యం గా వున్న శేఖర్ మనసులో అలజడి ప్రకంపనలు మొదలౌతాయి ... ఒక్కసారిగా అతని మనసుని భయం అనే ఒక అనుభూతి ఆవహించింది..

రెండు అడుగులు వెనక్కు వెయ్యగానే రవి గుర్తుకు వస్తాడు....

వెంటనే రవితో గడిపిన చిన్నప్పటి నాటి సంగతులలోకి వెళ్ళిపోతాడు... అలా తన జ్ఞాపకాల లోతైన పొరలోకి చొచ్చుకు పోతాడు... బాల్య దశదాకా అంతకు ముందు తనకు ఊహ తెలిసిన సంగతుల దాకా వెళ్లి ప్రతీ జ్ఞాపకాన్ని ప్రేరేపించుకుంటూ ప్రస్తుత తను ఉంటున్న స్మశాన సంఘటన వరకు తన ప్రయాణాన్ని కొనసాగిస్తాడు..

కళ్ళమీద ఏదో వెలుగుతో కళ్ళు మెల్లగా తెరవగా ఎదురుగా సూర్య భగవానుడు రాగ రంజితమై తన నులువెచ్చని కిరణాలను ప్రసరింప జేస్తూ పై పైకి వస్తున్నాడు ... తన నుంచి ఎంతో నేర్చుకోవాలని మనసులో అనుకుంటూ పైకిలేచి నిలబడుతాడు శేఖర్.. ఎన్నో ఆలోచనలు.. ఒక రాత్రి మొత్తం వృధాగా కాలయాపన చేస్తూ ఇక్కడ ఈ సమాధుల మధ్యన వుండిపోయానే అని కుమిలి కుమిలి ఏడుస్తుండగా ...

అంతలోనే ఒక శంఖం ఊదుతున్న శబ్దం వినిపించింది.. అటుపక్కకు తిరిగి చూడగా ఒక శవాన్ని మోస్తూ కొందరు వస్తూ కనిపించ సాగారు.. కొరివి పెట్టిన అతనిలో అనువంతైననూ బాధ కనిపించకుండా వస్తున్నాడు... అతనిలోనే కాదు.. ఎవ్వరి మొహాలలోను భాద అనేది కనిపించట్లేదు.. శేఖర్ కి ఆశ్చర్యం వేసి చూస్తూ వుండగా..కానివ్వండి త్వరగా ఈ శవాన్ని పూడ్చి నేను నా పని చూసుకోవాలి.. ఇప్పటికే చాలా సమయం వృధా అయిపోయింది అని ఆ కొరివి పెట్టిన అతను మాట్లాడుతాడు.. ఇదంతా చూస్తున్న శేఖర్ అతని దగ్గరకు వెళ్లి ఏమయ్యా ఎంత పరాయి శవం అయితే అలా మాట్లాడుతావా ఇది చాలా తప్పు అతను బతికున్నప్పుడు ఏం చేశాడన్నది మనకు

అనవసరం..నువ్వు చేస్తున్న ఈ ధర్మాన్ని నువ్వు మనస్పూర్తిగా చెయ్యి ఆయన ఆత్మ శాంతిస్తుంది అని చెప్పగానే.. ఈ చనిపోయిన అయన మా నాన్న గారు అని చెప్తాడు ఆ కొరివి పెట్టిన వ్యక్తి..

ఆ మాటకు శేఖర్ విస్తుపోతాడు... కన్న తండ్రి మరణ వార్త విని, దహన సంస్కారములకు వచ్చి కూడా నువ్వు ఇలా మాట్లాడుతున్నావ్ అంటే నీ లాంటి కొడుకును కన్నందుకు ఆయన రౌరవాది నరకయాతన అనుభవిస్తుంటాడు ... ఇలా ఎలా మాట్లాడగలుగుతున్నావ్ నువ్వు ?? అని అడుగగా.. అయ్యా మీకు నా గురించి ఏమీ తెలియదు.. తెలియక పోగా ఇలా నోరేసుకొని పడిపోవడం అవసరమా.. ?? ఇక్కడ ఇంతమంది వున్నారు ఎవరి కళ్ళల్లో అయినా ఒక్క చుక్క నీరు బయటకు వస్తుందా.. ? రాదు.. ఎందుకంటె మా తండ్రిగారు బతికున్నప్పుడు చేసిన పనులు అలాంటివి మరి .. వీళ్ళు కూడా ఎవరూ రాను అని అంటే ఇంటి ఇంటికి వెళ్ళి బ్రతిమిలాడి తీసుకొచ్చాను..

ఆయన ఒక కోపిష్టి, పిసినారి, మూర్ఖుడు, దగాకోరు, స్వార్ధపరుడు, ఈ లోకంలో ఎన్ని ఇలాంటి పదాలు వున్నాయో అవన్నీ ఆయనకు సరిగ్గా సరిపోతాయి.. అలాంటి నికృష్టపు జన్మను ఎత్తాడు.. నా ఖర్మ కాలి నేను ఆయనకు సుపుత్రుడను అయి జన్మించాను... ఒక్క మాటలో చెప్పాలంటే ఇంటికి ముష్టివాడు వస్తే తన ఇంటిముందు వున్న నేలను తొక్కిన కారణంగా తన బొచ్చె లో వున్న ధనాన్ని లాక్కొనే పరమపురుషుడు మా తండ్రిగారు.. ఇవన్నీ మీకు యెంత చెప్పినా అర్ధం కావు లెండి.. అంటూ వుండగా.. మీ తండ్రిగారు ఎంతటి నీచుడైనా సరే మీకు జన్మను ఇచ్చినారు కనుక ఆ భందానికి విలువ ఇవ్వాల్సిన భాద్యత ఎంతైనా మీ మీద వుంది.. ఇలా చెయ్యడం నాకు తెలిసి చాలా తప్పు.. క్షమించండి.. మీ వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నందుకు అంటూ పక్కకు వచ్చి ఒక సమాధిమీద కూర్చొని చిన్నగా తనలో తనే ఇంతటి నీచుడైన తండ్రి నిజంగా ఉంటాడా.. ఒకవేళ వుంటే తనని ఒక్కసారి చూడాలని వుంది... అని అంటుండగా... ఆ నీచుడను నేనే అంటూ శేఖర్ కుడి పక్కన నుంచి ఒక స్వరం వినిపిస్తుంది...

క్షణకాలవ్యవధిలో శేఖర్ అటుపక్కకు తిరుగగా... అక్కడ ఆ చనిపోయిన వ్యక్తి ఆత్మ నిలబడి వుంది.. అప్పుడు కాని తెలియలేదు శేఖర్ కి తన మునుపటి శక్తి తనకు లభించిందని.. ఆ ఆత్మ తన ఘోష మొత్తాన్ని శేఖర్ కి వినిపిస్తుంది.. అంతా విన్న శేఖర్ నాకు నువ్వు ఒక సహాయం చెయ్యగలవా అని అడుగుతాడు.. అయ్యా నేను బతికి వున్నప్పుడు ఏ ఒక్కరికి సహాయపడలేదు కనీసం ఇప్పుడైనా ఒకరికి ఉపయోగపడేలా సహాయం చెయ్యాలని వుంది.. కాని ఈ గాలి లాంటి నా ఆత్మతో నీకు నేను

ఏం సహాయం చెయ్యగలను.. ?? చెయ్యగలిగి వున్నప్పుడు చెయ్యలేక పోయాను.. ఇప్పుడు చెయ్యాలన్న సంకల్పం వున్నా కూడా చెయ్యలేను.. అని బాధపడుచూ వుండగా.. . ఈ లోకంలో ఎవ్వరూ చెయ్యలేని సహాయం.. నువ్వు మాత్రమే చెయ్యగలిగే సహాయం నాకు చెయ్యగలవా అని అడుగుతాడు శేఖర్.. నేను చెయ్యగలిగేదా ...! తప్పక చేస్తాను ఇలా అయినా నా పాపం కొంతమేర తగ్గుతుంది అని చెప్తాడు...

అప్పుడు శేఖర్ రవికి జరిగినదంతా చెప్తాడు.. మీరేమి దిగులు పడకండి.. యెంత కష్టమైనా సరే నేను మిమ్మల్ని, మీ బిడ్డను కలిపి ఇక్కడనుంచి వెళ్తాను అని మాట ఇస్తాడు.. అక్కడనుంచి హటాహుటిన వాళ్ళ మామయ్య దగ్గరకు వెళ్లి రాత్రి జరిగిన విషయాన్ని చెప్తాడు శేఖర్... నాకు తెలుసురా అల్లుడు నీ శక్తి.. అని అనుకుంటూ రవి దగ్గరకు బయలుదేరుతారు ....

రవి దగ్గరకు రాగానే అక్కడ వున్న ఆ ఆత్మ, శేఖర్ భయపడసాగారు... కారణం అక్కడ ఎన్నో ఆత్మలు రవి చుట్టూరా తిరుగాడుతున్నాయి.. వెంటనే శేఖర్ తో వచ్చిన ఆత్మ కూడా వాటిల్లో కలిసిపోయి శేఖర్ ని చూడనట్లు, ఎవరో తెలియనట్లు ప్రవర్తించసాగగా గజేంద్రరావు భూపతి గారు దగ్గరకు వచ్చి ఏమైంది రా శేఖర్ అని అడుగగా.. మామయ్యా ఇక్కడ ఎన్నో ఆత్మలు వున్నాయి.. అవి రవి చుట్టూనే తిరుగుతున్నాయి.. మనతోపాటు మనకు సహాయం చేస్తానని వచ్చిన ఆత్మ కూడా వాటిల్లో కలిసిపోయింది... ఏమి అర్ధం కావట్లేదు మామయ్యా.. అని చెప్పగానే.. దిగులు పడకురా ఈ రాత్రి గడవనీ అన్నీ నీకే అర్ధం అవుతాయి అని వాళ్ళ మామయ్య చెప్తాడు... అక్కడ వున్న మంజుల, మంజులతోపాటు వున్న వారు అందరూ వచ్చి ఏమైంది వెళ్ళిన పని అని అడుగగా.. అన్నీ రేపు ఉదయాన చెప్తాను మీరు దిగులుపడకండి.. అంతా మంచిగా జరుగుతుంది అని చెప్తాడు గజేంద్రరావు భూపతి..

ఆ రోజు రాత్రి శేఖర్ దగ్గరకు మంజుల వచ్చి ఏమండీ మీరు బాగా అలసిపోయారు.. మీరు ఇంటికి వెళ్లి పడుకొని రేపురండి నేను, పిన్ని ఇక్కడ వున్నాం కదా.. మరేం పర్వాలేదు... మీరు బాబాయి ని కూడా తీసుకెళ్ళండి ఆయనకూడా అలసిపోయారు అని చెప్తుంది మంజుల.. సరే అని వాళ్ళ మామయ్యను తీసుకొని ఇద్దరూ ఇంటికి వెళ్లి పడుకుంటారు .. శేఖర్ పడుకున్న దగ్గరనుంచి ఒకటే ఆలోచన... అతను మనిషిగా ఉన్నప్పుడే ఎవ్వరికీ ఇంత సాయం చెయ్యలేదు అలాంటిది ఒక ఆత్మ గా వున్నప్పుడు ఎలా చేస్తాడు.. తప్పు నాదే అతన్ని గుడ్డిగా నమ్మాను అయినా ఇక్కడ మనిషి మాటకే

విలువలేదు.. అలాంటిది ఆత్మకు ఏముంటుంది.. ఇలాంటి ఎన్నో ఆలోచనలతో సతమతమౌతూ వుండగా చిన్నని స్వరం ఎక్కడో వినిపిస్తుంది..

ఉలిక్కిపడి లేచి చూడగా శేఖర్ నమ్మిన ఆత్మ తన ఎదురుగా నిలబడి వుంది... శేఖర్ ఆశ్చర్యంతో మళ్ళీ ఎందుకొచ్చావ్ అని అడుగగా.. అదేంటి అలా అంటావ్ నీకు మాట ఇచ్చాను కదా.. అందుకే వచ్చాను అని చెప్తుంది... ఏం అవసరం లేదు నా తిప్పలేదో నేను పడతాలే అంటాడు.. వెంటనే ఆ ఆత్మ అది నీ వల్ల ఈ జన్మకు జరగదు.. నేను నిన్ను వదిలి అక్కడ వున్న ఆత్మలతో మంచిగా వుంటూనే రవి ఆత్మ ఎక్కడ వుందో తెలుసుకోగలిగాను.. నీతోపాటు అక్కడ వుండి వుంటే ఇవన్నీ జరిగేవి కాదు... అక్కడ వున్న ఆత్మలు నన్ను నమ్ముతున్నాయి.. వారిలో ఒకరిగా నన్ను అంగీకరించాయి.. ఒప్పుకుంటాను నీకు ఆత్మలు కనిపిస్తాయి.. కాని రవి ఆత్మను భందించి వుంటే నీకెలా తను కనిపిస్తాడు ?? రవిని ఎక్కడ దాచారో నువ్వెలా కనుక్కోగలవు.. ఆ ఆత్మలను వెళ్లి అడుగుతావా ?? ఇవన్నీ జరగాలంటే మాటలు కాదు.. అది నాకే సాధ్యం..

అందుకే నీతో అప్పుడు అలా ప్రవర్తించాను.. అని చెప్తుంది ఆ ఆత్మ..

ఆ మాటలు వింటున్న శేఖర్ కి ఆనందం ఉప్పొంగ సాగింది.. వెంటనే వాళ్ళ మామయ్యని లేపి .... అడుగుతాడు ఇలా ఆ ఆత్మను ... ఇప్పుడు మా రవి ఆత్మ ఎక్కడ వుంది అని.. అక్కడకు నేను రాలేను... కాని అక్కడ వున్న వారిని మాత్రం నేను ఏమార్చగలను అని చెప్తుంది.. శేఖర్ వాళ్ళ మామయ్య వెంటనే మాట అందుకొని.. రవిని మనం అక్కడ నుంచి తీసుకొచ్చినా మళ్ళీ వాటి కంట పడితే ప్రమాదం.. అదికాక రవి ఆత్మ తన దేహంలోకి ప్రవేశించడం అసాధ్యం.. అక్కడ ఎన్నో ఆత్మలు వున్నాయి కదా అని అంటాడు.. నేను అది కూడా ఆలోచించాను.. దానికి నా దగ్గర ఒక ఉపాయం వుంది.. మీరు రవిని విడిపించిన కొన్ని క్షణాలు నేను వాటి దారిని పక్కకు మరలేలా చేస్తాను ఈ కొంచం సమయంలో మీరు రవి లోకి తన ఆత్మను ప్రవేశపెట్టేలా చూడాలి.. అనుకున్నది అనుకున్నట్లు జరగాలి లేకుంటే చాలా ప్రమాదం అందరికీ అని చెప్తుంది ఆ ఆత్మ..

సరే అని రవి ఆత్మ వున్న చోటుకు బయలు దేరుతారు..వారు ఉంటున్న వూరికి చివరన ఒక పురాతన పాడుబడిన బంగ్లాలో తనని భందించి వున్నారని దూరంనుంచి చూపిస్తుంది ఆ ఆత్మ.. నేను లోపలకు వెళ్లి వాళ్ళను మాటల్లో పెడతాను ఈ లోపు మీరు అక్కడకు వెళ్లి రవి ఆత్మను పిలిచి తీసుకెళ్ళండి.. అని చెప్తుంది.. అనుకున్నట్లే ఆ ఆత్మ వాళ్లతో సంభాషణలు కొనసాగిస్తూ ఉంటున్న

సమయాన శేఖర్ రవి ఆత్మకు దగ్గరగా వెళ్లి పిలుస్తాడు.. రవి ఆత్మ శేఖర్ ని చూసి.. భయపడి ఎవరో తెలియనట్లు ప్రవర్తిస్తూ వెనక్కి వెళ్తుంది.... శేఖర్ ఆశ్చర్యపోతాడు.

శేఖర్ ని చూస్తూ వెనక్కి వెనక్కి వెళ్తున్న రవి ఆత్మ ని శేఖర్ మళ్ళీ పిలవడం మొదలు పెట్టాడు.. చిన్నప్పుడు రవిని తన గుండెల మీద ఎలా ఆడించాడో, రవితో కలిసి తను చిన్న వాడిలా ఎలా గంతులు వేసాడో అన్నీ చెప్పడం మొదలు పెట్టాడు.. కొంచం సేపటికి రవి ఆత్మ శేఖర్ కి దగ్గరగా వచ్చింది.. నాతో రా నువ్వు చేరాల్సిన చోటుకు నేను తీసుకుపోతాను నన్ను నమ్ము అని చెప్పగానే శేఖర్ ని నమ్మి తన వెనక రావడం మొదలు పెట్టింది రవి ఆత్మ.. కొంచం దూరం వెళ్ళాక శేఖర్ కి సాయం చేసే ఆత్మ కూడా కలుసుకుంది.. అందరూ కలిసి హాస్పిటల్ కు దూరంగా ఎవ్వరికీ కనిపించని ఒక ప్రాంతంలో ఆగుతారు.. ముందు నేను వెళ్లి వాళ్లకు రవి ఆత్మ తప్పించుకుంది వెళ్లి వెతుకుదాం రండి అని చెప్తాను.. మీరు ఆ సమయంలో రవి ఆత్మను ప్రవేశించమని చెప్పండి అని చెప్తుంది ఆ సాయం చేసే ఆత్మ.. పధకం ప్రకారం ఈ విషయాన్ని చెప్పగానే అక్కడ వున్న అన్నీ ఆత్మలు విడి విడి గా వెతకడం మొదలు పెట్టాయి... ప్రస్తుతం అక్కడ ఏ ఆత్మ లేదు అని నిర్ధారణ చేసుకొని ఇదే అనువైన సమయం అని అనుకోని శేఖర్ రవి ఆత్మకు ఆదేశం ఇస్తాడు... అనుకున్నదే అదునుగా ఆ ఆత్మ రవి శరీరంలోకి ప్రవేశిస్తుంది...

శేఖర్ వెంటనే వైద్యుని వద్దకు వెళ్లి జరిగిన విషయాన్ని వివరిస్తాడు ... ఆలస్యం చెయ్యకూడదు శేఖర్.. ముందు ముఖ్యంగా మనం చెయ్యాల్సింది రవి దేహానికి కావలసినంత శక్తిని అందించడమే... అని చెప్పి రవి వద్దకు వచ్చి ఆ మందు, ఈ మందు అని ఎక్కిస్తూ ఆ వైద్యుడు చాలా హడావిడిగా ఉంటాడు... ఇవన్నీ చూస్తున్న మంజులకు, వారి పిన్నికి ఏమీ అర్ధం కాదు.. శేఖర్ అక్కడకు వచ్చి జరిగిన విషయాన్ని వివరిస్తాడు.. అప్పుడు వాళ్ళ మనసు కొంచం కుదుటపడుతుంది.. కాసేపటికి రవి కళ్ళు తెరుస్తాడు...మంజుల, శేఖర్ లు ఆనందసాగరంలో మునిగిపోతారు...

ఆ రోజు రాత్రి అక్కడే వుండి.. తెల్లవారుజామునే రవిని ఇంటికి తీసుకువెళ్లారు.. శేఖర్ ఆలోచన ఒక్కటే.. తనకు సహాయం చేసిన ఆ ఆత్మ మళ్ళీ తిరిగి తనకు కనిపించలేదు.. ఇది తనని చాలా భాదిస్తూ వుంది...

కొన్ని రోజులు గజేంద్రరావు భూపతి వారి భార్య అందరూ కలిసి వుంటారు ... రవికి పూర్తిగా నయం అవ్వగానే శేఖర్ దగ్గరకు గజేంద్రరావు భూపతి వచ్చి సరే రా అల్లుడు నేను ఇంక బయలుదేరుతాను...

అని చెప్పగా అప్పుడే ఏంటి మామయ్యా... ఇక్కడే మీరు మాతోపాటు వుండిపోవచ్చు కదా.. అని చెప్పగానే లేదురా నాకు, నా భార్యకు అక్కడ గడపాలని వుంది.. మా ఈ వృద్ధాప్యంలో మా ఇద్దరి కోరిక అది అని చెప్పి రేపటి సంవత్సరములో రవికి సెలవులు వుంటాయి కదా.. అప్పుడు వాడిని నా దగ్గరకు పంపు .. విదేశాల నుంచి నా మనవరాలు కూడా వస్తుంది.. కుదిరితే మీరు తప్పక రండి.. నా మనవరాలిని నువ్వు కూడా చూసినట్లు వుంటుంది.. అని చెప్పగానే సరే మామయ్య అని శేఖర్ అనగా.. .. కాసేపటికి గజేంద్రరావు భూపతి, ఆయన భార్య బయలుదేరుతారు...

రవికి శేఖర్ ఒక గురువు స్థానంలో తనని తను ఎలా నిగ్రహించుకోవాలో చెప్తూ.. తనకు అవసరమైనప్పుడు ఒక భాధ్యతాయుతమైన తండ్రిగా అలాగే రవి ఒక బాధ్యతాయుతమైన కొడుకుగా ఉంటూ రవి తన చదువుమీదనూ, శేఖర్ కొత్తగా పెట్టబోవు వ్యాపారం మీదనూ .. మంజుల తన ఇంటిని క్రమమైన దారిలో పెట్టే ఒక గృహిణి గాను. రమ్య కూడా తన చదువు మీద దృష్టి ని కేంద్రీకృతం చేసి అందమైన కుటుంబముగా జీవనం చేయ సాగారు.. ప్రతీ సంవత్సరం అల్లుడు వస్తాడని ఎదురుచూస్తూ గజేంద్రరావు భూపతి కాలాన్ని వెల్ల బుచ్చుతున్నాడు.. రవి డిగ్రీ మూడవ సంవత్సరమునకు చేరుకున్నాడు.. తను చాలా మారిపోయాడు.. మంచి శరీరాకృతి, దృఢమైన దేహం, అమోఘమైన తెలివితేటలూ అనుకున్నది సాదించే మనస్తత్వం అన్నిటికీ మించి క్రమశిక్షనా ధోరణి కలవాడిగా.. కాలేజీ లో చాలామంది తనని కన్ను ఆర్పకుండా చూస్తున్నా అలాంటి చూపులకు తన మనసులో స్థానం లేదు అనుకుంటూ తన పని తాను చేసుకుంటూ వుండే వాడిలా ప్రతీ ఒక్కరిలో మంచి కుర్రాడు అని పేరు తెచ్చుకొని ఉంటాడు..

గజేంద్రరావు భూపతి మాత్రం ప్రతీ సంవత్సరం పిలవడం శేఖర్ కుటుంబం వెళ్లాలని అనుకోవడం చివరి నిమిషంలో ఏదో ఒక ఆటంకంతో ఆగిపోవడం జరుగుతూ వుంది.. కాని గజేంద్రరావు భూపతి గారి గారాల పట్టి అయిన మనవరాలు మాత్రం ప్రతీ సంవత్సరం రావడం వాళ్లతో ఆనందంగా గడపడం తిరిగి కొన్ని రోజులకు మళ్ళి విదేశాలకు వెళ్ళిపోవడం జరుగుతుంది.. తన పేరు శృతి, విదేశాలలో ఇంజినీరింగ్ చదువుతుంది.. రవి కన్నా 6 నెలలు చిన్నది.. రూపవతి, గుణవతి, అనువంతైననూ గర్వం లేని నిరాడంబర వ్యక్తిత్వం.. తాతయ్య, నానమ్మ అంటే అమితమైన ప్రేమానురాగాలు ..

ఈ సంవత్సరం ఎలా అయినా రవి కుటుంబ సభ్యులు గజేంద్రరావు భూపతి గారి వద్దకు వెళ్ళాలని గట్టిగా నిర్ణయించుకున్నారు.. ఆ క్రమంలో కబురు కూడా పంపుతారు.. గజేంద్రరావు భూపతి గారు

శేఖర్ కుటుంబం కోసం అన్నీ ఏర్పాట్లు పూర్తిచేసి పెట్టుకుంటారు.. అనుకున్నట్లే చాలా సంవత్సరముల నిరీక్షణ అనంతరం గజేంద్రరావు భూపతి గారి ఇంటికి శేఖర్ కుటుంబం వెళ్తుంది.. ఆ వృద్ద దంపతులకు ఆనందానికి హద్దులు లేకుండా ఉంటున్న సమయంలో శృతి కూడా వస్తున్నట్లు కబురు అందుతుంది.. వారి ఆనందం మరింత రెట్టింపు అవుతుంది... అందరూ శృతి చాలా బాగుంటుంది, మంచి అమ్మాయి, విదేశాలలో ఉంటున్నా కొంచం కూడా గర్వం అనేది లేదు అని ఇలా రక రకాలుగా మాట్లాడుతుంటే రవికి తన మరదలి వరుస అయిన శృతి మీద తెలియకుండానే చూడాలనే తపన, ఉత్సాహం పెరుగుతూ వుంటాయి..

మళ్ళీ నేనేంటి ఇలా ఆలోచిస్తున్నాను.. ఛి. తను ఎలా వుంటే నాకేంటి.. అని తనని తను తిట్టుకుంటూనే మరోపక్క తనకోసం వేచి ఉంటాడు...

శృతి రేపు ట్రైన్ లో వస్తున్నట్లు కబురు అందుతుంది.... గజేంద్రరావు భూపతి రవిని పిలిచి తనని తీసుకురారా అని చెప్తాడు... రవి లోలోన సంతోష పడుతూ ... పైకి నాకేం అవసరం నాన్నను పంపు తాతయ్య అని బెట్టుగా అంటాడు... నాన్నకు ఇక్కడ చాలా పని వుందిరా.. ఇంటి వాళ్ళను కాకుండా పని వాళ్ళను పంపిస్తే నా కొడుక్కి నేను సమాధానం చెప్పుకోలేను.. అందువల్ల నువ్వు వెళ్లి శృతి ని జాగ్రత్తగా తీసుకొని రా.. ఇంక నువ్వేం మాట్లాడకుండా వెళ్ళు అని చెప్పగానే ముందుకు తిరిగి ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ బయలుదేరుతాడు రవి... వాహనాన్ని వేరే పనిమీద పట్నం కి తీసుకెళ్ళినందున వెళ్ళేటప్పుడు ఎలాగోలా వెళ్లి, తిరిగి తనని తీసుకొచ్చేటప్పుడు అక్కడే ఏదైనా వాహనం మాట్లాడుకొని ఇంటికి వద్దాం అనుకుంటూ వెళ్తాడు.. దారి పొడుగునా ఒకటే ఆలోచన.. తను ఎలా వుంటుంది. తనతో ముందు ఎలా మాట్లాడాలి.. అసలే తను విదేశాలలో వుండే అమ్మాయి.. ఎలా ఎలా అనుకుంటూ మొత్తానికి రైల్వే స్టేషన్ కి వచ్చి ఒక బల్లమీద జారబడి కూర్చుంటాడు...

మదిలో ఏవేవో ఆలోచనలు.. అయినా నేనేంటి ఇలా ఒక అమ్మాయి కోసం పడిగాపులు కాయడం అని అనుకుంటూ వుండగా అక్కడ వున్న మైకు నుంచి ఒక శబ్దం వినపడుతుంది... రైలు మరి కాసేపట్లో ఈ స్టేషన్ కి వస్తుంది అని.. అది వినగానే రవి గుండె తనకు తెలియకుండానే వేగం పెరగడం మొదలు పెడుతుంది... కనుచూపు మేరలో చాలా దూరంలో రైలు చిన్నగా కదులుతూ వస్తుండడం రవి చూస్తాడు.. అక్కడ రైలు చిన్నగా వచ్చినా రవి గుండె మాత్రం చాలా వేగంగా కొట్టుకుంటుంది.... కూ అనే కూతతో చక్ చక్ చక్ మని రవి ముందుకు వచ్చి ఆగుతుంది... రవి కళ్ళు శృతి కోసం

వెతుకుతూ వుండగా .. దూరంగా వున్న ఒక బోగిలోనుంచి ఒక తెల్లని వస్త్రముతో చుడీదార్ లో దిగింది ఒక అమ్మాయి... అలా ఆ అమ్మాయిని చూడగానే రవి కళ్ళల్లో కోటి కాంతులు ఒక్కసారిగా ప్రజ్వలించాయి.. తనే శృతి అయితే యెంత బాగుండో అని అనుకుంటూ తనవద్దకు వెళ్లి మీరు... మీరు .. శృ .. శృ శృతి గారా అని కొంచం తడబడుతూ అడుగుతాడు రవి.. హా అవును నేనే శృతి ని ఇంతకీ మీరు ఎవరు ? అని అడుగుతుంది .. ఆహా యెంత మధురమైన స్వరం.. అని లో లో న అనుకుంటూనే నా గురించి చెప్పాలంటే చాలానే వుంది.. ఒక్క మాటలో చెప్పేస్తా.. మీకు తాతయ్య అవుతారు కదా.. అలానే నాకు ఆయన తాతయ్య అవుతారు మిగతా విషయాలు ఇంటిదగ్గర మాట్లాడుకుందాం పదండి.. అంటూ తన సామాన్లు తీసుకొని ముందుకు కదిలాడు రవి..

ఇద్దరూ స్టేషన్ బయటకి రాగానే ఒక బండి కనిపిస్తుంది.. రవి అక్కడకు వెళ్లి ఏమండీ మేము పలానా దగ్గరకు వెళ్ళాలి.. అని కిరాయి మాట్లాడుతాడు... బండి గళ్ళ అతను సరే అండి వస్తాను వంద రూపాయలు అవుతుంది అని చెప్పగానే లేదు ఇంకో రేటు చెప్పండి అని ఆడుగుతుండగా మధ్యలో శృతి వచ్చి ఏంటి ?? ఈ కొంచం దూరానికి వంద రూపాయలా.. నేను అంత డబ్బు అస్సలు ఇవ్వను.. మీరు ఇరవై రూపాయలకు వస్తే రండి లేకుంటే వెళ్ళిపోండి.. అని మొహానే చెప్పేస్తుంది.. రవి బిత్తరపోతాడు... అప్పటిదాకా చూసిన శృతి వేరు .. ఇప్పుడు చూస్తున్న శృతి వేరు ధ్యా.......వు...డా అనుకుంటూ షాక్ లో వుండగా ... ఆ బండిఅతను ససేమిరా రాను అని చెప్పడంతో.... పోనీలే మాకు ఇరవై రూపాయలు మిగిలింది అనుకుంటూ పదండి మనం నడిచి వెళ్లిపోదాం అని అంటూ ఇంతకీ మీపేరు చెప్పలేదు అని అడుగుతుంది.. నా నా నా పేరా అండి... అ ఆ మీ పే పే రే అండి అని చమత్కారంగా అంటుంది శృతి.. నా పేరు రవి అండి అని చెప్పి.. ఏమండీ నా దగ్గర డబ్బులు వున్నాయి.. నేను ఇస్తాను మనం అంత దూరం ఈ సామాన్లు వేసుకొని నడవలేము అని చెప్పగానే... అగ్గి మీద గుగ్గిలం లా ఎంటండి అలా మాట్లాడుతారు.. డబ్బులేమన్నా చెట్లకు, చేమలకు కాస్తున్నాయా.. నా దగ్గర లేకనా.. నాకు మా తాతయ్య వాళ్ళ ఇల్లు తెలుసు నేను నడిచి వచ్చేస్తాను.. కావాలంటే మీరు ఆ బండిలో వెళ్ళిపొండి అని చెప్పేస్తుంది.. వామ్మో అని అనుకుంటూ ఆ బండిఅతన్ని పంపించేసి ఇద్దరూ ముందుకు కదల సాగారు..

మీరు ఇందాకేదో అన్నారు కదా ఇల్లు తెలుసు అని మీరు ముందు పదండి.. చూద్దాం.. ఎలా తీసుకెళ్తారో ! అని అంటాడు రవి.. సరే చూస్తూ రండి.. ఈ వూరు నాకు కొట్టిన పిండి అని చెప్తూ వుండగా.. రవి తనని వెనక నుంచి చూస్తాడు.. పొడవాటి వొత్తైన కేశములు.. ఆ కేశములకు అడ్డు,

ఆపు లేకుండా స్వేచ్ఛగా అలా అలా పచ్చటి పైర్లు మీదనుంచి వచ్చే గాలికి కదులుతూ నా ముందు ముందుకు ఎగురుతుంటే.. ఈ రోజుల్లో అది కాక విదేశాలలో ఉంటున్న ఒక అమ్మాయి ఇలా వుండడం తనని ఎంతో ఆశ్చర్యానికి గురిచేసింది అని అనుకుంటూ వస్తుండగా.. అన్నీ బాగున్నాయి కాని ఇలా వంద రూపాయల కోసం ఇంత దూరం నడిపించడం ఏంటో అని అనుకుంటూ వుండగా అక్కడ ఒక మలుపు వుంది. అక్కడ నుంచి వెళ్తే ఇంకాస్త తొందరగా వెళ్ళొచ్చు అని చెప్పబోతుండగా .. రవి ఇదిగో ఇక్కడ నుంచి మనం వెళ్తే మరికాస్త తొందరగా వెళ్ళొచ్చు ఇది చాల దగ్గర దారి అని చెప్తుంది.. రవి ఆహా అన్నీ తెలుసు తనకు అనుకుంటూ లో లోపలే నవ్వుకుంటూ చేతిలో వున్న సామాన్లు మోయలేక చస్తూ బతుకుతూ పైకి ఇవేమీ కనపడకుండా కప్పిబుచ్చుతూ నవ్వుతూ మొత్తానికి ఇంటికి వస్తారు..

రావడం రావడమే ఏరా రవి నా మనమరాలు బాగా ఇబ్బంది పెట్టి నడిపించి తీసుకువచ్చిందా ?? అని అడగగానే రవి నిర్ఘాంతపోయి.. అలా నిలబడి ఏదో అడగబోయే లోపలే .... తను ఎప్పుడు వచ్చినా అక్కడ ఏ బండి వాడు వుంటే వాడిని ఇరవై రూపాయలకే రమ్మని పిలుస్తుంది.. వాడు రాడు ఇదేమో నన్ను డబ్బు పెట్టనివ్వదు .. అంత దూరం నడిపిస్తుంది.. నాకేమో ఈ వయస్సులో అంత ఓపిక ఉండట్లేదు.. అందుకే ఇవన్నీ అనుభవం అయ్యి నిన్ను పంపాను... కుర్రోడివి, వయస్సులో వున్నావ్.. నడవగల సామర్ధ్యం వుందని అలా చేసాను.. కాని ఒక్కోసారి మన బండి వుంటే మాత్రం నేనే వెళ్లి తీసుకొచ్చే వాడిని.. ఈరోజు మన బండి లేదు గనుకే ఈ తిప్పలు .. ఎమనుకోవు కదా... రా ...రవి ఈ తాతయ్య ఇలా చేసాడు అని ... అయ్యో తాతయ్యా అలాంటిదేమీ లేదు పదండి భోజనం చేద్దాం నాకు ఆకలి దంచేస్తుంది అని చెప్తాడు రవి..

అందరూ చక్కగా భోజనం చేసి ఆ రోజు మధ్యాహ్నం ఆరుబయట కాసేపు అందరం మాట్లాడుకుందామని నిశ్చయించుకుంటారు ...

ఆటలు, పాటలు, మనసులో మాటలు ఇలా చెప్పుకుంటూ వుండగా.. రవికి అటు పక్కగా తల తిప్పే దిశలో శృతి కూర్చుని వుంది.. రవి కొంచం వోర చూపుతో అలా చూస్తూ శృతి ని గమనిస్తూ ఉంటాడు.. శృతి మాత్రం ఏమీ తెలియనట్లు చూసి చూడకుండా వుంది.. రవి గురించి చెప్పడం మొదలు పెట్టాడు గజేంద్రరావు భూపతి... రవి మంచి పిల్లాడు.. అది, ఇది అని చెప్పుకుంటూ తనని పొగుడుతూ వుండగా శృతి రవి ని చూసి తన మూతిని అటు, ఇటు తిప్పి వీడి బొంద వీడికి అంత ఉందా అని

మనసులో అనుకుంటూ తనలో తనే నవ్వుకుంటూ వుంటుంది.. ఆ నవ్వులు చూడగానే రవి ఒబామా లా అనుభూతి చెందుతాడు.. అసలు విషయం తెలియదు కదా పాపం ....

రవిని పొగడటం అయిపోయాక శృతి ని పొగడటం మొదలు పెడతాడు గజేంద్రరావు భూపతి... రవి మాత్రం వాళ్ళ తాతయ్య తన గురించి చెప్పే ప్రతీ మాటను వింటూ ఆ మాటలలో ఎదురుగా వున్న తనని ఊహాప్రపంచంలో ఊహించుకుంటూ ..... పెదవులపై నవ్వు వికసించగానే అటుపక్కన వున్న శృతి ని చూస్తాడు రవి... ఆ సన్నివేశం చూడగానే శృతికి వొళ్ళు మండిపోతుంది... ఎందుకంటె రవి కూడా తనని అలా తిట్టుకొని ఉంటాడని తను పొరపాటు పడుతుంది..

శృతి ఒక్కసారిగా లేచి రవి వైపు కోపంగా చూసి వెళ్ళిపోతుంది..

రవి చూపుల్లో ఎక్కడ తనని తప్పుగా ఊహించుకుందో అని తన వెనకనే రవి కూడా భయంగా వెళ్తాడు..

ఇంటి వెనక పెరట్లో అరటి చెట్టును వయ్యారంగా ఆనుకొని చేత్తో కోపంగా ఆకులు తున్చుతూ వుంటుంది శృతి.. దగ్గరకు వెళ్ళిన రవిని చూడగానే కళ్ళు పెద్దవి చేసి చూస్తూ వుంటుంది... ఆ కళ్ళు ఎరుపు రంగు పులుముకొని రౌద్రంగా ఎంతో అందంగా వున్నాయి... రవి ఏదో చెప్పడానికి యత్నించగా ఈ లోపే శృతి అందుకొని ఎందుకు నన్ను తిట్టుకుంటూ నీలో నువ్వే నవ్వుకుంటూ వున్నావ్ ??

రవి : ఎవరు ?? నేనా నీకు వినిపించిందా ...

శృతి : లేదు నాకు అలా అనిపించింది...

రవి : ఇంకేమనిపించింది ?

శృతి : ఏంటి వెటకారమా ?

రవి : లేకుంటే ఏంటి నేనేదో వేరే విషయం మీద నవ్వుకుంటే నువ్వు అలా అపార్థం చేసుకుంటే ఎలా ? కనీసం నవ్వుకునే స్వాతంత్రం కూడా మాకు లేదా.. అసలే నడిచి నడిచి ఇక్కడ పిక్కలు లాగేస్తున్నాయి...ఇవన్నీ నాకు అవసరమా...

శృతి : నిజంగానే నా..

రవి: అవును నాకు అబద్దాలు చెప్పాల్సిన అవసరం లేదు..

శృతి : (చెవులు చేతులతో పట్టుకొని తల అలా కొంచం వంచి బుంగ మూతి తో) రవి కళ్ళలోకి అందంగా చూస్తూ దగ్గరగా వచ్చి నీ పేస్ కి మళ్ళి సారీ చెప్పాలా ?? అవసరమా ? అని నవ్వుతూ అనేసి పరిగెత్తుకుంటూ ఆ పెరట్లోకి వెళ్ళిపోతుంది...

రవి : వామ్మో ఇది నాకు అర్ధం కాదు.. అని లోలోన అనుకుంటూ తను కూడా వెనకాలే వెళ్తాడు..

శృతి దగ్గరకు వెళ్లి అవును నా సంగతి సరే నువ్వు ఎందుకు నవ్వుకున్నావ్ అని అడుగుతాడు రవి..నేను ఎందుకు నవ్వానో చెప్తే నువ్వు సచ్చి ఊరుకుంటావ్ అని లోలోన అనుకుంటూ .. చెప్పాలంటావా ?? తప్పదంటావా ? అని అంటుంది..
చెప్పాల్సిందే నేను చెప్పాను కదా అలానే నువ్వు చెప్పు అని అంటాడు రవి.. వీడు వదిలే లా లేడు వీడి కర్మ అని శృతి లోపల అనుకుంటూ సరే చెప్తాను మరి నువ్వు బాధ పడకూడదు అని అంటుంది..

అలాగే అంటాడు రవి...

వీడి మొహానికి తాతయ్య గారు చెప్పేంత ఉందా అని నవ్వుకున్నాను.. ఆ సమయంలో నువ్వు నాకు పిచ్చ కామెడీ గా కనిపించావ్ అని అంటుంది..
ఆ మాటతో రవికి రైల్వే లైన్ కరెంటు తీగను పట్టుకున్నట్లు అనిపించింది... నిన్నూ అంటూ తన మీదకు పరుగెడతాడు శృతి కూడా తనకు దొరక్కుండా పరుగు తీస్తుంది... ఇద్దరి మధ్యనా తక్కువ సమయంలోనే మంచి స్నేహం, సఖ్యత, చనువు పెరిగిపోయింది...

వారి ఇద్దరి అల్లరి చూస్తుంటే ఇంట్లోని పెద్దలకు చాలా సంతోషం కలిగేది... ఆరోజు రాత్రి ఆరుబయట అందరూ ఒకే దగ్గర మాట్లాడుకుంటూ అలానే పడుకుండి పోతారు...

వేకువ జామున రవి లేచి చూడగానే కాస్త దూరంలో శృతి కూర్చొని అడవి వైపు ఆశగా చూస్తున్నట్లు గమనిస్తాడు .. దగ్గరకు వెళ్లి ఏంటి శృతి ఇక్కడ ఇంత ఉదయాన్నే కూర్చొని వున్నావు ? అని అడుగగా నేను ఎప్పుడు ఈ వూరికి వచ్చినా ఉదయాన్నే ఆ అడవినుంచి వచ్చే ఆహ్లాదకరమైన ఆ

పక్షుల స్వరాలను వింటూ వుంటాను... అవి మాటల్లో చెప్పలేని తియ్యనైన ఒక అనుభూతులు .. వాటిని విని ఆనందించడమే కాని ఇప్పటివరకు చూసి ఎరుగను..

బావ... అనగానే టక్కున రవి తిరుగుతాడు... నువ్వు నాకు బావ వే కదా.. అని అంటుంది... రవి ఆ పిలుపుకు ముగ్ధుడై ఆనంద పారవశ్యముతో వుండగా మళ్లీ ...
బావా చెప్పు తీసుకెళ్తావ నువ్వు నన్ను అక్కడకు అని అంటుంది.. రవి ఆ మైకంలో నుంచి తేరుకొని నువ్వు ఇలా అడిగితే అడవిలోకి కాదు అంతరిక్షంలోకి కూడా తీసుకెళ్తాను అని మనసులో అనుకోని... సరే ఒక్కమాట ఇంట్లో చెప్పి వెళ్దాం పద అని అంటూ సరే ఈ లోపల నేను తయారయ్యి వస్తాను అని చెప్పేసి గంతులేసుకుంటూ వెళ్తాడు రవి...

కొన్ని నిమిషాల తరువాత ఇంట్లోని పెద్దల అంగీకారం మేరకు కొన్ని షరతుల మేరకు ఒప్పుకోవడం జరిగింది... ఇద్దరూ అడవికి బయలుదేరుతారు...

దారిపొడవునా ఇద్దరూ ఒకరి అభిప్రాయాలు మరొకరు మాట్లాడుకుంటూ...రవికి జరిగిన చిన్ననాటి సంగతులు అన్నీ చెప్పుకుంటూ అడవిలోకి వెళ్ళిపోతారు.. తరువాత శృతి తన గురించి చెప్పడం మొదలు పెడుతుంది...
నా తల్లి, తండ్రులకు నేను ఒకదాన్నేకుమార్తెను .. మేము ఎన్నో సంవత్సరముల క్రిందటనే విదేశాలలో స్థిరపడిపోయాము .. అమ్మతో, నాన్నతో అప్పుడప్పుడూ ఇలా తాతయ్య, నానమ్మలతో సంతోషకరమైన జీవితాన్ని ఆస్వాదిస్తూ వున్నాను.. కాని రవి కొన్ని సంవత్సరముల నుంచి నన్ను ఒక సమస్య వెంటాడుతూ వుంది.. ఈ విషయాన్ని నా స్నేహితులకు చెప్పినా వారు నన్ను నమ్మక పోగా నన్ను పిచ్చిదానిలా జమకట్టి చూడటం మొదలుపెట్టారు.... అమ్మకు, నాన్నకు చెప్పాలనుకున్నాను కాని వారు కూడా నన్ను అలా చూస్తారేమో అని భయమేసి చెప్పలేదు... పెద్దవాళ్ళకు చెప్పడం కన్నా నా తోటి వారికి, నా వయస్సు వారికి చెప్పుకుంటే బాగుంటుంది అని ఎన్నో సార్లు అనుకున్నాను.. కాని నా సమస్యను వినేవారు కరువయ్యారు... ఇప్పుడు నాతో స్నేహం కూడా చాలా స్వల్పంగా ఏమంటే ఏమి అన్నట్లు ప్రవర్తిస్తున్నారు... ఇవన్నీ చూస్తుంటే నేను వొంటరిదాన్ని అయిపోతానేమో, నాకంటూ ఎవరూ వుండరేమో అని చాలా భయం వేస్తుంది... అందుకే నేను వచ్చిన దగ్గరనుంచి నీతో అలా అల్లరి చేస్తూ వున్నాను.. నీతో నా పరిచయం కొన్ని గంటలే అయినా సంవత్సరమునకు సరిపడే సంతోషాన్ని, జ్ఞాపకాలను అందించావు... అని చెప్పగానే ....

అవును ఇందాక ఏదో సమస్య అన్నావు ముందు నాకు అదేంటో చెప్పు .. అంటాడు రవి...

వద్దు రవి నువ్వు కూడా నన్ను అపార్ధం చేసుకోనైనా చేసుకుంటావు లేదంటే ఈ అమ్మాయితో మాట్లాడితే మంచి జరగదు అనే భావనలోకి అయినా వస్తావు... నాకు అలా జరగడం ఇష్టం లేదు ఇక్కడితో ఈ విషయాన్ని ఆపేస్తే మంచిది. అని చెప్తుంది శృతి...

నన్ను నమ్ము శృతి నేను నీ స్నేహితులు లా ఎప్పటికీ అలా నిన్ను అపార్ధం చేసుకోను.. నువ్వు నా కుటుంబానివి శృతి.... నీ సమస్య ఏంటో చెప్తేనే కదా నేనేమన్నా చెయ్యగలనేమో అని ఆలోచించాలి.. దయచేసి చెప్పు ఇప్పటికైనా లేకుంటే నువ్వు అన్నట్లే వదిలేస్తాను అని అంటాడు రవి...

సరే చెప్తాను అని చెప్పడం మొదలు పెడుతుంది శృతి....

కొన్ని సంవత్సరముల క్రితం నుంచి నా జీవితంలో ఈ సమస్య తలెత్తింది... అదేంటంటే నాకు ఒక కల వస్తుంది... అదికూడా ఎప్పుడూ రాదు ... ఎప్పుడొస్తుందో తెలియదు... అప్పుడప్పుడు వస్తుంది... ఆ కలలో

ఒక భయంకరమైన అర్ధ రాత్రివేళలో ఎటు చూసినా చిమ్మ చీకట్లు మధ్యన ఓ నిశ్శబ్దపు సమయంలో నేను అక్కడ ఒంటరిగా దిక్కుతోచని స్థితిలో వున్నాను... నా పయనం ఎటువైపో తెలియకుండా, వీచే గాలికి ఎండుటాకులు రాలి టప్... టప్ ... మని కిందపడే శబ్దం తో ఉలిక్కి ఉలిక్కి పడుచూ ... నా అడుగుల శబ్దం నాకే భయంగొలిపే విధంగా నా చుట్టుప్రక్కల వున్న ప్రాంతం ఉంటున్న సమయాన... నాకు షుమారు 100 అడుగుల దూరంలో ఒక దృఢమైన మనిషి ఒక లాంతరు పట్టుకొని అటువైపు తిరిగి వుండి (నాకు వెన్ను చూపించి) అస్సలు కనపడకుండా తన బలమైన చెయ్యి... ఆ చేతులో వున్న లాంతరు మాత్రమే స్పష్టంగా కనిపిస్తూ మెల్లగా అడుగులు వేస్తూ కదులుతూ వున్నాడు...

నా హృదయ లోలోతులలో వున్న కాస్త ధైర్యాన్ని కూడగట్టుకొని తనఅడుగుల వెంట నా అడుగులు వేస్తూ కొంత దూరం వెళ్ళాక...నా వెనుక నన్ను ఎవరో చాలా వేగంగా తరుముకుంటూ వస్తున్నట్లు నాకు అనిపిస్తుంది... వెనక్కి తిరిగి చూసే ధైర్యం కూడా లేక నేను ఆ లాంతరు పట్టుకొని వెళ్తున్న అతన్ని సమీపించాలనే తొందరలో ఆ ఖటిక చీకట్లో ఒక రాయిని తన్నుకొని పక్కన వున్న లోయ కిందకు దొర్లుకుంటూ ఒక చిన్న నీటి కొలనులో పడిపోయాను...

ఆకొలనులో భయంకరమైన కలుపు మొక్కలు దట్టంగా కొలనంతా పేరుకొని, పాచి పట్టి దుర్గంధంతో... కాలు కూడా కదపలేని విధంగా అల్లుకొని వున్నాయి...
ఎలాగోలా బయటకు వచ్చిన నాకు .... కొలను అవతల వడ్డున ఒక అందమైన దృశ్యం కనిపించింది...

ఒక తెల్లని అందమైన కుందేలు పిల్ల చెంగు చెంగున గెంతుతూ అంతటి చీకటిలో సైతం స్పష్టంగా కనిపిస్తూ వుంది.. కొలనులో నుంచి బయటకు వచ్చిన నన్ను .... ఆ కుందేలు పిల్ల అలా అమాయకంగా, అందంగా చూస్తూ నా ఎడమప్రక్కన చూడగానే ఒక్కసారిగా భయంతో గజ గజ వణుకుతూ పరుగుతీయ సాగింది..

ఆ కుందేలు ఎందుకు అలా భయపడుతుందా అని నేను నా ఎడమప్రక్కకు తిరగగా.. –ఒక పెద్ద మనిషి ఆకారంలో... కాటుక రంగులో నల్లగా గుర్రు గుర్రు మని కోపంగా చూస్తున్నాడు... అతని కళ్ళు చాలా ఎరుపు రంగులో మృత్యువుకే భయాన్ని గొలిపే విధంగా వున్నాయి .. అలా తనని చూడగానే నా గుండె కొన్ని గడియలు కొట్టుకోవడం ఆగినంత పనైంది.. తను ఆ పరుగెడుతున్న కుందేలును అమాంతం పట్టుకొని తన శరీరాన్ని రెండుగా చీల్చేసి విడగొట్టేసి అటొక భాగం ఇటొక భాగం వేసేశాడు ... ఆ కుందేలు యొక్క రెండు భాగాలు కొన్ని గడియలు అలా కొట్టుకొని తుదకు నిర్జీవమైపోయాయి.. వెంటనే నా వైపు తిరిగి నన్ను పట్టుకోవడానికి సిద్దమౌతున్న సమయాన ప్రాణ భయంతో నేను కేకలు పెడుతూ, దిక్కుతోచని మార్గమున ఆ చీకటి రాత్రివేళ కాళ్ళకు ఏమి దిగుతున్నాయో... యెంత రక్తం పోతుందో కూడా పట్టించుకోకుండా ఎటు పడితే అటుపక్కకు పరుగులు తీస్తూ అలసి, సొలసి సొమ్మగిల్లి ఒకదగ్గర ఆగిన నాకు .....నా వెనకనే ఏదో అలికిడి వినిపించింది....

వెనక్కి తిరగగానే ఎవరో మీదకు వచ్చినట్లు ఉలిక్కిపడి నిద్ర లోనుంచి బయటకు వస్తాను.. ఆ భయం కొన్ని రోజులు పాటు నామీద ఆవరించి వుంటుంది... ఇక్కడ నేను ఇంకా కృంగిపోయిన విషయం ఏంటంటే ఆ స్వప్నం నాకు వచ్చిన కొన్ని రోజులలో నా కళ్ళముందే ఎవరో ఒకరు చనిపోవడం... ఒకసారి ఇలానే నాకు స్వప్నం వచ్చింది చాలా భయపడిపోయి వున్నాను... ప్రక్క రోజు అనుకుంటా సరిగా గుర్తులేదు.. రోడ్ మీద వెళ్తుండగా ఒకతను నన్ను అలా మంచి అనుభూతితో చూస్తూ వుండగా అతన్ని ఒక వేగంగా వస్తున్న వాహనం డీ కొట్టడం అతను అక్కడికక్కడే మరణించడం జరిగింది.. అప్పుడు నేను చాలా కృంగిపోయాను.. కొన్ని నెలలు గడిచిన తరువాత మళ్ళీ ఇదే కల రావడం ఆ చనిపోయే అతను నన్ను చూడడం ఏదో ఒక కారణం తో అక్కడికక్కడే చనిపోవడం చూస్తుంటే నేను

ఎందుకు ఇంకా బతికి వున్నానా అని కుమిలిపోయే దాన్ని.. ఒంటరిగా ఏడ్చుకునే దాన్ని.. ఎవరికి చెప్పుకోవాలో తెలియదు.. ధైర్యం చేసి నా స్నేహితులకు చెప్తే వాళ్ళు నన్ను అలా చూడటం నేను ఇంకా భరించలేక పోయాను... అందుకే ఒంటరి జీవితాన్ని అలవాటు చేసుకున్నాను..

నాకు ఒక్క విషయం మాత్రం అర్థం ఐంది... నాకు కల వచ్చిన కొన్ని రోజులలో ఎవరో ఒకరు చనిపోతారు.. వాళ్ళు చనిపోయే ముందు చివరిసారి నన్ను చూసి చనిపోతున్నారు... నా కలలో కనిపించిన కుందేలు ఆకారం చనిపోయే జీవి.. నల్లని ఆకారం మృత్యువు... అని అర్థం ఐంది..

కాని తెలియని విషయం ఏంటంటే నన్ను చూసాక చనిపోతున్నారా... ?? లేక వాళ్ళు చనిపోయేటప్పుడు ఆఖరిసారిగా నన్ను చూస్తున్నారా ?? అసలు ఈ విచిత్రపు సమస్యతో నేను భాదపడుతూ వున్నాను రవి... కల అని కొట్టిపారేయ్యలేము ఎందుకంటె కళ్ళముందు మనుషులు నిర్జీవులు అవుతున్నారు.. దీనికి పరిష్కారం వెతికే మార్గం ఏంటో కూడా తెలియట్లేదు...

ఇది రవి నా సమస్య.. నమ్మట్లేదు కదా నువ్వు... చెప్పు ఓయ్ ఏంటి అంత ఆలోచనలో పడిపోయావ్..

ఏం లేదు నీ ఈ సమస్యకు పరిష్కారం కూడా నీ కలలోనే వుంది.. దాన్నే అన్నీ కోణాలలో ఆలోచిస్తున్నాను. అని అంటాడు రవి.. నా కలలోనే నా సమస్యకు పరిష్కారం ఉందా ఏంటి రవి అది చెప్పు అని అడుగగా..

నీ కలలో బాగా ఆలోచించు .. మొదట ఒక బలమైన వ్యక్తి దూరంగా లాంతరు పట్టుకొని వెళ్తున్నాడు... అంటే లాంతరు అంటే వెలుగు.. వెలుగు అంటే ధైర్యం.. ఖచ్చితంగా తను ఎవరో కనుక్కో తనే నీ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపగలడు ... తన దగ్గరకు నువ్వు వెళ్తున్నవనే నిన్ను ఎవరో తరిమారు నిన్ను దారి మరలించారు... నిన్ను వారి స్థావరాలకు తీసుకొచ్చారు... నీ ముందే ఒకరిని చంపి మరణాన్ని నీకు చూపించారు..... ఇవన్నీ ఎందుకో తెలియాలంటే ఆ లాంతరు పట్టుకున్న వ్యక్తి ని మనం కలవాలి .. బాగా ఆలోచించు ఆ వ్యక్తి నీకు దగ్గరలోనే వుండి వుండాలి... అని రవి చెప్తాడు.. సరే రవి ఆలోచిస్తాను కాసేపు ఎక్కడైనా కూర్చుందాం నా వల్ల కావట్లేదు అని అంటుంది శృతి...

ఇద్దరూ కాసేపు అక్కడ కూర్చుని మంచినీళ్ళు తాగి.. చాలా సంతోషంగా వుంది రవి నా సమస్యను మనస్పూర్తిగా నీకు చెప్పాను.. ఏదో భారం తగ్గి తేలికైన భావన కలిగిన అనుభూతి కలిగింది.. ఇందాక నువ్వు అన్నావే నువ్వు నా కుటుంబం అని ఆ మాట చాలా నచ్చింది నాకు.. థాంక్స్ అని చెప్తుంది శృతి... రవి చిన్నగా నవ్వుతూ అలా ఇలా సరే అన్నట్లు తల ఊపి సరే పద మనం పక్షుల అరుపులు ఎక్కడనుంచి వస్తున్నాయో, వాటి పొదరిల్లులు ఎక్కడ వున్నాయో.. అవి ఎలాంటివో మనం చూడాలి పద పద మళ్ళీ సంధ్యాస్తమ సమయానికి ఇంటికి చేరుకోవాలి అని అంటాడు రవి..

అబ్బా వుండు రవి తొందరేముంది పోవచ్చులే ఎప్పుడో కాని రాము కదా... . కాసేపు ఇక్కడ కూర్చొని చుట్టూ వున్న పచ్చని అందాలను చూస్తూ .. ఆ చెట్లు నుంచి వీస్తూ వస్తున్న చల్లని పిల్ల గాలి మనకు తగులుతూ వుండగా.. ఆ స్పర్శకు తనువూ, మనసూ పులకరించి, పరువశించి పోతుంటే మధ్యలో వెళ్దాం పద అని నీ గోల ఏంటి.. అని అంటుంది శృతి...

రవి మాత్రం తను అవేవి ఏమీ పట్టనట్లు .... వీచే గాలికి వయ్యారంగా కదిలే ఆ కురులను శృతి తన చూపుడు వ్రేలుతో కంటి మీదనుంచి అలా చెవి పైకి సవరించుకుంటూ వున్న దృశ్యాన్ని చూస్తూ ... చాలసేపటినుంచి కదులుతూ అలసిన సొలసిన ఆ లేత గులాబి రంగు పెదవులను చూస్తూ అక్కడ నుంచి మెల్లగా తన కన్నుల వైపు చూడగానే శృతి ఏంటి అన్నట్లుగా కళ్ళతో చిన్న సైగ చెయ్యగా రవి ఈ లోకంలోకి వచ్చి ఏం లేదు అని అంటాడు..

పాపం రమ్యను కూడా తీసుకురావాల్సింది కదా.. తను కూడా బాగా ఆనందపడేది అని అంటుంది శృతి.. హా తీసుకురావచ్చు కాని ఇంకా తను చిన్న పిల్లే కదా.. కొంచం పెద్దది అయితే ఇలాంటి చోట్లకు తీసుకురావచ్చు... ఈ సారి తీసుకొద్దాం లే తనని సరేనా అంటూ ముందుకు కదులుతారు ఇద్దరూ...

కొంత దూరం వెళ్ళాక పెద్ద పెద్ద వృక్షాలు దర్శనమిస్తాయి... దట్టమైన పొదలు, కీకారణ్యం తో కూడిన అడవి మధ్య భాగం అది.. మండే సూర్యుని వెలుగుని సైతం ఆ అడవి అమాంతం మింగేస్తూ పట్టపగలే రాత్రి అనే అనుభూతిని కలిగిస్తూ కొంచం భయం గొలిపే విధంగా కూడా వుంది... ఇద్దరూ ఆకాశానికి అంటిన చెట్ల గుబుర్లను చూస్తూ మెల్లిగా నడవ సాగారు... అయ్య బాబోయ్ ఏంటి రవి ఈ అడవి ఇంత భయంకరంగా వుంది.. ఇలా ఉంటుందని తెలిసుంటే అసలు ఈ ప్రదేశానికే వచ్చేదాన్ని కాదు... రవి వెనక్కి వెళ్లిపోదాం పద నాకు చాల భయంగా వుంది. అంటుంది శృతి.. లేదు దగ్గరకు వచ్చేశాం ఎన్నో పక్షులు ఒకే ఒక ప్రాంతంలో పొదరిల్లు లు కట్టుకొని జీవిస్తున్నాయి... ఇంకొంచం దూరం అంతే..

అక్కడకు వెళ్ళాక ఇద్దరం భోజనం చేద్దాం.. చాలా అందమైన ప్రదేశం అది అని చెప్తాడు రవి.. అలాగా సరే అని కొంచం ఇష్టం మరికొంచం కష్టం గా అంటుంది శృతి..

రవి నీకు ఇక్కడ దారి బాగా తెలుసా ? లేదు ఒకేఒక్క దారి తెలుసు అదే దారిలో వెళ్లి మళ్ళీ ఆ దారిగుండా రావడం అలవాటు.. హమ్మయ్య ఏదో ఒకటి తెలుసు కదా.. ఇబ్బంది లేదులే అయితే అని అంటుంది శృతి.. కొంచం ముందుకు వెళ్ళగానే రవి చెప్పిన ఆ పక్షుల స్థావరం కనుచూపు మేర దూరంలో కనిపిస్తుంది..

అక్కడ ఎన్నో రంగు రంగుల పక్షులు రెక్కలు ఆడిస్తూ, అందంగా అరుస్తూ సందడి చేస్తుంటాయి.. ఆ దృశ్యాన్ని చూడటానికి, వినటానికి ఎంతో బాగుంది... శృతి వాటి కదలికలను అలానే కన్ను ఆర్పకుండా చూస్తూ వుండగా... రవి మాత్రం శృతినే కన్ను ఆర్పకుండా చూస్తూ వున్నాడు.. మధ్యాహ్న సమయం అయినందువల్ల ఇక్కడే ఏదైనా తిందాం అని అనుకోని ఒక మంచి స్థావరం కోసం వెతక సాగారు.. కొంచం దూరంలో ఒక పెద్ద గుబురైన చెట్టు దాని కింద పెద్ద పెద్ద గులకరాళ్ళు వున్నాయి.. కూర్చుని తినడానికి అనువైన ప్రదేశం గా భావించి ఇద్దరూ కలిసి వారి వెంట తెచ్చుకున్న ఆహార పదార్ధాలను తినడం మొదలు పెట్టారు...

కాసేపటికి ఇద్దరూ చక్కగా తినేసి అక్కడే విశ్రాంతి తీసుకుందామని భావించి మళ్ళీ మాట్లాడుకోవడం మొదలు పెడతారు...శృతి నీకు కలలు ఎప్పటినుంచి వస్తున్నాయో గుర్తుందా ?? కచ్చితంగా నీకు తెలిసి వుంటుంది.. నువ్వు బాగా ఆలోచించు అని అడుగుతాడు రవి.. ఎప్పటినుంచి అనేది నాకు గుర్తులేదు కాని నేను నా స్నేహితులు అందరం కలసి ఒకరోజు కాలేజీ తరపున ఒక కార్యక్రమం చెయ్యడానికి ఇండియా లో ఒక ఊరికి వచ్చాము .. అక్కడ వున్న మా కాలేజీ మన భారతీయుల కాలేజీ ..... అందువల్ల ప్రతీ సంవత్సరం ఆ కాలేజీ తరపున ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి పేద పిల్లల చదువులకొరకు కొంత డబ్బును ఇండియన్ గవర్నమెంట్ కి అందజేస్తారు.. ఈ విషయాన్ని ప్రతీ ఒక్కరికి తెలియజేయడానికి మా కాలేజీ యాజమాన్యం మాలో కొంతమంది సభ్యులను ఎన్నుకొని కొన్ని గ్రౌప్స్ గా మమ్మల్ని తయారు చేసి ఏయే గ్రామాలలో పిల్లల కోసం ఖర్చు పెడుతున్నామో ఆయా గ్రామాలకు మమ్మల్ని పంపి వాళ్ళకు ఒక దిశను, నిర్దేశాన్ని, సూచించే విధంగా వాళ్ళను తయారు చెయ్యడానికి మేము అలా వెళ్ళే వాళ్ళం... ఆ కార్యక్రమం ఏంటంటే "బడి పిల్లలు వారు, బడి బయట పిల్లలు కారు" అనే ఒక వాక్యంతో మేము వారిలో చైతన్యాన్ని తీసుకురావడానికి వెళ్లాం..

అలా నేను, నాతోటి మిత్రులు కలిసి ఒక గ్రామానికి వెళ్ళాము.. అక్కడ నేను కొందరు మనుషులను చూసాను... వారు చాలా చిత్రంగా వున్నారు... ఎలా అంటే వాళ్ళ చూపులు చాలా ఇబ్బందిగా ఉండేవి... ఏదో మననుంచి ఆశిస్తున్నట్లు గా ఎలా అయినా లోబరుచుకోవాలన్నట్లుగా చాలా అసహ్యంగా ఉండేవి.. మేము నలుగురము అమ్మాయిలం మాతో ఇద్దరు అబ్బాయిలు తోడుగా వచ్చారు.. మా నలుగురి అమ్మాయిలను అలానే చూసేవాళ్ళు.. కాని కొందరు అయితే చాలా అభిమానం చూపించారు.. ఆ వ్యత్యాసమైన వ్యక్తులు గురించి ఆ ఊరి వాళ్ళను అడిగితే వాళ్ళు చెప్పిన సమాధానం విన్న తరువాత చాలా భయం వేసింది...

ఏం చెప్పారు చెప్పు శృతి అని రవి అడుగగా..

తరువాత చెప్తానులే .... ఇప్పుడు ముందు మనం వచ్చిన పని కానిద్దాం పద.. సమయం వృధా అవుతుంది.. మళ్ళి మనం వెనక్కి చాలా దూరం ప్రయాణించాల్సి వుంది.. అంటూ మాట దాటేసి ముందుకు కదులుతుంది శృతి..

నిజంగా తరువాత చెప్తావ్ కదా అంటూ వెనకనే నడవ సాగాడు రవి..

తప్పకుండా చెప్తాను పద పద అంటూ వేగంగా ఆ పక్షుల స్థావరాలకు వెళ్లారు..

అక్కడ వున్న చెట్లు కన్నా ఎక్కువగా పక్షులు వున్నాయి.. ఎటు చూసినా పక్షులే.. యెంత అందమైన ప్రదేశం .. ఉన్నచోటే నిలబెట్టేసి అలా ఎంతకాలం అయినా చుస్తుండిపోయే అపురూప దృశ్యం అది.. రవిని దగ్గరకు లాక్కొని ఆనందంతో హత్తుకొని ధన్యవాదములు తెలుపుకుంటూ తనకు కృతజ్ఞతలు చెప్తుంది శృతి..
రెప్పపాటు కాలంలో శృతి అలా హత్తుకోగానే రవికి కొన్ని గడియలు కళ్ళు బయర్లు కమ్ముకొని ఇది స్వప్నమా లేక నిజమా అనే గందరగోళానికి లోనౌతాడు... అప్పటివరకు బాగానే వున్న రవి ఒక్కసారిగా మత్తుగా కిందకు వాలుతాడు,, కారణం ఆమె హత్తుకున్న ఆ క్షణాలలో ఆమెనుంచి వెదజల్లిన సుమధుర శోభాయమానపు పరిమళా భరితములు, అంతకన్నా ఆ క్షణంలో లయబద్దంగా కొట్టుకుంటూ వున్న ఆమె హృదయపు గదుల నిశ్శబ్ద సంకేతములు నా చెవిన అలలారించగా ... ఉషోదయపు తోలి కిరణపు వెచ్చని స్పర్శ లాంటి నీ కౌగిలింతకు మంత్రముక్తుడనై వుండగా... ఆమె నులువెచ్చని ఊపిరి శ్వాసతో నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తూ నా హృదయపు లోలోతులలో అలజడులు

రేపసాగింది... రెప్పపాటు కాలం కాస్త నా జీవితాంతం గుర్తుపెట్టుకునే దివ్యగడియలై నా హృదయంలో సుస్థిర స్థానాన్ని కలిగి వున్నాయి.. అని అనుకుంటూ వుండగా ఎక్కడనుంచో శృతి గొంతు వినపడి ఆ దివ్యలోకంలో విహరిస్తున్న నాకు అంతరాయపు సంకేతములా నా చెవినబడి ప్రస్తుతపు ఈ లోకానికి రాలేకనే రాలేక వచ్చిన నేను కళ్ళు తుడుచుకుంటూ తేరుకొని ఏంటి శృతి అని అడుగగా అటు చూడు అని చెప్తుంది శృతి....

అటుపక్కకు తిరగగా ఒక చిన్న పక్షి తన గూడునుంచి కింద పడి కొట్టు మిట్టాడుతూ వుంటుంది.. తన తల్లి ఇంకా గమనించినట్లు లేదు అని అనుకోని ...దాని దగ్గరకు వెళ్లబోతుండగా .. ఓ రంగు రంగుల విహంగం పైనుంచి అమాంతం వచ్చి తన నోటిన ఆ చిన్న పక్షిని కరిపించుకొని పైనున్న తన పొదరిల్లుకు తీసుకువెళ్ళి అక్కడ విడిచిపెట్టింది... అప్పుడు కాని మాకు అర్థం కాలేదు అది దాని తల్లి పక్షి అని... సంతోషంతో అక్కడే కొన్ని గంటలు గడిపి మళ్ళి ఇంటికి తిరుగుముఖం పట్టాము... అప్పటికే సమయం నాలుగు గంటలు కావస్తుంది.. మనం చాలా వేగంగా వెళ్ళాలి శృతి.. సమయం చాలా తక్కువ వుంది అని రవి అంటాడు.. సరే పద పద అంటూ ఇద్దరూ ఆ చిత్తడి అడవిలో వేగంగా కదలసాగారు...

కొంచం దూరం వచ్చాక వెనక మా మార్గమధ్యమున యేవో కొన్ని అడుగుల శబ్దం గ్రహిస్తాడు రవి.. ఆగు శృతి అని .. అంటూ వెంటనే ఒక పెద్ద బండరాయి వెనకాలకు తీసుకువెళ్తాడు శృతిని .. శృతి మాట్లాడుబోతుండగా తన నోరుని రవి చేతులతో కప్పివుంచుతూ తన వెనకనుంచి తన చెవులకు దగ్గరగా వచ్చి యేవో అడుగుల శబ్దం వినిపిస్తున్నాయి మనం చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి నువ్వు అస్సలు శబ్దం చెయ్యకు అని చెప్తాడు... సరే అని మెల్లగా జవాబు ఇస్తుంది శృతి... కొన్ని క్షణాల వ్యవధిలోనే శబ్దం చాలా ఎక్కువైపోయింది.. కాకపోతే అవి మనుషుల అడుగుల శబ్దం గా లేవు.. ఏదో జంతువుల గుంపు చాలా వేగంగా పరుగెడుతున్నట్లు రవి గ్రహిస్తాడు.. ఆ విషయాన్ని శృతికి చెప్పగానే అయ్యబాబోయ్ ఇరుక్కుపోయామా రవి మనం అని భయంతో చెప్పగా లేదు లేదు నువ్వు అప్పుడే ఒక నిర్ణయానికి రాకు.. ఇది విశాలమైన, దట్టమైన చిట్టడివి.. ఇక్కడ ఎన్నో మృగాలు సంచరిస్తూ వుండటం ఆనవాయితి అయినప్పటికీ మనం చాలా జాగ్రతగా వుండాలి.. ప్రతీ కదలికను మనం కళ్ళతో కన్నా మనోనేత్రంతో చూస్తూ ముందుకు వెళ్ళడమే మనముందు వున్న ప్రస్తుత ఏకైక దారి అని చెప్తాడు రవి..

ఇంతకీ ఆ వస్తున్న మృగాల గుంపు ఏంటో చెప్పగలవా రవి అని శృతి అనగానే.. అది చెప్పడం అసాధ్యం శృతి అని అంటాడు... రాను రాను ఆ శబ్దం మరింత దగ్గర పడుతూ ఒక్కసారిగా మొత్తం నిశబ్ధం నెలకొంది... రవికి ఏమీ అర్ధం కాక అయోమయ స్థితిలో పడిపోతాడు... శృతి మాత్రం మనం ఇక్కడే మరికాసేపు కదలకుండా ఉందాం రవి అని అంటుంది...

కొన్ని నిమిషాల అనంతరం రవి ఆ చాటునుండి బయటకు వెళ్లాలని నిశ్చయించుకొని శృతి ని మాత్రం అక్కడే ఉండమని చెప్పి తను మెల్లిగా లేవ యత్నించగా .....వెనుకనుంచి మెల్లిగా గుర్రు గుర్రు మని శబ్దం వినిపిస్తుంది ... రవి, శృతి లు ఇద్దరూ ఆ శబ్దం వస్తున్న ప్రక్కకు తిరుగగా అక్కడ కొన్ని నల్లరంగు తోడేళ్ళు మీదకు దూకుటకు సిద్ధముగా ఉంటున్న దృశ్యాన్ని గమనిస్తారు... అంతే ఒక్క క్షణం వాళ్ళ గుండె ఆగిపోయేంత పని అవుతుంది.... క్షణం కూడా అక్కడ ఆలస్యం చెయ్యకుండా ఇద్దరూ పరుగులు తీయసాగారు...

ఆ తోడేళ్ళ గుంపు రవిని, శృతిని చాలాదూరం దాకా వెంబడించింది... రవి, శృతి లు ఎటు పడితే అటు పరుగులు తీస్తూ చివరికి ఒక ప్రదేశానికి వచ్చి ఆగుతారు అప్పటికే చీకటి కమ్ముకుంది... ఇద్దరూ బాగా అలసిపోయారు... దప్పికలతో, ఆకలితో, భయంతో, తగిలిన దెబ్బల బాదతో సతమతమౌతూ వుండగా.. రవి నీకు దారి తెలుసా అని శృతి అడుగుతుంది... లేదు ఏ దిక్కుకు వెళ్ళాలో కూడా తెలియట్లేదు... ఏమి అర్ధం కావట్లేదు.. బహుశా ఈ రాత్రంతా మనం ఇలానే గడపాలేమో అని రవి అనగా.. ఇరుక్కుపోయాం కదా రవి. అక్కడ ఇంట్లో వాళ్ళు యెంత కంగారు పడుతుంటారో నాకు చాలా భయంగా వుంది.. తాతయ్య చంపేస్తాడు మనల్ని ..... ఎలా అయినా ఇంటికి వెళ్లిపోదాం రవి ... పద ఇప్పుడే బయలుదేరి .... దారి కనుక్కొని వెళ్దాం. అని శృతి అంటుంది.. ఏంటి వెళ్ళేది... ఇది ఏమి బైపాస్ కాదు అక్కడ ఇటు తిరుగు, ఇక్కడ అటువెల్లు అని మార్గమధ్యలో రాసి పెట్టడానికి... దట్టమైన చిట్టడవి... పగలు తప్పిపోతేనే దారి కనుక్కొని ఇంటికి చేరడానికి ఎంతో సమయం పడుతుంది.. అలాంటిది ఇంత చీకట్లో అసాధ్యం.. నేను చెప్పినట్లు విను... మనం కదలకుండా మంచి స్థావరం చూసుకొని ఒకదగ్గర వుండటం శ్రేయస్కరం..... లేకుంటే క్రూర మృగాలు సంచరిస్తుంటాయి... మన ప్రాణాలకే ముప్పు.. నేను చెప్పాల్సింది చెప్పాను.. తరువాత నీ ఇష్టం పోదాం అంటే పద నేను దేనికైనా సిద్ధం అని తెగేసి చెప్పేస్తాడు రవి... సరే మరి తాతయ్య కు ఏం చెప్తావ్... అనగానే అరె ముందు మనం బతికి వుండాలి కదా.. అవన్నీ తరువాత చూద్దాం పద పద మంచి స్థావరం వెతకాలి అంటూ శృతి చెయ్యిని గట్టిగా పట్టుకొని ముందుకు కదలసాగాడు రవి..

కొన్ని నిమిషాల తరువాత దూరంగా చెట్ల మధ్యలో ఏదో సన్నని వెలుగు కనపడుతున్నట్లుగా రవి గుర్తిస్తాడు... శృతి అదిగో అక్కడ చూడు ఏదో వెలుగు కనిపిస్తుంది.. కాని ఇది మంచి సంకేతం కాదు.. అక్కడ ఎవరన్నా వుంటే..? ఆ వుండేవాళ్ళు అడవి దొంగలు అయివుంటే..? మనల్ని, ముఖ్యంగా నిన్ను ఏమన్నా చేస్తే...? మనం చాలా జాగ్రత్తగా వుండాలి అన్నిటికీ సిద్దంగా వుండాలి.. వాళ్ళు కనుక మంచి వాళ్ళు అయితే ఇబ్బంది లేదు.. ఇలా చాలా ఆలోచనలు ఇద్దరూ మాట్లాడుకొని మొత్తానికి అక్కడకు వెళ్లాలని నిశ్చయించుకుంటారు...

చిన్నగా అడుగులో అడుగు వేసుకుంటూ ముందు రవి వెళ్తుండగా .. వెనుక రవి భుజాలను తన చేతులతో గట్టిగా పట్టుకొని శృతి కూడా రవి అడుగులో అడుగులు వేస్తూ ముందుకు కదల సాగింది... ఎదురుగా వెళ్ళకుండా ఇద్దరూ అటు ప్రక్కగా వెళ్తున్నారు.. కొంచం ముందుకు వెళ్ళగానే ఒక చిన్న పూరి వసారా, ఆ వసారా ముందు మంట వెలుగుతున్నట్లు గమనిస్తారు... శృతికి అంత చలి లో కూడా చమటలు పడుతున్నాయి... రవి పరిస్థితి కూడా అలానే వుంది.. చిట పట చిటపట మంటూ ఆ వెలిగే మంటలో కాలిపోతున్న కట్టెలు శబ్దం కూడా ఇద్దరినీ ఉలిక్కిపడే లా చేస్తుంది.. రవి మొహం కి అంటిన చమటను తుడుచుకుంటూ ఎందుకైనా మంచిది అని అనుకోని ..... శృతి నువ్వు వెళ్లి ఆ చెట్టు చాటు దాక్కో అని ఒక చెట్టు దగ్గరకు పంపి ఏదన్నా సమస్య వస్తే నువ్వు వెంటనే ఇక్కడ ఉండకుండా వెళ్ళిపో అని చెప్పి .... ఆత్మరక్షణగా ఒక పదునైన రాయిని తనకు ఇచ్చి .... రవి మాత్రం ఆ పూరి వసారా దగ్గరకు కదల సాగాడు... హటాత్తుగా వెళ్ళడం మంచిది కాదనుకొని ఇతను కూడా ఒక చెట్టు ప్రక్క నక్కి ఒక పెద్ద రాయితో ఆ వసారా లోపల విసురుతాడు..

ఏం జరుగుతుందా అని శృతి భయం భయం గా తన రెండు చేతులూ గట్టిగా ముడుచుకొని కూర్చుంది... కొంచం సమయం గడిచిన తరువాత కూడా అక్కడ నుండి ఎలాంటి ప్రతిచర్య లేకపోవడంతో రవి మళ్ళి మరోరాయి విసిరే ప్రయత్నం చేసాడు.. తరువాత కూడా ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో రవి కొంచం ధైర్యం తెచ్చుకొని ముందుకు వెళ్ళాడు... మొత్తానికి ఆ వసారా లోపలి వెళ్ళాడు.. కొన్ని నిమిషముల వ్యవధి అయిననూ రవి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో శృతి లో ఆందోళనలు మొదలయ్యాయి... ఏం చెయ్యాలిరా భగవంతుడా... అని అనుకుంటూ వున్న సమయంలో రవి బయటకు వచ్చి శృతి శృతి అంటూ పిలుస్తూ వస్తాడు... అది చూసిన శృతి పరుగెత్తుకుంటూ వెళ్లి ఏంటి రవి అని అడుగగా... రా నీకు ఒకటి చూపిస్తాను అని శృతి చెయ్యి

పట్టుకొని లోపలికి తీసుకెళతాడు... లోపల ఎవ్వరూ లేరు వెచ్చగా ఉండేందుకు చక్కగా గడ్డి వేసివున్నారు... అది చూసిన శృతి కి అప్పుడు ఊపిరి ఆడింది.. హమ్మయ్య రవి మనం ఈ రాత్రికి ఇక్కడ విశ్రాంతి తీసుకోవచ్చు అన్నమాట అని అంటూ మళ్ళీ కొంచం సందేహంగా రవి ఈ మంట కొన్ని గంటల క్రితమే వేసినట్లు వుంది ఒకవేళ వాళ్ళు మళ్ళీ వస్తే ఎలా ? అని శృతి అనగానే.. లేదు నేను ఇందాక ఎందుకు చాలా సేపటికి బయటకు వచ్చానో తెలుసా ?? అని రవి అనగానే.. ఎందుకు ? అని శృతి ప్రశ్నిస్తుంది...

చెప్తా వుండు అంటూ అక్కడ పరిచివున్న గడ్డిని పక్కకు తొలగించి చూడగా ఒక చెక్కతో తయారుచేసిన తలుపు నేల అడుగుభాగంలో కనిపించింది.. ఏంటి రవి ఇది.. తలుపు గుమ్మానికి పెట్టకుండా ఇక్కడ పెట్టారు అని శృతి ఆశ్చర్యంతో అడుగగా.. ఇది తలుపే కాని నేల మాళిగ తలుపు.. అంటే ఏంటి అనగా.. సొరంగం వుంది కింద అని చెప్తాడు రవి... అవునా సొరంగమా ఇక్కడెందుకు వుంది.. అయినా ఇక్కడ ఎందుకు ఎవరు చేసారు ?? దీనివల్ల ఉపయోగం ఏంటి ? ఇలా ప్రశ్నల వర్షం కురిపించగా... ఏమో నాకూ తెలియదు కాని కనుక్కోవాలి... అడవి మధ్యలో ఇలా సొరంగం చాలా చిత్రముగా వుంది.. ఏదో జరుగుతోంది ఇక్కడ ఇందాకేమో నల్లని తోడేళ్ళ గుంపు రావడం... ఇక్కడేమో ఇలా మంట వెలుగుతూ దర్శనమివ్వడం ఇదంతా ఆలోచించాల్సిన విషయం. అని శృతికి చెప్పగా.. అయితే మనం ఇంకా ఆపదలో వున్నామా ? అని మళ్ళీ ప్రశ్న వేస్తుంది శృతి..

ఇవన్నీ ఆలోచించకుండా బజ్జో నేను మేల్కొని వుంటాను అని చెప్తాడు రవి... సరే అని ఆ నూగు గడ్డిలో ఒకపక్కగా రవి వైపు తిరిగి తలకింద చేతులు పెట్టుకొని రవిని అలా చూస్తూ ఆలోచనలోకి వెళ్తుంది...

ఆరోజు ఉదయం నుంచి రవి తో వున్న తన అనుభవాలు, అనుభూతులు, జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ రవిని అలానే చూస్తూ వుంది... మనసులో రవి గురించి ఆలోచనలు రావడం మొదలు పెట్టాయి.. తను యెంత బాగా తనని ఉదయం నుంచి చూసుకున్నాడో, ఎవ్వరూ లేని దుర్భేధ్యమైన ఈ దట్టని అడవిలో నన్ను కనీసం తాకాలనే ఆలోచన కూడా రాకుండా పసిపిల్ల లా నన్ను లాలించి, పాలించి, భరించి కనురెప్పవలె చూసుకున్నాడు.. నా కష్టాన్ని, సమస్యని పంచుకున్నాడు.. ఒదార్పుని అందించాడు... తోడేళ్ళ గుంపునుంచి నా చెయ్యి పట్టుకొని కాపాడాడు.. ఇందాక ప్రమాదం అని తెలిసినా నన్ను పక్కన పెట్టి తనే వెళ్ళడానికి సిద్దమయ్యాడు.. కొంచం చనువు దొరికితే చాలు

అల్లుకుపోయే ఈ రోజుల్లో ఈ రాత్రివేళ తను నాకు దూరంగా వుంటూనే నాకు కాపలా కాస్తున్నాడు... నిజంగా రవి లాంటి వాడు ప్రపంచంలో జల్లెడ వేసి గాలించినా దొరకదు.. తను ఎప్పుడైతే నా చెయ్యిపట్టుకోని నన్ను కాపాడాడో అప్పుడే నా మనసు వాడిదై పోయి వాడికోసం తపించ సాగింది... అని అనుకుంటూ వోర చూపుతో రవిని అలానే కన్ను ఆర్పకుండా చూస్తూ ఉండిపోయింది...

శృతి ఏం చేస్తుందా అని తనవైపు రవి చూడగా.. టక్కుమని కళ్ళు మూసి ఆ కనురెప్ప సన్నని ఖాళీ లోనించి తొంగి తొంగి చూస్తూ రవి ఏం చేస్తాడో అని చూడసాగింది.. రవి మాత్రం ఇవన్నీ గమనించకుండా తన పెదవులకు, ముక్కుకు మధ్యవున్న చిన్న పుట్టు మచ్చను అలానే కన్ను ఆర్పకుండా చూస్తూ ఉంటాడు రవి... శృతి ఆ విషయం గమనించి మనసులో నవ్వుకుంటూ వుంటుంది... తరువాత రవి కల్లు కొంచం కిందకు వెళ్లి తన మెడ మీదకు వచ్చి వాలాయి.. అది గమనించిన శృతి సిగ్గుతో.. తలను చిన్నగా కిందకు వంచుకుంటూ వుండగా.. రవి తేరుకొని మళ్ళీ మామూలు స్థితికి చేరుకుంటాడు... శృతి మాత్రం రవి లోని ఆంతర్యాన్ని పసిగట్టి వీడికి కూడా నాలోని భావాలు కలిగి వున్నాయని అనుకోని చూద్దాం బయటపడతాడేమో అనుకుంటూ మెల్లిగా కళ్ళు మూసుకుంటుంది... బాగా అలసిపోయినందువల్ల అలానే మెల్లిగా నిద్రలోకి జారుకుంది...

రవి మాత్రం అందంగా నిద్రపోతూ ఉన్న శృతినే చూస్తూ ఉండిపోతాడు... కొన్ని గంటల అనంతరం తోడేలు అరుస్తున్నట్లు గా గ్రహిస్తాడు... దాని అరుపు భయంగొలిపే విధంగా వుంది.. బయటకు చిన్నగా తలపెట్టి చూడగా చాలా దూరంలో ఒక నల్లని తోడేలు ఒక పెద్ద బండ రాయి మీదకు ఎక్కి ఆకాశానికి ఒళ్ళు విరుచుకొని నిలబడి తల పైకి ఎత్తి ఈ అడవికి నేనే అంతా అంటూ భయంకరంగా అరుస్తూ వుండగా.. ఆ సన్నివేశం చూస్తున్న రవికి తనకు తెలియకుండానే భయం అనే ఒక భావన తనని ఆవరించింది... ఆ చంద్రుని వెలుగులో కనిపించి కనిపించని కాంతిలో అలా ఆ తోడేలు అరుపులు రవిని భయంతో కృంగదీస్తున్నాయి ... అదే సమయంలో ఒక మనిషి పట్టరాని బాధతో పెద్దగా కేక వేసినట్లుగా వింటాడు రవి.. ఆ స్వర శబ్దానికి శృతి కూడా ఉలిక్కిపడి లేస్తుంది... ఇద్దరికీ ఎన్నో ఆలోచనలు.. ఏంటి ఈ సమయంలో మనిషి స్వరమా.. ఎవరిదై వుంటుంది... నిజంగానే అది మనిషి స్వరమేనా.. మనమే పొరబడుతున్నామా ? ఇలాంటి ఆలోచనలతో వుండగా ఎవరో వేగంగా మనిషి అడుగులతో పరుగెడుతున్నట్లు శబ్దాన్ని గ్రహిస్తారు.. వెంటనే రవి లేచి శృతి నువ్వు ఇక్కడే వుండు నేను వెళ్లి చూసివస్తాను అని చెప్పగా ... రవి నాకు భయంగా వుంది.. తొందరగా వస్తావ్ కదూ... అంటుంది శృతి.. వచ్చేస్తాను నువ్వు ధైర్యంగా వుండు నేను ఎక్కువదూరం వెళ్ళకుండా వచ్చేస్తానులే అని చెప్పి

ఆ పూరి వసారా గుమ్మం దగ్గర వెలుగుతూ వున్న లాంతరును పట్టుకొని రవి మెల్లిగా అటు, ఇటూ చూస్తూ కదలసాగాడు...

శృతి మాత్రం లోపలనే గట్టిగా ముడుచుకొని భయంతో కూర్చొని వుంది... కొన్ని నిమిషాల అనంతరం లోపల విన్న నేలమాళిగ నుంచి ఎవరో వస్తున్నట్లు అడుగుల శబ్దం వుంటుంది శృతి... కొంత సమయంలోనే ఆ అడుగులు శబ్దం తను కూర్చుని వున్న కిందనుంచి వస్తున్నట్లు అనిపిస్తుంది.. కిందనున్న నేలమాళిగ తలుపును ఎవరో తెరవడానికి ప్రయత్నిస్తున్నట్లు గా లోపలనుంచి ధబ .. ధభా మని కొడతారు.. అంతే శృతికి గుండె జారిపోతుంది...

ఇక అక్కడ ఒక్క క్షణం కూడా వుండబోకూడదు అనుకోని బయటకి పరుగులు తీస్తుంది... రవి.. రవి అంటూ అరుస్తూ పరుగులు పెట్టగా... ఒక్క క్షణం ఆగి ఆలోచించ సాగింది... నా కలలో కనిపించిన దృశ్యం కళ్ళముందు కదులుతున్నట్లుగా గ్రహిస్తుంది... దూరంగా రవి లాంతరు పట్టుకొని వెళ్తున్నాడు.. నా వెనక నన్ను ఎవరో పట్టుకోవడానికి వస్తున్నారు.. చుట్టూరా ఖటిక చీకటి ఆవరించిన దట్టమైన, దుర్భేధ్యమైన అడవి మధ్యభాగమున నేను వున్నాను... నేను రవిని అందుకోవడానికి వెళ్ళాలనుకుంటూ వున్నాను... అంటే రవినే అన్నమాట ఆ లాంతరు పట్టుకున్న వ్యక్తి.. తనే నాకు మార్గదర్శి అయ్యో ఇది గ్రహించలేదే నేను... ముందే తెలిసివుంటే వెళ్లనిచ్చే దాన్ని కాను అని అనుకోని... మళ్ళీ ఆలోచించ సాగింది... నేను రవి వెనుక పరుగెడుతూ వున్న సమయంలో నే కదా ఒక రాయికి తగిలి నేను పడిపోయేది.. అందువల్ల జాగ్రత్తగా వెళ్ళాలి అనుకుంటూ రవి వెనక పరుగులు తీస్తుంది... కలలో కనిపించినట్లుగా రవి అస్సలు కనపడకుండా కేవలం లాంతరు ఆ లాంతరుని పట్టుకున్న దృఢమైన చెయ్యి కనిపిస్తుంది... మధ్య మధ్యలో ఎన్నో పదునైన రాళ్ళు, రప్పలు, చెట్లు, చేమలు అన్నిటినీ జాగ్రత్తగా దాటుకుంటూ రవి పట్టుకున్న లాంతరు కాంతి మీద దృష్టి కేంద్రీకరించి పరుగెడుతూ వుంది శృతి....

అలా పరిగెత్తి, పరిగెత్తి చివరికి రవికి కొంచం దూరంలో రవి అని పెద్దగా అరిచి సొమ్మసిల్లి పడిపోతుంది.. ఆ పిలుపు వినిన రవి పరిగెత్తుకుంటూ వచ్చి శృతిని అమాంతం తన వడిలోకి తీసుకుంటాడు... శృతి కళ్ళు తెరవగానే ఎదురుగా కుటుంబసభ్యులు అందరూ ఆశ్చర్యంగా చూస్తూ వుంటారు... హమ్మయ్య ఇంటికి వచ్చేశానా అని అనుకుంటూ వుండగా.. అక్కడ వాళ్ళలో రవి కనిపించలేదు.. రవి ఏడి అని హైరాణా పడుతూ లేవబోతుండగా రవి నిద్రపోతున్నాడు...రాత్రి ఆ

వేళప్పుడు తను నిన్ను ఎత్తుకొని తీసుకొచ్చాడు... తను బాగా అలసిపోయి పడిపోయాడు అప్పుడు పడుకోవడమే ఇప్పటిదాకా లేవలేదు... నువ్వు కాసేపు విశ్రాంతి తీసుకో.. ఏమన్నా తినేసి అందరం మీ ప్రయాణాల విషయాలను మాట్లాడుకుందాం.. ఈ లోపల రవి కూడా లేస్తాడు అని చెప్తుంది మంజుల...

తన మనసులో ఎన్నో ఆలోచనలు గిర్రున ఒకదానివెంట మరొకటి తిరుగాడుతూ వున్నాయి... వాటన్నిటికీ సమాధానాలు తెలియాలంటే రవి ముందు లేవాలి అనుకోని కాసేపు విశ్రాంతి తీసుకొని లేవలేక లేవలేక లేచి కొంచం తయారయ్యి... ఆరుబయట కూర్చుంది... అందరూ వచ్చి పక్కన కూర్చొని ఇప్పుడు చెప్పు మనవరాలా మీ ప్రయాణం ఎలా సాగింది... అని గజేంద్రరావు భూపతి గారు ప్రశ్నిస్తారు.. ఇక్కడనుంచి బయలేదేరింది మొదలు అన్నీ ఒక్కొక్కటిగా చెప్తూ చివరికి తను స్పృహకోల్పోయే దాకా చెప్పింది... ఆ తరువాత నాకు ఏం జరిగిందో గుర్తు లేదు ఇక రవి లేచాకా తనే చెప్పాలి అని శృతి అంటుంది.. మనవరాలా నువ్వు పడిపోయిన తరువాత ఏం జరిగిందో నన్ను చెప్పమంటావా ?? అని గజేంద్రరావు భూపతి అంటాడు.. మీకెలా తెలుసు తాతయ్యా అనగానే ..... అదేంటి నన్ను చూసే కదా నువ్వు అరుస్తూ పరుగులు తీసావ్ అని అనగానే .... శృతి కొన్ని నిమిషాలు నిస్తేజంగా అలానే వుండిపోయి ఉండగా.. అదే మనవరాల నేల మాళిగ లోనుంచి చప్పుడు చేస్తూ తలుపు తీయాలని ప్రయత్నించింది నేనే అని చెప్పాడు గజేంద్రరావు భూపతి...

శృతి కి ఏమి అర్ధం కాక .. తికమక పడుతూ కొంచం తడబడుతూ, ఆయాసపడుతూ స్పష్టంగా పలకలేక నత్తిగా కొన్ని పలుకులు పలుకుతూ మీరు అక్కడ అక్కడ.. ఏ ఏ.. ఎందుకు వున్నారు... అయి అయి నా మీకు ఆ చోటు ఎ ఎలా తెలుసు మేము అక్కడ ఉ వున్నా మని ఎలా తెలుసు అని అడుగగా.. మీకు ఆ చోటు కొత్త మనవరాల నాకు ఆ చోటు పరిచయమే.. అన్నీ వివరంగా చెప్తాను విను అని ఇలా మొదలుపెట్టారు గజేంద్రరావు భూపతి...

ఈ ఊరికి నేను వచ్చిన కొత్తల్లో అక్కడ వున్న అడవిలో చాలా ఆక్రమణలు జరిగేవి.. పోలీసులు కూడా అటుపక్కకు వెళ్ళాలంటే భయపడే వారు .... కారణం ఒక దొంగల ముటా అక్కడ కొన్ని అక్రమమైన పనులు జరుపుచూ వారికి అడ్డం వచ్చిన వారిని ఆచూకి తెలియకుండా చెయ్యడం ఇలాంటి పనులు చేస్తూ వుండేవారు... కాని ఎవ్వరికీ అంతుపట్టనిది ఒకే ఒక్క విషయం...వాళ్ళు రవాణా ఎలా సాగిస్తున్నారు అనే విషయం.. దాన్ని నేను కనిపెట్టాలనుకున్నాను ... ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపేవాడిని... ఒంటరిగానే రాత్రి పూట నా దగ్గర వున్న Double Barrel Gun ని తీసుకొని

వెళ్ళేవాడిని.. నాకున్న కొంచం సామర్థ్యం తో అడవి మొత్తం గాలించగా మధ్య అడవిలో ఒక చిన్న పూరి గుడిసె కనిపించింది... అక్కడ మంట వేసుకొని దాదాపుగా 10 మంది చుట్టూరా కూర్చుని జింక మాంసాన్ని భుజిస్తూ మందు తాగుతూ వున్నారు.. వాళ్ళకు కనపడకుండా నేను వారి సమీపానికి వెళ్లాను.. అప్పుడు నాకు ఒక విషయం తెలిసింది.. లోపలనుంచి నేల మాలిగ వున్నట్లు, సరుకు మొత్తాన్ని ఆ కింద వున్న నేల మాలిగనుంచి టౌన్ కి చేర్చారని రేపు అందరూ టౌన్ కి వెళ్లి అక్కడే జల్సాలు చేసి ఎవరికి రావలసిన వాటా వారు పంచుకొని మళ్ళీ ప్రక్క రోజు ఇక్కడకు వచ్చేయాలి అని మాట్లాడుకుంటుండగా నేను విన్నాను.. ఇక అక్కడనుంచి చప్పుడు చెయ్యకుండా వెళ్లి ప్రక్కరోజు ఉదయాన్నే నాకు వున్న పలుకుబడిని వుపయోగించి కొంతమంది పోలీసు బృందాన్ని నా వెంట తీసుకొని అక్కడకు వెళ్లి ఆ నేలమాలిగలో ప్రవేశించగా... చిత్రంగా అనిపించింది...
అక్కడ మూడు దారులు వున్నాయి.. ఒకటి నేరుగా టౌన్ దాకా వుంది.. మరొకటి అడవికి రెండో వైపు తీసుకెళ్లేల ఏర్పాటు చేసి వున్నారు.. ఇక మూడోది మనం ఇప్పుడు ఉంటున్న ఇంటికి కొన్ని గజాల దూరంలో వుంది అని కనుగొన్నాం.. మూడు దారులు లోపల నేల మాళిగలో అద్భుతంగా సృష్టించారు... విశాలమైన దారులు వున్నాయి... వాళ్ళకు ఎదురు తిరిగిన వాళ్ళను ఆ సొరంగం లో నుంచి తీసుకెళ్ళి చంపేసి రెండవ దారి అయిన అడవికి మరోవైపు పాతిపెట్టేవారు.. ఇక మొదటి దారి వాళ్ళ సరుకు రవాణాకు వినియోగించేవారు... మూడోది శత్రువులు హటాత్తుగా దాడి చేసినప్పుడు పారిపోవడానికి వీలుగా ఉపయోగించారు .. ఎందుకంటె మనం వున్న ప్రదేశం ఊరికి చాలా దూరంగా విసిరి వేయబడ్డట్లు వుంటుంది ఇక్కడ జన సంచారం లేదు అందుకనే వారు దాన్ని ఎంచుకున్నారు.. అద్బుత రూపకల్పనతో తయారుచేసిన నేలమాళిగ అది..

ఇలా మేము వాళ్ళను కనిపెట్టి పట్టుకొని కోర్ట్ లో వాళ్ళను హాజరుపరిచి వాళ్ళకు శిక్ష పడేలా చేసాను.. అప్పటినుంచి అడవిలో దుర్మార్గపు పనులు జరగడం లేదు.. అప్పుడప్పుడు రాత్రి వేళలో నేను ఆ నేల మాలిగ గుండా వెళ్లి అక్కడ కాసేపు కూర్చుని వస్తుంటాను.. లోపలనుంచి వెళ్తే 10 నిమిషాల వ్యవధిలో అడవి మధ్య భాగాన్ని చేరుకోవచ్చు... చాలా అందమైన ప్రదేశం...

ఇక మీరు అక్కడకు వస్తారని ఆపదలో చిక్కుకుంటారని నాకు ముందుగానే ఒక దృశ్యం కనిపించింది.. వెంటనే నేను ఆ నేల మాలిగనుంచి అక్కడకు చేరుకున్నాను... అప్పటికి మీరు ఇంకా రాలేదు... మంట వేసి లాంతరు తగిలించాను.. మీరు దీన్ని చూసి ఇక్కడ ఆగుతారు అని అనుకున్నాను ... ఈ లోపల ఎవరో మనిషి అడుగులు వినిపించగా ఎవరో ఏంటో తెలుసుకొని అటుపక్కగా వెళ్లి చాలా సేపు

వెతకగా ఆ మనిషిని నేను కనిపెట్టే లోపు ఒక తోడేళ్ళ గుంపు తనమీద దాడి చేసి అప్పటికే చంపేసింది.. ఆ అరుపు వినే రవి అక్కడకు లాంతరు పట్టుకొని వెళ్ళాడు.. మిమ్మల్ని కాపాడే ప్రయత్నం కోసం నేను నేల మాళిగలో నుంచి రావడానికి ప్రయత్నిస్తే అక్కడ తలుపు తెరవనీయకుండా రవి గొల్లానికి కర్ర ముక్క అడ్డుగా పెట్టాడు... అందువల్ల నా Double Barrel Gun ని తీసుకొని తలుపును ధభా ధభా అని భాదల్సి వచ్చింది.. నేను కేకలు వేసే లోపల నువ్వేమో వాడికోసం పరుగులు తీస్తూ వెళ్ళావ్.. అదృష్టవశాత్తు ఆ తోడేళ్ళ గుంపు మిమ్మల్ని చూసిననూ ఏమీ హాని చెయ్యలేదు. కారణం అప్పుడే అక్కడ ఒక మనిషిని వేటాడాయి కదా.. అందువల్ల మీరు బతికిపోయారు..

ఇక రవికి జరిగినదంతా చెప్పి ఆ నేల మాళిగలో నుంచి మీ ఇద్దరినీ తీసుకొచ్చాను.. పాపం వాడికి ఓపిక లేకపోయినా నిన్ను ఎత్తుకోనే తీసుకొచ్చాడు... అని గజేంద్రరావు భూపతి వివరిస్తూ .. శృతి వైపు చూసి చిన్నగా ఒక నవ్వు నవ్వుతూ ముగిస్తాడు...

యెంత సేపు అయిననూ రవి లేవకపోవడంతో శృతి ఆరుబయట నుంచి మెల్లగా రవి దగ్గరకు వెళ్తుంది.. పాపం యెంత అమాయకంగా బజ్జున్నాడో అనుకుంటూ తన చేతిని తాకాలని దగ్గరగా తన చేతిని పెడుతుంది.. మళ్ళీ కొంచం భయంతో సంకోచిస్తూ వెనక్కి పెట్టాలని ప్రయత్నించిననూ తన చెయ్యి సహకరించక రవి చెయ్యిని అందుకుంటుంది.... రవి చేతి మీద కొన్ని గీతలు, గాట్లు చూస్తుంది.. అయ్యో వీడికి నొప్పి కూడా లేదే అనుకుంటూ ఇంట్లో వున్న చల్లని వెన్నను తెచ్చి రవి చెయ్యికి సుకుమారంగా రాస్తూ వుండగా ఆ స్పర్శకు రవి కదలగా వెంటనే అక్కడనుంచి లేచి పరుగెడుతుంది... ఆ సమయంలో తన కాలికి వున్న పట్టీల ఘల్లు ఘల్లుమని మోగే శబ్దానికి రవి మదిలో అలజడులు మెదిలి చిన్నగా లేస్తాడు..లేచిన వెంటనే చుట్టూరా శృతికోసం తన కళ్ళు వెతకటం మొదలు పెడతాయి. శృతి మాత్రం ఒక దగ్గర దాక్కొని తొంగి తొంగి చూడగా.. ఆ విషయాన్ని రవి చూస్తాడు... ఇక అక్కడనుంచి ఆగకుండా వెనక వున్న పెరట్లోకి వెళ్ళిపోతుంది.. రవి కూడా వెనకనే వెళ్తాడు..

వెనక్కి తిరిగి నిల్చుకొని వున్న శృతి దగ్గరకు రవి వెళ్లి తనను అలానే చూస్తూ వుండగా థాంక్స్ రవి అని అంటుంది శృతి.. థాంక్స్ అవసరమా మనకు అని అంటాడు రవి.. అవసరం లేదు కాని చెప్పాలి అంటుంది శృతి.. వెనకకు తిరిగివున్న శృతి దగ్గరగా రవి వెళ్ళగానే శృతి గుండె వేగంగా కొట్టుకోవడం

మొదలైంది... తన శ్వాస ఎక్కువగా తీసుకోవాల్సి వస్తుంది.. చేతి వేళ్ళు గట్టిగా వంచుతూ కంగారు పడుతుండగా రవి తన మెడకు దగ్గరగా వచ్చి చెవిలో నీకు ఒకటి చెప్పాలని నిన్ను చూసినది మొదలు అనుకుంటూ వున్నాను... కాని ఈరోజు కొంచం ధైర్యం గా వుంది అని చెప్పగానే ఏం చెప్తాడా అని ఆశగా.. ఆతురతగా... తడిఆరిన తన పెదవులను తడి చేసుకుంటూ వేచి వుండగా రవి ఇంకాస్త దగ్గరగా వచ్చి తన చెవికి పెదవులను తగిలించి నువ్వు చాలా అందగత్తెవు .. నిన్ను మొదట చూడగానే నాలో తెలియని స్పందన కలిగింది... ఇప్పటివరకు అలాంటి ఒక అనుభూతి నాలో కలగలేదు.. అని చెప్పగా శృతి కూడా ఏదో చెప్పబోతుండగా.. అన్నయ్యా అంటూ రమ్య వస్తుంది.. ఎవరికి వారు దూరం జరిగిపోయి ఏమీ తెలియనట్లు ఉండగా.. అన్నయ్యా మీ ఇద్దరినీ తాతయ్య పిలుస్తున్నాడు రండి అని చెప్పి వెళ్ళిపోతుండగా.. ఏ పానకంలో పుడక అని శృతి రమ్యను పిలుస్తుంది.. రమ్య కోపంగా నా పేరు అదికాదు అని చెప్పి వెళ్ళబోతుండగా ఇక నేను నిన్ను అలానే పిలుస్తాను పోవే అని ఆటపట్టిస్తుండగా రవికి అర్ధమయ్యి చిన్నగా నవ్వుకుంటూ వుండగా శృతి రవి ని చూసి చిన్నగా సమాధానంగా నవ్వుతుంది...

ఇద్దరికీ ప్రేమ అనే అనుభూతి తెలియకుండానే ఒకరంటే మరొకరికి ప్రాణంకన్నా ఇష్టం పెరిగిపోతుంది.. ప్రక్కరోజు రవి శృతిని ఆ నేల మాలిగలోనుంచి ఆ పూరి వసారా దగ్గరకు తీసుకెళ్ళి ఇప్పుడు చెప్పు శృతి నువ్వు ఆ గ్రామానికి వెళ్ళాక కొందరు విచిత్ర మనుషులు వున్నారని చెప్పావ్ కదా ఏంటి వాళ్ళ విషయం చెప్పు నాకు అని పట్టుబట్టగానే సరే చెప్తాను అని ఇలా చెప్పడం ఆరంభించింది...

మా నలుగురి అమ్మాయిలకు ఆ ఊరిలోని పెద్దమనిషి ఇంటి ఎదురుగా గల అతిధి గృహంలో మాకు వసతి కల్పించారు.. మాతో వచ్చిన ఇద్దరు అబ్బాయిలను మాత్రం ఆ పెద్ద మనిషి గారు వాళ్ళ ఇంట్లోనే పెట్టుకున్నారు.. మేము వచ్చిన పని మేము చేసుకుంటూ గ్రామంలో వున్న ప్రతీ పిల్లల్ని ఒకదగ్గర చేర్చి వారి భవిష్యత్తు గురించి ఎన్నో విషయాలు వారికి చెప్తూ వుండగా ఆ మనుషులు అక్కడకు వచ్చి మమ్మల్నే చూస్తూ వుండేవారు మేము మాములుగా చూస్తున్నారు అని అనుకునే వాళ్ళం కాని ఎక్కడకు వెళ్ళినా వారు దూరంగా ఉంటూ అలానే చూసే వారు ఒకరోజు ఎప్పటిలానే మేము తయారయ్యి వెళ్ళబోతూ వుండగా.. ఆ ఊరి పెద్దాయన మా దగ్గరకు వచ్చి అమ్మా మీరు వెంటనే ఈ ఊరి వదిలి వెళ్ళిపోవడం మంచిది.. వారి కంట్లో మీరు పడ్డారని ఊరు ఊరంతా అంటుకుంటూ వుంది.. వాళ్ళు మామూలు వ్యక్తులు కారు.. శవాలతో సంసారం చేసే అతి నీచమైన మనుషులు.. రాత్రి వేళలో ఏవేవో పూజలు లాంటివి చేస్తూ వారి కన్నేసిన ప్రతీ అమ్మాయిని వారి వశం చేసుకొని అందరూ కలిసి

అతి కిరాతకంగా అత్యాచారం చేసి తదుపరి తనని చంపేసి భుజించడం వారి అలవాటు... అందుకే మీరు ఇక్కడ ఉండకండి .. అని చెప్పగానే ఆ నలుగురిలో ఒక అమ్మాయి వాంతులు చేసుకుంటూ భయంతో వణికిపోతుంది.. శృతి కూడా భయంతో వుండగా వారి గ్రూప్ లో ఒక అమ్మాయి ఏంటి అండి ఈ రోజుల్లో ఇలాంటి కథలు అల్లుతున్నారు.. ఒకవేళ మీరు చెప్పినట్లే వాళ్ళు అలా చేసారని అనుకుందాం.. పోలీసులు, చట్టాలు, ముఖ్యంగా మీరంతా ఏం చేస్తున్నట్లు అందరూ కలిసి రాళ్ళతో కొట్టి చంపెయ్యకుండా జాతర చూస్తూ వున్నారా ?? అని ధైర్యం గా సమాధానం ఇవ్వగా ఆ పని కూడా అయింది అమ్మా. ఒక ఆడకూతురుని దారుణంగా ఇలా చేస్తే అందరం కలిసి చావబాది కొనఊపిరితో వున్న వారిని అలానే గుంత త్రవ్వి పూడ్చి పెట్టాము.. ప్రతీ ఒక్కరిని వశం చేసుకొనుటలో వారు నిష్టాతి నిష్టులు పూడ్చిన వారితోనే తెరిపించి ఊరిని అల్లకల్లోలం చేసారు... వారి మాటంటేనే ఇక్కడ ప్రజలకు వణుకు పుడుతుంది.. అప్పటి నుంచి ఒక ఒప్పందానికి అందరం రాజీ పడి బతుకుతున్నాం.. ఏంటి ఆ ఒప్పందం అని ఆ అమ్మాయి అడుగగా.. మా ఊరివాళ్ళ ఎవ్వరి జోలికి వారు రారు అని ఒప్పందం చేసారు.. అంతే కాకుండా పెద్ద పెద్ద నాయకులు వారికి భయపడి వారి చెప్పు చేతల్లో వున్నారు.. సామాన్యులం మేమేం చెయ్యగలం.. అని చెప్తాడు ఆ పెద్దమనిషి... మీరేం పెద్దమనిషి అండి.. మీ ఊరి వారు మాత్రమే బాగుంటే చాలా ఇంకెవ్వరూ బాగుండక్కరలేదా ఛ ఇలాంటి ఊరికా మేము వచ్చింది అని తిట్టుకుంటూ సరే ఇంతకీ వాళ్ళు మొదట ఎలా స్పందిస్తారు చెప్పండి మా జగ్రత్తలో మేము వుంటాం.. అని చెప్పగానే వాళ్ళు మొదట ఒక్కరినే ఎన్నుకుంటారు.. ఆ ఎన్నుకున్న వారిని వశం చేసుకోవడానికి వారికి ఇష్టమైన వస్తువును మాయం చేస్తారు.. ఆ తరువాత రెండు లేదా మూడు రోజులలో అంతా ముగిసిపోతుంది... అని చెప్పగానే అందరూ వారి వారి వస్తువులని సరి చూసుకుంటారు.. హమ్మయ్య ఎవ్వరివి ఏమీ పోలేదు.. అని అనుకోని మంచి నీళ్ళు తాగి ఇంట్లోనే కూర్చుండగా..

ఇందాక ధైర్యంగా మాట్లాడిన అమ్మాయి చెవికి వున్న ఒక కమ్మ కనపడుటలేదు.. ఎలా పోయింది అని ఆలోచిస్తూ వుండగా.. ఎదురుగా వీధి బయట ఒక నల్లని ఆకారం గల అతను ఆ కమ్మను తన చెవికి పెట్టుకొని నవ్వుతూ తల ఊపుతూ వెళ్తాడు.. దీనికి అర్ధం ఏంటి అని ఆ పెద్ద మనిషిని అడుగగా.. ముందు మీరు ఉన్నపళంగా బయలు దేరండి.. అని చాలామంది మనుషుల సహాయంతో హడావిడిగా అందరమూ బయలుదేరి ఇంటికి వచ్చేసాము.. అక్కడనుంచి విదేశాలకు కూడా వచ్చేసాము.. హమ్మయ్య గండం తప్పిపోయింది అనుకుంటూ వున్న సమయంలో నా స్నేహితురాలు ఏదో

ముఖ్యమైన పని వుందని మళ్ళీ ఇండియా కి వచ్చేసింది... కొన్ని రోజుల తరువాత మాకు తెలిసిన విషయం తను అదృశ్యం అయిపోయిందని..

మేము విచారించగా మాకు తెలిసిన విషయం.. ఇక్కడనుంచి బయలుదేరి తను ఇంటికి కూడా వెళ్ళకుండా నేరుగా మేము వచ్చేసిన గ్రామానికే వెళ్లి నట్లు తనని అక్కడ చూసిన కొందరు మాకు తెలియజేసారు.. మేము ఆరోజు ఏడ్చిన ఏడుపులకు కాలేజీ ప్రాంగణం అంతా మారుమ్రోగిపోయి.. విషాదంలో శోక సముద్రంలో మునిగిపోయింది... ఇప్పటికీ ఆ అరుపులు మాకు వినిపిస్తూనే వుంటాయి.. అలా గుండె పగిలేలా ఏడ్చాము మేము.. అని కళ్ళల్లో నీళ్ళు పెట్టుకుంటూ వున్న శృతిని రవి హత్తుకొని ధైర్యం చెప్పగా..... వాళ్ళను ఊరికే వదిలిపెట్టకూడదు అనుకుంటూనే వున్నాను. కాని నేనేం చెయ్యగలను అనగా.. రవి వుండి మీ స్నేహితురాలు చనిపోయింది.. కాని నీకు కలలు రావడానికి ఏంటి సంబంధం అని అడుగగా.. అక్కడకు మేము నలుగురము అమ్మాయిలము వెళ్ళాము.. అందులో ఒకరు చనిపోయారు.. తను చనిపోయిన తరువాత నుంచి నాకు ఒక్కదానికే కాకుండా మిగిలిన ఇద్దరికీ ఒకే లాంటి కల రావడం ఆశ్చర్యం... వాళ్ళు ఇద్దరూ భయపడి వాళ్ళ తల్లితండ్రులతోనే ఇండియా లో వుంటున్నారు.. నేనేమో ఇక్కడ ఒంటరిదాన్ని అయిపోయాను .. ఇది నా పరిస్థితి రవి అని చెప్తుంది.. శృతి..

రవి వెంటనే మీ ముగ్గురి స్నేహితులను కలవాలి అని చెప్తాడు..

వాళ్ళు ఇక్కడకి చాలా దూరంలో వేరే వేరే ప్రాంతాలలో వున్నారు అని చెప్తుంది శృతి.. సరే వారి ఫోన్ నెంబర్ అయినా ఉందా... కనీసం ఫోన్ లో అయినా మాట్లాడాలి..... అని చెప్పగానే శృతి అందరికీ ఫోన్ లు చేసి కనుక్కోవడం మొదలు పెడుతుంది... చివరికి ఇద్దరిలో ఒకరి నెంబర్ దొరుకుతుంది..

వెంటనే ఫోన్ చెయ్యగానే అవతల వైపు ఎవరో ఆడగొంతు ఎవరండి అంటూ అడుగుతుంది.. నేను శృతి ని కల్పన స్నేహితురాలిని ఒక్కసారి తనకు ఇస్తారా మాట్లాడాలి అంటుంది... అమ్మగారు ఇక్కడ లేరండి పెళ్లి అయిపోయి వాళ్ళ అత్తవారింటికి వెళ్ళిపోయారు అనగానే అక్కడ నెంబర్ ఏదైనా తనది ఉందా అని అడుగగా ఒక్క నిమిషం అమ్మా అంటూ వేరే నెంబర్ ఇస్తుంది... హమ్మయ్య అంటూ దాన్ని శృతి పుస్తకంలో రాసుకొని వెంటనే ఈ ఫోన్ పెట్టేసి ఆ నెంబర్ కి చేస్తుంది.. ట్రింగ్ ట్రింగ్ మని రింగు వినపడుతూనే వుంది ఎవరూ ఎత్తరు... ఇక్కడేమో ఇద్దరికీ ఒత్తిడి పెరుగుతూ వుంది.. మూడో

సారి చివరి రింగ్ కి ఎత్తి హలో ఎవరు అని అంటుంది కల్పన... నేను శృతి ని అనగానే టక్కుమని కాల్ పెట్టేస్తుంది కల్పన...

ఇదేంటి ఇలా జరిగింది... తను నన్ను ఎందుకు దూరం పెడుతుంది అని అనుకుంటూ మళ్ళి పదే పదే కాల్ చెయ్యగా కల్పన ఎత్తి శృతి నాకు నువ్వు ఎవరో తెలియదు నన్ను ఏమి అడగకు, నాతో ఏమి మాట్లాడకు నాకు ఈ మధ్యనే వివాహం జరిగింది... నేను నా భర్తతో సంతోషంగా వున్నాను.. ఈ మధ్యనే తెలిసింది నేను తల్లిని కాబోతున్నాను అని, దయచేసి పాత విషయాలు కాకుండా మరేదైనా వుంటే మాట్లాడు లేకుంటే ఫోన్ పెట్టేయ్, అని నిర్మోహమాటంగా చెప్పేస్తుంది కల్పన... ఎందుకు కల్పన అంత భయపడుతున్నావ్ సరే నాకు అదంతా అనవసరం శిల్పా నెంబర్ ఇవ్వు తనతో మాట్లాడుతాను అని అడుగగా ఇస్తుంది.. వెంటనే మారు మాట్లాడకుండా పెట్టేస్తుంది..

ఎందుకు తను ఇంతలా భయపడుతుంది అని సందిగ్ధంలో వుంటూనే శిల్పా కి కాల్ చేస్తుంది.. శిల్ప ఫోన్ తీసి శృతి తో మాట్లాడుతుంది.. తను శృతి వాళ్ళ వూరికి 400 కిలోమీటర్ల దూరంలో వున్నట్లు ఫోన్ లో కాకుండా ఇక్కడకు వస్తే అన్నీ చెప్తాను అన్నట్లు మాట్లాడగా... వెంటనే రవి, శృతి లు బయలుదేరుటకు సిద్ధం అయ్యి.. ఇంట్లో వాళ్లతో ఇవన్నీ చెప్పకుండా స్నేహితురాలిని కలిసి వస్తానని చెప్పి తోడుగా రవిని తీసుకువెల్తున్నట్లు ఇద్దరూ శిల్పా దగ్గరకు పయనమౌతారు...

ఇద్దరూ కలిసి ఒక బస్సులో ఎక్కి చక్కగా కూర్చుంటారు.. అది నేరుగా ఆ ఊరు వెళ్ళదు .. మధ్యలో వేరే బస్సు మారాల్సి వుంది.. రాత్రంతా ప్రయాణం వుంటుంది.. మార్గ మధ్యలో అడవిని కూడా దాటాల్సివుంది కనుక ఇక ఇక్కడనుంచి బయలుదేరితే మధ్యలో ఏమీ వుండవు .. అందుచేత ఇప్పుడే భోజన కార్యక్రమాలు ముగించమని డ్రైవర్ కేక పెడతాడు.. రవి, శృతి లు ఇద్దరూ ఇంట్లో నుంచి తెచ్చుకున్న భోజనాన్ని వారు కూర్చున్న సీటులో పెట్టుకొని తినడానికి సిద్ధమౌతారు...ఇంట్లోనే తిని రావచ్చుగా అని మీరు అనుకోవచ్చు.. కాని ఇంట్లోనుంచి పెందలకాడనే కార్ లో బయలదేరి పక్క వూరిలో వున్న బస్సు స్టేషన్ లో వదిలి వెళ్తాడు గజేంద్రరావు భూపతి... కారణం చీకటి పడ్డాక రాకపోకలకు చాలా ఇబ్బందిగా వుంటుంది.. అందువల్లే ఆయన ఎక్కువసేపు ఉండకుండా వారిని వదిలి తిరుగుప్రయాణమౌతాడు..

ఇద్దరూ ఒక్కొక్కటిగా తెరిచి తినబోతుండగా రవి తన వద్దనుంచి స్పూన్ బయటకు తీసి మొదలుపెట్టబోతాడు .. ఎందుకు అది అని శృతి అడుగుతుంది... చేతికి కొంచం గాయాలు వున్నాయి

కదా అందువల్ల కారం తగిలితే మండుతుంది... ఈ స్పూన్ తో తిందామని అని చెప్పబోతుండగా ఆ స్పూన్ కి వెంటనే లాగేసుకొని లోపల పారేస్తుంది శృతి.. రవికి తన ప్రవర్తన ఏమి అర్ధం కాక అలానే చూస్తూ వుండగా... శృతి మాత్రం అన్నం, పప్పు, నెయ్యి, వేసి బాగా కలుపుతూ వుంది... మొదటి ముద్ద గా రవి నోటికి అందించింది.. ఏంటి ఇది.. నీకెందుకు ఇబ్బంది అని రవి అడుగగా.. ఫ్యామిలీ అన్నావ్ కదా.. ఆ .... పట్టు అంటుంది.. రవికి ఆ క్షణం తన ఆనందానికి అవధులు లేకుండా పోయాయి... తనకి పెడుతూనే తనూ తింటూ వుంది.. కొసరి కొసరి కమ్మని గోరుముద్దలు పెడుతుంటే తల్లి దగ్గర మారాం చేస్తున్న పిల్లాడిలా రవి వుండగా... శృతి మాత్రం మాతృత్వాన్ని పంచె ప్రేమమూర్తిగా ఆ క్షణం రవి మనసులో కనిపించింది..

స్నేహితురాలు లాగా అన్నీ పంచుకున్నావ్.. మరదలి లా ఆటపట్టించావ్ .. ఇప్పుడేమో నన్ను చంటి పిల్లాడిని చేసి తల్లిలా మారిపోయావ్... ఆడవారు శక్తి స్వరూపులు అని అందుకే అన్నారేమో పెద్దలు... ఎలాంటి పాత్రను అయినా చక్కగా అల్లుకుపోతూ తనదైన శైలితో క్షణం తీరిక లేక నిరంతర కుటుంభ శ్రేయస్సుకోసం పాటుపడేది స్త్రీ ఒక్కటే అని రవి తన మనసులో అనుకుంటూ తనని అలానే చూస్తుండగా... ఓయ్ ఏంటి అలా చూస్తున్నావ్ అని శృతి అడుగగా.. ఇందాక క్షణం వరకు నువ్వు అందగత్తెవు అనుకున్నాను.. కాని ఇప్పుడేమో అందంతోపాటు మాత్రుస్థానం కూడా వుందని అర్ధం అయింది అని రవి అనగానే ..... ఆ మాటలు వింటున్న శృతి మోము.. కోటి రెట్ల కాంతితో రాగరంజితమై ప్రకాశిస్తూ మరింత సౌందర్యవతిగా రవి కన్నులకు కనువిందు చెయ్యగా ఇద్దరూ ఒకరి ముఖాలు మరొకరు చూస్తూ చిన్నని చిరుమంద హాసముతో మిగిలిన ఆహార పదార్ధాలను ఆరగించి.. విశ్రాంతిగా కూర్చుంటారు..

బస్సు బయలు దేరుటకు సిద్దమౌతుంది..

ప్రయాణికులు అందరూ మరొక్కసారి వారి వారి వస్తువులను సరిచూసుకోవాలి అంటూ ముందుభాగంలో నుంచి కేక పెడతాడు డ్రైవర్ .. బస్సు బయలుదేరుతుంది... కొన్ని నిమిషాలలోనే బస్సు లోపలి భాగంలో వున్న లైట్స్ ని ఆపివేస్తాడు ఆ బస్సు డ్రైవర్.. కింద రోడ్డు మొత్తం ఘాట్ రోడ్డు కావడంతో మెల్లగా సాగుతూ, ఊగుతూ ముందుకు వెళ్తోంది బస్సు.. శృతి, రవి లు ఇద్దరూ పక్కపక్కనే కూర్చోవడం తో ఒకరి మీద మరొకరు ఆ కుదుపులకు పడుతూ లేస్తూ వున్నారు.. పడిన ప్రతీ సారి ఇద్దరిలో తెలియని తన్మయత్వం.. ఇద్దరూ బాగా దగ్గరగా కూర్చుంటారు.. గాలి కూడా జొరబడని

విధంగా... ఒక పెద్ద గుంటలో బస్సు టైరు తెలియకుండానే దించుతాడు ఆ డ్రైవర్ .. శృతి కిటికివైపు కూర్చోవడంవల్ల ధభా మని తల ఆ కిటికీకి కొట్టుకుంటుంది.. అబ్బా అంటూ తల పట్టుకు కూర్చుంటుంది శృతి... ఓయ్ ఏమైంది బాగా తగిలిందా అంటూ తన తలను రవి రెండు చేతుల్లోకి తీసుకొని నెమురుతుండగా .. శృతి ఏదో తెలియని పారవశ్యముతో కన్నులు చిన్నగా మారి రెప్పలు రెండూ దగ్గరకు వచ్చి ముత్యపు చిప్పవలె ముడుచుకుంటుంది..

శృతి మోమును అలా అంత దగ్గరగా చూడటం మొదటిసారి రవికి .. రవి మదిలో ఆలోచనలు అవధులు దాటుతూ పరవళ్ళు తొక్కుతుండగా... ఆహ్ ఏమి అందం అని అనుకుంటూ ఇంకా బాగా పరిశీలనగా చూడగా రవికి ఇష్టమైన ఆ పెదవులకు కొంచం పైన వున్న చిన్నని పుట్టుమచ్చ మరింత ముచ్చట గొల్పుతూ వుండగా.. మరికాస్త దగ్గరకు వెళ్ళగా.. ఆ చంద్రుని వెలుగులలో పాలపుంతటి మోముతో, చల్లని పిల్ల గాలి తాకిడితో, నిశితి రేయి మాటున, ఊయలు గొల్పుచున్న ఈ మహత్తర సమయమున నా దేవత మోము నా రెండు చేతుల మధ్యన ఆహ్ యెంత టి అద్భుత సరస ఖేళీ సమయము అని అనుకుంటుండగా.. రవి చూపులు మెల్లగా పెదవులపై వాలుతాయి...

ఏమి ఆ అధరపు సౌందర్యం.. చెక్కినట్లుగా వుండే అద్భుత కళా నైపుణ్యం.. ఒక్క సారి ఆ తడి అధరములను ముద్దాడగ ధన్యమైననే కదా ఈ పౌరుష జన్మ .... పనస తొనలవలె కనులు ఆర్పకుండా నిట్టార్చి చూసే రమణీయమైన యెర్రని ఆ అధరములు చిన్నని సైగైననూ చేసిన అల్లుకు పోవునే అంటూ వుండగా.. రవి చేతులు తన ప్రమేయాన్ని మరిచి పెదవులపై వున్న ఆ పుట్టు మచ్చను స్ప్రుసించగా ఆ తాకిడికి శృతి దేహాంతరంగాలు పులకించగా... మళ్ళీ మరో కుదుపు తో శృతి రవి గుండెలపై వాలగా.. రవి తన చేతులతో తలని నిమురుతూ తన గుండెలనే పాన్పుగా చేసి సమర్పిచగా.. రవి గుండెల నుంచి వచ్చే లబ్ డబ్ మనే శబ్దమే పవిత్ర ఓంకార శబ్దమై ప్రజ్వలించగా ..

ఇరువురి మనసూ ఒకే ఆరాటంతో కోరికలు జల జల పారే నదీ సంగమన అలలు లా పరుగులు తీస్తుంటే.. రవి మెల్లగా శృతి చెవి దగ్గర తన మనసులో మాటని చెప్పేస్తాడు.. శృతి సిగ్గుతో, మౌనంతో మెల్లిగా తలను కిందకు వంచుతూ కదలకుండా అలానే ఉండిపోతుంది..

రవి : ఓయ్ మౌనం అంగీకారమేనా.. ??

శృతి : సిగ్గు పడుతూ ఏమో నాకు తెలియదు ...

రవి : వు అనో... ఊహు అనో చెప్పు

శృతి : మౌనం గా వుంది..

రవి : ఏద్దైనా మాట్లాడు చాలా ఇబ్బందిగా వుంది నాకు..

శృతి ; నా బ్యాగ్ లో బుక్ వుంది.. ఆ బుక్ లో మడిచి పెట్టిన కాగితం వుంది అది చదువు ...

రవి వెంటనే ఆ బ్యాగ్ వెతికి ఆ బుక్ లో వున్న కాగితాన్ని బయటకు తీస్తాడు.. కాని అందులో ఏదో రాసుంది .. ఈ చీకటికి కనపడుటలేదు.. తెలుసుకోవాలనే తపన తారాస్థాయికి చేరుకుంది.. కాని ఏమి చెయ్యలేని నిస్సహాయిత.. క్షణమొక యుగముగ గడుస్తుంది.. ఇద్దరి మధ్య మౌనం అనే అనుభూతి ఆవరించి వుంది... ఇంతలోనే కస్సుమని శబ్దంతో బస్సు ఆగుతుంది.. ఏంటా అని చూస్తే కొంచం దూరంలో కారు ఆగివుండటాన్ని డ్రైవర్ గమనిస్తాడు... ప్రయాణికులు అంతా ఇక్కడ ఎందుకు ఆపారు అని సందిగ్ధంలో వుండగా...మీ రంతా జాగ్రత్తగా వుండండి.. ఈ ప్రాంతంలో దొంగల బెడద ఎక్కువ .... వారు బస్సును ఆపడానికి ఎన్నో మార్గాలను ఎంచుకుంటారు.. అందులో మొదటిది ఎవరో నేల మీద పడినట్లు, ఏదో వాహనం ఆగినట్లు ఇలా పలురకాల విన్యాసాలు చేసి అందరినీ ఆదమరిచి ఒక్కసారిగా మనమీదకు దూకి నయానో. భయానో ఆ దుండగులు మన దగ్గర వున్నవి దోచుకుంటారు.. ఇవ్వను అనే మాట వింటే మాత్రం చంపేస్తారు కూడా.. అందుకని మీరు కొంచం నాలుగు వైపులా చూస్తూ వుండండి.. నేను ఆ ఆగివున్న వాహనమువద్దకు వెళ్లి వస్తాను అని చెప్పి ముందుకు కదులుతాడు ఆ డ్రైవర్ .. శృతి రవిని గట్టిగా తన చొక్కా చిరిగిపోయేంత పట్టుకొని హత్తుకొని వుండగా.. ఈ క్షణమున ఇక్కడ ఊపిరి ఆగిపోయినా చాలును కదా అని అనుకుంటూ బయట ఇంత వుత్కంటంలో వుంటే రవి మాత్రం ఆ కాగితములోని సందేశం గురించి ఆలోచిస్తూ ఉంటాడు..

డ్రైవర్ కారు దగ్గరనుంచి కేక వేస్తాడు.. ఎవరన్నా తొందరగా రండి అని.. రవి టక్కున లేచి పరుగెడతాడు.. ఆ కారులో ఒక వ్యక్తి షుమారు 50 సంవత్సరములు ఉండొచ్చు.. స్పృహకోల్పోయి పడిపోయి వున్నాడు.. చూస్తుంటే డబ్బులు వున్న వాడిలా వున్నాడు.... దగ్గరలో ఏమన్నా హాస్పిటల్ ఉందా అని అడుగుతాడు రవి.. మరో 40 కిలోమీటర్ల దాకా ఊరే లేదు.. అంటాడు ఆ డ్రైవర్.. సరే పద ఇతన్ని మన బస్సులోకి తీసుకొని దారిలో హాస్పిటల్ లో చేర్పించి వెల్దాం.. అని నిశ్చయించుకొని.. త్వరగా త్వరగా పోనివ్వు అంటూ అరుస్తాడు రవి.. అదే బస్సులో అప్పుడే డాక్టర్ చదువుతున్న ఒక

అమ్మాయి వుంటుంది.. తనే ముందుకు వచ్చి ఆ పడిపోయి వున్న వ్యక్తిని పరీక్షిస్తుంది.. oh my god ఇతనికి హార్ట్ అటాక్ అండి వీలు అయినంత తొందరగా వెళ్ళండి అని చెప్తుంది..

అందుకు తగ్గట్టే ఆ డ్రైవర్ కూడా వేగంగా వెళ్తున్నాడు... బస్సులో అందరి ఆలోచనా ఒక్కటే... పాపం తనకేమీ కాకూడదు అని... కొన్ని నిమిషాల నిశ్శబ్దం తరువాత హాస్పిటల్ రానే వచ్చింది.. రవి, డ్రైవర్, మరికొంత మంది ప్రయాణికులు కలసి ఆ అపరిచిత వ్యక్తిని హాస్పిటల్ లో చేరుస్తారు.. చేర్చిన వెంటనే ఎవ్వరికీ వదిలి వెల్లాలనిపించక అందరూ ఆ హాస్పిటల్ ప్రాంగణంలో వుంటారు... రవి, డ్రైవర్ ఆ వ్యక్తి యొక్క ఆచూకి వెతికే ప్రయత్నంలో వుంటారు.. ఆయన పరుసులో ఒక కాగితం కనపడుతుంది.. అందులో ఒక ఫోన్ నెంబర్ వుంటుంది.. కాల్ చేస్తే అతను వైద్యం చేయించుకొనే డాక్టర్ గా తెలుస్తుంది.. ఆ డాక్టర్ కి జరిగిన విషయాన్ని చెప్పగానే ఆయన కొన్ని మందులను వెంటనే వెయ్యమని ఇక్కడ వున్న డాక్టర్స్ కి ఆదేశం ఇస్తాడు.. వాళ్ళు అలానే చేస్తారు.. కొంతసేపటికి అతనికి స్పృహ వస్తుంది.. ఆ అపరిచితుడు బస్సులోని ప్రయాణికులకు, ఆ డ్రైవర్ కి పేరు పేరునా అందరికీ ధన్యవాదములు తెలుపుకుంటూ ఇక మీరు బయలుదేరండి.. నా వాళ్ళు బయలుదేరారంట అని చెప్పి మరొక్కసారి కృతజ్ఞతలు తెలుపుకుంటారు..

ఇక అందరూ బస్సులో ఎక్కి కూర్చుంటారు... అప్పుడు రవికి శృతి రాసిన కాగితం గుర్తుకు వస్తుంది.. పైజేబులో చూసుకుంటే వుండదు... అన్నీ జేబులు వెతుక్కుంటాడు... ఎక్కడా కనిపించదు.. పరుగెడుతూ హాస్పిటల్ లోపలకు వెళ్లి ఆ ప్రాంగణంలో వెతుకుతాడు.. ఎక్కడా కనిపించదు... ఇక చేసేది లేక బస్సులో వచ్చి కూర్చుంటాడు.. ఎక్కడ పడిపోయింది అని ఆలోచనలో పడతాడు.. అప్పుడు గుర్తుకు వస్తుంది .. ఆ వ్యక్తిని కారునుంచి బయటకు తీసుకొచ్చే సమయంలో పొరపాటున కిందకు పడిపోయి వుంటుంది అని అనుకోని శృతి ఇచ్చిన మొట్ట మొదటి సందేశాన్ని జారవిడుచుకున్నానే అని మనోవేదనలో వుండగా.. శృతి, దగ్గరకు వచ్చి ఓయ్ ఏంటి అంత దిగులుగా మొహం పెట్టావ్.. ఏమైంది ? అని అడుగగా..

నువ్వు ఇచ్చిన సందేశాన్ని నేను జారవిడుచుకున్నాను.. నన్ను క్షమించు రా.. అని భాదగా శృతితో అంటాడు.. దీనికేనా ఇంత దిగులు.....! పోయింది కాగితమే కదా.. నేను కాదు కదా.. .. వదిలేయ్ బావ అని అంటుంది.. అది కాదు శృతి అంటూ వుండగా.. మధ్యలో శృతి కలుగ జేసుకొని ... నా పిలుపులో కూడా ఆ సందేశం ఏమై ఉంటుందని నీకు అనిపించలేదా బావా.. అని మళ్ళీ అంటుంది...

విషయం అర్ధం చేసుకున్న రవి వెంటనే తన వడిలో వాలిపోతాడు... ఆ రాత్రి అంతా ఇద్దరూ మాట్లాడుకుంటూనే వున్నారు... ఒకరి గురించి మరొకరు వారికి ఉగతెలిసిన చిన్నప్పటి సంగతుల నుంచి ఈ క్షణం వరకు అన్నీ మాట్లాడుకుంటూ కాలం గడిపారు..

ఉదయాన తూర్పు దిక్కున సూర్యభగవానుడు సంధ్యా రాగ రంజితమై ప్రకాశిస్తూ ముందుకు కదులుతున్నాడు.. చివరకు రావలసిన గమ్యానికి బస్సు చేరుకుంటుంది.. రవి, శృతి ఇద్దరూ దిగి కొంచం తయారయ్యి.. అల్పాహారం తీసుకొని.. మరలా వేరే బస్సు ఎక్కేందుకు స్టేషన్ లో కూర్చొని వుంటారు..

30 నిమిషాల వ్యవధి అనంతరం గమ్యానికి చేర్చే బస్సు రానే వస్తుంది... ఇద్దరూ ఎక్కి చక్కగా కూర్చుంటారు.. మళ్ళీ దారి పొడవునా మాటల యుద్దమే.. నువ్వా, నేనా అన్నట్లు సాగుతుంది... తెలియకుండానే శిల్పా వాళ్ళ వూరికి చేరుకుంటారు.. శిల్పా కి ముందుగానే కబురు పెట్టినందువల్ల ఆ బస్సు ఆగే సమయానికి అక్కడకి శిల్పా చేరుకొని వుంది.. అందరూ కలుసుకొని శిల్పా వాళ్ళ ఇంటికి వెళ్తారు... అప్పటికే మద్యాహ్న సమయం కావస్తుండటంతో..... భోజనం చేసి కాసేపు విశ్రాంతి తీసుకోండి తరువాత అన్నీ మాట్లాడుకుందాం అని చెప్తుంది శిల్ప...

కొన్ని గంటల విశ్రాంతి అనంతరం అందమైన సాయంత్రపు సంధ్యాస్తమ సమయమున మేడ మీదకు ముగ్గురూ వెళ్లి కాఫీ తాగుతూ మాట్లాడుకోవడం మొదలు పెడతారు...

ఇప్పుడు చెప్పండి మీరు నన్ను ఏం అడగాలని అంత దూరం నుంచి వచ్చారు..?? అడగండి.. అని శిల్ప అంటుంది..

శృతి : కల్పన ఏంటి ఆ విషయాన్ని మాట్లాడుతుంటేనే భయపడిపోతుంది.. ఏమైంది ?

శిల్ప : శాంతి చనిపోయిన విషయం తెలుసు కదా.. అంత భయంకరంగా చంపేసిన ఆ సంఘటన మర్చిపోగలమా.. ?? అందుకే అది అంత భయపడుతుంది..

శృతి : మీరు అక్కడ కాలేజీ మానేసి వచ్చిన తరువాత ఏం జరిగింది.. ??

శిల్ప : మేము అక్కడనుంచి బయలుదేరి ఇక్కడకు వచ్చేసిన తరువాత మమ్మల్ని అతి భయంకరమైన కలలు వెంటాడాయి... ఎవరో తరుముతున్నట్లు, ఏదో చెయ్యడానికి వస్తున్నట్లు ఇలా.. అమ్మ నా కోసం ఎన్నో పూజలు, ప్రార్ధనలు, చేసింది.. ఇప్పటికీ అవి వస్తూనే వున్నాయి కానీ అప్పటికి, ఇప్పటికి చాలా తగ్గుముఖం పట్టాయి..

శృతి : నాకు అలాంటి కలే వచ్చింది.. ఒక అతను లాంతరు పట్టుకున్నట్లు, నేను తనని వెంబడిస్తున్నట్లు, నన్ను ఎవరో తరుముతున్నట్లు వచ్చింది.. నిజ జీవితంలో అలాంటి ఒక సంఘటన ఈ మధ్యనే జరిగింది.. అందులో ఆ లాంతరు పట్టుకున్న వ్యక్తి ఇదిగో మా బావ రవి ... ఈ కల ఏంటో మాబావ లాంతరు పట్టుకోవడం ఏంటో ఏమి అర్ధం కాని అయోమయ పరిస్థితిలో వున్నాను..

శిల్ప : నీకు అలా లాంతరు పట్టుకున్నట్లు కనిపించిందా ?? నిజంగానా ??

శృతి : అవును ఏం అలా అడుగుతున్నావ్ ?? మరి నీకెలా కనిపించింది.. ??

శిల్ప : నాకు అలా కనిపించలేదు.. ఎవరో తరుముతున్నారు.. నేను పరుగేడుతున్నాను.. నా ముందు కొంచం దూరంలో ఎవరో ఒక అమ్మాయి జుట్టు విర బూసుకొని పడుతూ, లేస్తూ భయంతో, అరుస్తూ పరుగులు తీస్తుంది..

శృతి : ఆలోచనలో పడుతుంది..

రవి : ఆ జుట్టు విర బూసుకొని పరిగెత్తే అమ్మాయివి నువ్వే కదా శృతి.. ఆ రోజు నీకు గుర్తు ఉందా ?? అని అడుగుతాడు..

శృతి : హా అవును ఇప్పుడు గుర్తుకు వచ్చింది... అంటే అందరికీ ఈ కల అనుసంధానంగా వుంది.. అయితే.. మరి కల్పనకు ఎలా వచ్చి వుంటుంది ??

శిల్ప : నిజంగా ఇది నమ్మలేని ఒక అద్భుతం .. కల్పనకు కూడా నాలానే వచ్చింది.. అయితే రవి గారే మనకు ఆ వెలుగు చూపే వారు అన్నమాట... ఆ వెలుగును పట్టుకొని వెళ్తున్న రవి గారు.. ఆయన్ని అనుసరిస్తూ నువ్వు, నిన్ను అనుసరిస్తూ నేను .. ఇప్పుడే మొత్తం విషయం అర్ధం అవుతుంది...

రవి : ఇప్పుడు నాకు తెలియాల్సింది మీరు ఆ వూరికి వెళ్ళినప్పుడు హడావిడిగా రావడంలో తెలియకుండానే ఏదో పొరపాటు చేసారు.. అందువల్లే మీకు ఇలాంటి పరిణామాలు జరుగుతున్నాయి అని నాకు అనిపిస్తుంది.. లేదా ఆ ఊరినుంచి మీరు వచ్చాక ఆ విచిత్ర మనుషులు మీ మీద ఏదో ప్రయోగించి అయినా వుంటారు.. ఇవన్నీ తెలియాలంటే అక్కడ నమ్మకంగా వున్న వ్యక్తి మనతో మాట్లాడాలి.. ఎవరన్నా వున్నారా ?

శృతి : ఆ వూరి పెద్దాయన నమ్మకమైన వారు ....ఆయన ఇంటి టెలిఫోన్ నెంబర్ నాకు తెలుసు అని అంటుంది..

కిందకు అందరూ వేగంగా వెళ్లి ఆ ఊరిలోని పెద్దమనిషికి కాల్ చేస్తారు..

ట్రింగ్ ట్రింగ్ మని ఫోన్ రింగ్ అవుతూ వుంది.. ఆ పెద్దమనిషి ఆ ఫోన్ ఎత్తుతాడు.. హలో ఎవరు చెప్పండి? ఏం కావాలి అని టకా టకా మని ప్రశ్నల వర్షం కురిపిస్తాడు ఆ పెద్ద మనిషి.. నమస్కారం తాత గారండి ...నేను శృతిని.... ఇంతకుముందు ఒక కాలేజీ తరపున వచ్చాం కదా ! అని తన గురించి, తన స్నేహితుల గురించి చెప్తుంది.. శృతి మాటలు విన్న ఆ పెద్దమనిషి చేతులు ఒక్క నిమిషం గజ గజా వణకసాగాయి .. అమ్మా మీరు అందరూ బాగున్నారుకదా ?? ఎందుకు ఫోన్ చేసారు.. ఏమైంది ?? ఇలా మళ్ళీ ప్రశ్నల అస్త్రాలను సంధిస్తూ వుండగా.. నేను చెప్పేది దయచేసి ఒక్క నిమిషం వినండి అని శృతి అనగా .. తన మాటవిని చెప్పు తల్లీ అని అంటాడు... తాత గారు మేము అక్కడనుంచి హడావిడిగా బయలుదేరిన తరువాత నుంచి ఇప్పటివరకు అసలక్కడ ఏం జరిగిందో నాకు వివరించండి దయచేసి అని అంటుంది...

ఆ పెద్దమనిషి ఇలా చెప్పడం ఆరంభించాడు..

మీరు వెళ్ళిపోయాక ఆ రోజు రాత్రి ఆ నలుగురు మీరు వున్న ఇంట్లోకి వెళ్లారు.. చాలాసేపు దేనికోసమే వెతికారు.. చివరకు చాలా వేగంగా అక్కడనుంచి వెళ్ళారు.. నేను వారి వెనక తెలియకుండా అనుసరించాను.. నేరుగా వాళ్ళు వూరి చెరువు దగ్గరకు వెళ్ళారు.. అక్కడ ఏదో గొయ్యి తీసి వాళ్ళ సంచిలోనుంచి ఏదో తీసి అందులో పడేసి పెద్ద పెద్దగా ఏవేవో అరుస్తూ వికృత చేష్టలు చేసి వెళ్ళిపోయారు.. కాని నేను అక్కడకు వెళ్లి ఆ పూడ్చినది ఏంటో తెలుసుకోవాలనుకున్నాను కాని ధైర్యం సరిపోలేదు.. వెనుతిరిగి వచ్చేసాను. ...

అలా వచ్చిన కొన్ని రోజులలోనే మీ స్నేహితురాలు శాంతి ని ఇక్కడ చూసాను.. ఏదో ఆలోచిస్తూ ఒక సాయంత్రం వేల అలా నడుచుకుంటూ ఒక్కటే ఆ చెరువు గట్టు దగ్గరకు వెళ్ళింది... అక్కడ వున్న ఆ నలుగురితో బాగా పరిచయం వున్నట్లు మాట్లాడుతూ వారిచేత దారుణంగా చంపబడింది.. నేను నా కళ్ళారా ఆ బిడ్డను అలా చంపేస్తుంటే చూస్తూ వుండిపోయానే తప్ప ఏమీ చెయ్యలేక పోయానే .... ఎందుకు పనికిరాని వెధవ జన్మను ఎత్తానే అని బాధపడుతూ కుమిలిపోతూ ఏడుస్తూ ఆ ఘోరకృత్యాలను చూడలేక వెనక్కి వచ్చాను...

ప్రక్కరోజు ఉదయాన్నే ఆ ప్రాంతానికి వెళ్తే అసలు అక్కడ ఏమీ జరగనట్లు వుంది ఆ ప్రదేశం.. ఒక చిన్న రక్తపు బొట్టు కూడా నాకు కనిపించలేదు.. ఏమి అర్థం కాని అయోమయ స్తితిలో నేను ఉండిపోయాను.. ఇదమ్మా జరిగింది.. ఒక్క విషయం లో ఆనందంగా వుంది.. మీరంతా బాగున్నారు... నాకు అదిచాలు అంటూ ముగిస్తాడు...
శృతి ఏడుస్తూ తాతగారు మా మిగిలిన వారికి ఇలాంటి కలలు వస్తున్నాయి అని తనకు, తన స్నేహితురాల్లకు వచ్చిన కలలను వివరిస్తుంది శృతి.. ఏమైవుంటుంది అని అడుగగా.. దాని గురించి నాకు తెలియదు అమ్మా.. ఒక పని చేద్దాం.. నువ్వు చెప్పినట్లు ఆ మార్గదర్శి మీ బావ కనుక అయితే మీ బావను ఈ వూరికి పంపు ఆ చెరువు గట్టు దగ్గర ఏమి పాతి పెట్టారో మనకు అర్థం అవుతుంది.. అని చెప్తాడు ఆ పెద్ద మనిషి... ఆలోచించి నిర్ణయం తీసుకోండి ఒకవేళ మీ కలలకు మా వూరికి సంబంధం లేకుంటే అనవసరంగా లేని ఇబ్బందులను కొని తెచ్చుకున్న వారు అవుతారేమో అని జాగ్రత్తలు చెప్పి ఫోన్ పెట్టేస్తాడు...

శృతి, శిల్ప ఇద్దరూ ఏడుస్తూ బాధలో మునిగిపోతారు.. రవి మాత్రం ఆలోచనలో పడిపోతాడు.. కొన్ని నిమిషాల అనంతరం రవి ఒక నిర్ణయం తీసుకుంటాడు... ఆ వూరికి వెళ్లి అక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోవాలని నిశ్చయించుకుంటాడు... ఆ రాత్రి శృతికి, శిల్ప కు విషయం చెప్పి వాళ్ళిద్దరిని జాగ్రత్తగా ఉండమని చెప్పి తను ఒక్కడే ఆ రాత్రి వేల ఆ వూరికి ప్రయాణమౌతాడు..

కొన్ని గంటల ప్రయాణ అనంతరం ఆ ఊరు చేరుకొని ఆ పెద్దమనిషిని కలిసి శృతి వాళ్ళు వున్న అదే ఇంట్లోనే తను వస్తాడు... అప్పటికే సాయంత్ర సమయం అవ్వడంతో ఆ పెద్ద మనిషి వచ్చి బాబు ఈ పూట ఎక్కడికి కదలకు అంత ముద్ద తిని పడుకొని రేపు తెల్లవారుజామునే ఊరుమొత్తం చూద్దాం అని చెప్పి తను ఇంటికి వెళ్తాడు ఆ పెద్దమనిషి... రవి ఊరిలోకి అడుగు మోపక మునుపే ఊరు

చుట్టుపక్కన పరిసరాలను, ఆ చెరువు గట్టును, స్మసానాన్ని, ఆ నలుగురిని కూడా చూసి ఒక కన్ను వేసి వచ్చి ఉంటాడు..

ఆ పెద్దమనిషి లోపలకు వెళ్ళడమే ఆలస్యం రవి తన స్థావరం నుంచి అన్వేషణ మొదలుపెడతాడు...

To be Continued ….
Part31

.... బాబీ.నాని

ఈ రోజు ముప్పదవ భాగంలోని ఆఖరి పంక్తులను ఒక్కసారి మననం చేసుకొని కథలోకి వెళదాం...

రవి ఊరిలోకి అడుగు మోపక మునుపే ఊరు చుట్టుపక్కన పరిసరాలను, ఆ చెరువు గట్టును, స్మసానాన్ని, ఆ నలుగురిని కూడా చూసి ఒక కన్ను వేసి వచ్చి ఉంటాడు..

ఆ పెద్దమనిషి లోపలకు వెళ్ళడమే ఆలస్యం రవి తన స్థావరం నుంచి అన్వేషణ మొదలుపెడతాడు...

తను ప్రస్తుతం వున్న ఇంట్లో అన్నీ చోట్ల గాలిస్తాడు... ఏమీ ప్రయోజనం కనిపించకపోవడంతో .. అలా చిన్నగా బయటకు వచ్చి ఆ ఇంటిని ఆనుకోని వున్న దారి పొడవునా ఏదో ఒక ఆధారం దొరుకుతుందనే నమ్మకంతో ముందుకు వెళ్తూ వెళ్తూ ఉంటాడు... ఊరు మొత్తం మరణాన్ని ఆస్వాదిస్తున్నట్లుగా నిశ్శబ్దంగా.. నల్లని వస్త్రము కప్పుకున్నట్లుగా వుంది.. కనుచూపు మేరలో ఎక్కడా దీపం అనేది కానరావటంలేదు .. వచ్చిన దారి మర్చిపోకుండా వుండాలని దారి పొడవునా కొన్ని చిన్న చిన్న రాళ్ళు వేసుకుంటూ వెళ్తున్నాడు...

ఇది ఊరా, వల్లకాడా రాత్రివేళ ఇంత ఘోరంగా వుంది ఏంటి అని అనుకుంటూ ఒకపక్క భయం మరోపక్క శృతికి ఏమన్నా అవుతుందేమో అని ఆందోళన తో ముందుకు వెళ్తుండగా... ఒక అందమైన, తియ్యని స్వరాన్ని వింటాడు రవి... ఆ మధురమైన స్వరానికి రవి అడుగులు తనకు తెలియకుండానే ఆగిపోతాయి.. ఆ స్వరం ఒక యవ్వనపు దశలో వున్న ఆడ స్వరం లా అనిపిస్తుంది... .. వెనక్కి తిరిగి చూడగా... వెతుకులాటలో ఊరికి చాలా దూరంగా వచ్చి ఉంటాడు రవి.. కొంచం దూరంలో నిర్మలమైన చెరువు కనిపిస్తుంది.. ఓహ్ ఇదేనా ఆ పెద్ద మనిషి చెప్పిన ప్రదేశం అయితే సరైన దారిలోనే వచ్చినట్లు వున్నాను దీన్ని బాగా జల్లెడ వెయ్యాలి ఏదో ఒక ఆధారం ఇక్కడ

దొరకచ్చు అని మనసులో అనుకోని.. ముందు ఈ స్వరం ఎవరో కనిపెట్టాలి. అని ఆ స్వరం వినిపిస్తున్న ప్రదేశానికి ముందుకు కదులుతాడు రవి..

ఆకాశము నలుపురంగు పులుముకొని ఏమీ తెలియని నిశబ్ద హంతకిలా వుందో అదే పద్దతిలో నా ఎదురుగా వున్న ఆ చెరువు కూడా అలానే కనిపిస్తుంది... ఆ చీకటి కప్పిన చెరువుకు గట్టు వెంబడి ఒక నీలం రంగు వెలుగు మనిషి ఆకారంలో వెలుగుతూ రవి కంటికి ఆశ్చర్యాన్ని, భయాన్ని కలిగిస్తుంది.. దగ్గరకు వెళ్ళే ధైర్యం చెయ్యలేక ఒక చెట్టు చాటున నక్కి అసలక్కడ ఏం జరుగుతుందో తెలుసుకుందాం అని నిశ్చయించుకొని ఉన్నచోటే కన్నులు రెప్ప వెయ్యకుండా అలానే చూస్తూ వున్నాడు.. ఆ మనిషిని పోలివున్న వెలుగు దేనికోసమో తపించిపోతుంది.. ఏదో చెప్పాలని ఆరాటపడుతుంది .. అటు, ఇటు తిరుగుతూ ఆందోళన చెందుతుంది.. కాసేపు భయంకరంగా రోదిస్తుంది.. కాసేపు కమ్మగా పాడుతుంది.... మరికాసేపు కోపంతో రగిలిపోతుంది.. ఇవన్నీ గమనిస్తున్న రవికి ఏమీ అర్ధం కావట్లేదు..
కొన్ని క్షణాల అనంతరం రవికి ఒక విషయం అర్ధం అవుతుంది.. ఆ వెలుగుతున్న నీలం రంగు ఆకృతి ఒక ఆత్మ అని.. తనని ఆ దుర్మార్గులే చంపేసి వుంటారు అందుకే తను ఇంతలా ఆవేదన చెందుతుందని అర్ధం చేసుకొని..... ఏదైతే అది అవుతాది నేను వెళ్లి తనతో మాట్లాడాలి అప్పుడే నాకు ఏదైనా విషయం తెలుస్తుంది అని నిశ్చయించుకొని, మనసుని దృఢపరుచుకొని, ఒక్కసారి కళ్ళు మూసి శృతిని, శృతితో ఈ కొన్ని రోజులు గడిపిన మధుర క్షణాలను జ్ఞప్తికి తెచ్చుకొని ముందుకు కదల సాగాడు...

రవి కొంత దూరం వెళ్ళగానే రావికన్నా ముందు ఆ నీలం రంగు ఆత్మ తనని గమనించేస్తుంది .. వెంటనే అక్కడనుంచి అదృశ్యం అయిపోతుంది.. అది గమనించిన రవి అయ్యో వున్న ఒకే ఒక్క అవకాశాన్ని చేజార్చుకున్నానే, ఇప్పుడు ఆ దుర్మార్గుల గురించి నేను ఏమీ తెలుసుకోలేక పోయానే అని ఏడుస్తూ అక్కడ చతికిలపడి వుండగా వెనక నుంచి ... ఎవరు నువ్వు ?? అనే ఒక స్వరం వినిపిస్తుంది.. నిశ్చేష్టుడై ఉలిక్కిపడి వెనక్కి తిరుగగా ఆ నీలం రంగు ఆత్మ నిలబడి వుంటుంది..

దగ్గరనుంచి తన మొహం ఎంతో ప్రకాశవంతంగా, నిర్మలంగా కనిపిస్తుంది.. తను సౌందర్యవతి, సుగుణాల రాసి... అద్భుతమైన ముఖవచ్చస్సు .. అలా తేరిపారా, ఆశ్చర్యంగా చూస్తూ వున్న రవిని ...... మళ్ళీ ఎవరు నువ్వు ? ఇంత రాత్రివేళ ఒక్కడివే ఇక్కడ ఆ దుర్మార్గుల గురించి మాట్లాడుతున్నావ్ అంటే నీది ఈ ఊరు కాదు ఎవరు నువ్వు? అని కొంచం గద్దించినట్లుగా

అడుగుతుంది.. నా పేరు రవి నేను పలానా ఊరునుంచి నా మరదలకు వారి స్నేహితులకు వస్తున్న భయంకరమైన పీడ కలలు ..... వాటివల్ల ఏవైనా సమస్యలు తలెత్తుతాయో అనే భయంతో ఒక పరిష్కార మార్గానికై ఇక్కడకు వచ్చాను.. దాన్ని అన్వేషించే ప్రయత్నంలో ఇలా మీరు నాకు ఇక్కడ కనిపించారు.. అని వివరిస్తాడు..

నువ్వు చెప్పేది శృతి, శిల్ప, కల్పన గురించా ? అని అంటుంది ఆ ఆత్మ.. రవి ఒక్కసారిగా ఆశ్చర్యచికితుడై నీకెలా తెలుసు అని ప్రశ్నించగా ?? నేను శాంతి ని అని రోదిస్తూ తనకు జరిగిన ఘోరాన్ని వివరిస్తుంది... రవి కళ్ళు తుడుచుకుంటూ నాకు నీ సాయం కావాలి అంటాడు.. ఈ క్షణం కోసమే నేను ఇన్నిరోజులుగా ఇదే వూరిలో ఎదురుచూస్తూ వున్నాను.. ఎందరికో నా గోడు చెప్పుకున్నాను కాని ఎవ్వరూ నన్ను చూడలేరు, నాతో మాట్లాడలేరు.. నువ్వు నన్ను చూసి నా దగ్గరకు వస్తున్నావని నాకు అర్ధం అయింది.. నీ వెనక నేను నిలబడి మాట కలపగానే నా మాటలు నీకు వినిపిస్తున్నాయని నిర్ధారణ అయింది.. నా సంతోషం మరింత రెట్టింపు అయింది.. ఇక మిగిలింది వారి పతనమే నాకు ముఖ్యం...

అని చెప్పి వారి గురించి ఎవ్వరికీ తెలియని ఒక విషయాన్ని నేను కనిపెట్టాను.. అది వారి అంతానికి దారితీస్తుంది.. నన్ను దారుణంగా చంపేసిన నాటినుంచి నేను వారిని ఎలా అయినా నాశనం చెయ్యాలని వారి గురించి తెలుసుకోవడం మొదలుపెట్టాను... ఒక చిన్న ఆధారమైనా దొరకకపోదా అనే నమ్మకంతో వెతుకుతూనే వున్నాను.. అలా ఒక రోజు..నేను ఎదురుచూస్తున్న ఆ రోజు రానే వచ్చింది...

Part 32

...... బాబీ.నాని

మొన్నటి ముప్పై ఒకటవ భాగంలోని ఆఖరి పంక్తులను ఒక్కసారి మననం చేసుకొని కథలోకి వెళదాం...

నన్ను దారుణంగా చంపేసిన నాటినుంచి నేను వారిని ఎలా అయినా నాశనం చెయ్యాలని వారి గురించి తెలుసుకోవడం మొదలుపెట్టాను... ఒక చిన్న ఆధారమైనా దొరకకపోదా అనే నమ్మకంతో వెతుకుతూనే వున్నాను.. అలా ఒక రోజు..నేను ఎదురుచూస్తున్న ఆ రోజు రానే వచ్చింది...

ఆ నలుగురిని అలా తీర్చిదిద్దిన వారి గురువుగారు ఈ ఊరికి వచ్చారు... ఒక రోజల్లా ఈ ఊరిలో వుండి మరికొన్ని విధ్యలను వారికి నేర్పిచి తను ఎక్కడ ఉంటాడో వివరించి అవసరమైనప్పుడు రావచ్చు అని చెప్పి అక్కడనుంచి నిష్క్రమిస్తాడు... మనకు తెలియని విషయం ఏమిటంటే.. వీరు నలుగురూ ఇంతటి దుర్మార్గులు అని, ఇక్కడ ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ఆ గురువు గారికి తెలియదు.. తెలిస్తే వారిని ఏదైనా చెయ్యగలిగే శక్తి ఆయనకు మాత్రమే వుంది.. ఆయన మహా తపస్వి, దయార్ధ హృదయుడు..

ఇప్పుడు మనం చెయ్యాల్సిందల్లా ఆయన్ని మనం కలిసి వీరి గురించి చెప్పడమే.. కాకపోతే ఆయన చాలా కోపిష్టి అని విన్నాను.. అత్యంత ప్రీతి పాత్రమైన వారి నలుగురి శిష్యుల గురించి అలా ఆ సమయాన మాట్లాడగానే ఆయన ఎలా ప్రవర్తిస్తాడా అనేది ఊహకు అందని విషయం.. కొంచం జాగ్రత్తలో వుండటం శ్రేయస్కరం అని చెప్తుంది ఆ నీలం రంగు ఆత్మ..

ఇక్కడకు దగ్గరలోనే వున్న ఒక పర్వతపు శిఖరాన ఆయన కొలువుతీరినట్లు ఆ ఆత్మ చెప్తుంది.. అక్కడకు నేను రాలేను నువ్వు ఒంటరిగానే వెళ్ళాలి.. ఒంటరిగానే సాధించాలి.. అంతా నీ చేతుల్లోనే వుంది.. అని రవికి దారిని, నిర్దేశాన్ని చూపించి ఈ రోజు మొదలుకొని మూడు దినముల అనంతరం మళ్ళి ఇదే స్థానంలో ఇదే సమయమున నేను నిన్ను కలుస్తాను అని చెప్పి తను వెళ్ళిపోతుంది...

రేపు వేకువఝామున ప్రయాణించాలి అని అనుకోని నేరుగా తను ఉంటున్న అతిది గృహమునకు వచ్చి పడుకుండిపోతాడు ... కొంత సమయంలోనే తెల్లవారిపోతుంది.. ఘాడ నిద్రలో వున్న రవిని ఆ పెద్ద మనిషి లేపుతాడు.. ఉలిక్కిపడి లేచి కూర్చున్న రవిని ఆయన ఆశ్చర్యంగా చూస్తూ ఏమైంది బాబు.. ఎందుకలా భయపడ్డావ్ ?? పీడకల ఏమైనా వచ్చిందా ? ఇదిగో కాస్త ఈ మంచినీళ్ళు తాగు అంటూ పక్కనవున్న బిందెలోనుంచి ఒక గ్లాస్ మంచినీళ్ళు తీసి నోటికి అందిస్తాడు.. లేచి తయారవ్వు బాబు నేను అల్పాహారం పంపుతాను తిని మనం ఆ ప్రదేశానికి వెళ్దాం సరేనా.. అంటూ వెళ్ళిపోతాడు..

కాసేపట్లో రవి తినేసి తను వెళ్తున్న ప్రయాణానికి సంబంధించి కావలసిన ముఖ్య వస్తువులను ఏర్పాటుచేసుకొని ఆ పెద్దాయన కోసం వేచిఉంటాడు... ఇంతలోనే ఆ పెద్దాయన రావడంతో ఇద్దరూ కలిసి బయలుదేరుతారు.. రాత్రి వెళ్ళిన దారిలోనే వెళ్తుండటం చేత రవి మళ్ళి ఆ దారిని జాగ్రత్తగా పరిశీలిస్తూ ముందుకు కదులుతున్నాడు... ఇంతలోనే ఆ ప్రదేశం రానే వచ్చింది.. రాత్రి వేళ ఆ ప్రదేశం ఎలా నిర్మానుష్యంగా భయంగొలిపే విధంగా వుందో పట్టపగలులో, ఇంత సూర్యుని వెలుగులో కూడా ఆ ప్రదేశం అలానే వుంది... ఈ లోకంలో వున్న ప్రతీ ప్రాణి ఆ ప్రదేశాన్ని వేలివేసినట్లుగా కనుచూపు మేర ఎవ్వరూ లేరు.. ఇదే విషయాన్ని ఆ పెద్దాయనతో ప్రస్తావించగా .. ఇది నిషేదించబడ్డ ప్రదేశం బాబు.. ఇక్కడకు ఎవ్వరూ రారు. అని చెప్తాడు ఆ పెద్దమనిషి, ...

ఎందుకని ? అని రవి అడుగగా.. ఇది పాపపు ప్రదేశంగా మా ఊరివాళ్ళు భావిస్తారు.. ఇక్కడ ఎన్నో ఘోరకృత్యాలు జరిగాయి, జరుగుతూ వుంటాయి.. అదీకాక ఆ దుర్మార్గులు సంచరించే ప్రదేశం ఇది అందువల్లే ఇక్కడకు ఎవ్వరూ రారు ఆ ధైర్యం కూడా చెయ్యరు అంటూ...... అదిగో బాబు అక్కడ కనిపిస్తుంది కదా ఆ ప్రాంతంలోనే వారు ఏదో దాచిపెట్టారు. అని చెప్తాడు. రవికి ఆ ప్రాంతం చూడగానే రాత్రి అదే ప్రాంతంలో ఆ నీలం రంగు ఆత్మ రోదించడం గుర్తుకువస్తుంది... అటుపక్కకు తిరిగి చూడగా రవి రాత్రి దాక్కున్న ప్రదేశం కూడా చూడగానే ఆలోచనలో పడతాడు.. అయ్యో రాత్రి ఆ నీలంరంగు ఆత్మను ఈ విషయం గురించి అడగలేదే నేను... అని అనుకుంటూ వుండగా ... ఏంటి బాబు ఆలోచనలో పడ్డావ్ ?? అని అడుగుతాడు.. సరే మీరు ఇక్కడనుంచి వెళ్ళిపొండి ఇంక నేను చూసుకుంటాను.. ఈ ప్రదేశాన్ని పరిచయం చేసినందుకు ధన్యవాదములు చెప్పగా.. ఏంటి నిన్ను వొంటరిగా వదిలి నేను వెళ్ళిపోవాలా ?? వద్దు బాబు నువ్వు అసలే ఊరికి కొత్త నిన్ను మళ్ళి ఇంటికి చేర్చే దాకా నేను ఇక్కడనుంచి కదలను అని చెప్తాడు.. నేనేమి చిన్న పిల్లాడిని కాదండి మీరు వెళ్ళండి నాకు ఇక్కడ చాలా పనివుంది.. నేను చెయ్యల్సింది చాలా వుంది... అని చెప్పి ఎలాగోలా ఆ పెద్దమనిషిని అక్కడనుంచి పంపించేస్తాడు రవి...

ఎందుకో ఆ పెద్దమనిషి వెళ్ళినట్లు తనకు నమ్మకం కుదరక తనకు తెలియకుండా వెంబడిస్తూ వెళ్తాడు రవి... మార్గ మధ్యలో ఆ పెద్దమనిషి ఒక ఇరుకైన దారిలోకి మలుపు తిరుగుతాడు.. రవి సందేహం మరింత దృఢపడుతూ ఆ పెద్దమనిషి వెంబడి ముందుకు కదులుతాడు.. కొంచం దూరం వెళ్ళినతరువాత అడవిని పోలివున్న ఒక ప్రదేశం.... ఆ ప్రాంతం దట్టమైన చెట్లు తో కప్పబడి పగలే చీకటిని కలిగి బలే గమ్మత్తుగా వుంది... ఆ పెద్దాయన అటు, ఇటు చూస్తూ కొంచం

అనుమానాస్పదంగా అక్కడ కనిపించే ఒక పెద్ద చెట్టు తొర్రలో కి వెళ్తాడు.. యెంత పెద్ద చెట్టు అంటూ తల పైకిఎత్తి చూస్తాడు.. ఎన్నో ఏళ్ళ నాటి పురాతన చెట్టు అది.. దాని వేర్లు కొన్ని గజాల దూరం వరకు వ్యాప్తి చెంది వున్నాయి... కొమ్మలు అయితే ఒక పెద్ద భవనం లా పోలి ఎన్నో జీవరాశులకు ఆశ్రయం కల్పిస్తున్నాయి... చెట్టు మొదలు ఒక పడకగది అంత విశాలంగా వుంది.. సరే ఈ పెద్దమనిషి అందులోకి ఎందుకు వెళ్ళాడా అంటూ రవి కూడా చెట్టు వద్దకు వెళ్లి మరోపక్క సన్నని రంధ్రం గుండా చూడసాగాడు.. అందులో ఓ పదేళ్ళ చిన్న అమ్మాయి వుంది.. అందులో తన మనుగడకు కావాల్సిన యావత్తు అవసరాలు సమకూర్చినట్లుగా తెలుస్తుంది..

కాని ఎవరు ఆ అమ్మాయి ?? ఇక్కడ తనని దాయల్సిన అవసరం ఏంటి ?? అంతా గందరగోళం గా అనిపిస్తుంది రవి కి.. కొన్ని నిమిషాలు అక్కడే కూర్చుని ఆలోచించడం మొదలు పెడతాడు రవి...

కొంతసేపటికి ఆ పెద్దమనిషి బయటకు రానే వస్తాడు.. బయట కూర్చుని వున్న రవిని చూసి నిర్ఘాంతపోతాడు .. మాట తడబడుతూ బాబు నువ్వేంటి ఇక్కడ ? అని మెల్లగా వణుకుతున్న స్వరంతో అడుగుతాడు ఆ పెద్దమనిషి... నేనూ అదే ఆలోచిస్తున్నాను అండి.. మీరేంటి ఇక్కడ ?? అని జవాబిస్తాడు రవి... రవి ఆంతర్యాన్ని గ్రహించిన ఆ పెద్దమనిషి తనదగ్గరకు వేగంగా వచ్చి చుట్టూరా తేరిపారా చూసి రవి చెయ్యిపట్టుకొని ఆ చెట్టు తోర్రలోకి లాక్కెళ్తాడు ..

అక్కడ వున్న ఆ చిన్న అమ్మాయి భయంతో రవిని చూస్తూ ఒక మూలగా కూర్చుంటుంది... ఎవరు ఈ అమ్మాయి అని రవి అడిగేలోపాలే ఆ పెద్దమనిషి ఇలా చెప్పనారంభిస్తాడు..

ఈ అమ్మాయిపేరు మమత... కొన్ని సంవత్సరాల క్రితం ఒక చిన్న కుటుంబం మా వూరికి వచ్చింది.. వారు ఎంతో అన్యోన్యమైన దంపతులు... వారికి ఒక్కగానొక్క చిన్నని పాప.. తనే ఈ మమత.. వారు వచ్చిన నాటినుంచి ఆ నలుగురు దుర్మార్గులు మమత అమ్మగారిపై కన్ను వేసారు.. ఆమెను వారి వశం చేసుకొని అడ్డువచ్చిన తన భర్తను దారుణంగా చంపేసి.. ఆమెను కూడా అందరిలానే రాక్షసంగా హతమార్చేశారు .. ఆ యొక్క సంఘటనతోనే మా ఊరిలో అందరూ తిరగబడి వారిని దారుణంగా కొట్టి కొనఊపిరితో వున్న వారిని అలానే పాతిపెట్టాము.. అయినా ఆ దుర్మార్గులు చావలేదు.. అప్పటినుంచి ఈ పాప ఆలనా పాలనా నేనే వారికి తెలియకుండా ఇక్కడ దాచి చూసుకుంటూ వున్నాను.. వాళ్ళ తల్లిదండ్రుల అకాలమరణంతో ఈ అమ్మాయికి మతిస్థిమితం ఏర్పడింది.. మేము ఆ దుర్మార్గులకు చేసిన పనితో వారు ఎక్కడ ఈ అమ్మాయిని చంపేస్తారో అని ఇక్కడ కొన్ని సంవత్సరములనుంచి

కాపాడుతూ వస్తున్నాను.. నన్ను తప్ప మరెవరినైనా చూస్తే ఇదిగో అలా భయంతో వణికిపోతూ ఒక మూలన కూర్చుండిపోతుంది ... నా మరణం తరువాత ఈ అమ్మాయి ఏమౌతుందో అని భయంగా వుంది.. అని చెప్తాడు ఆ పెద్ద మనిషి..

మిమ్మల్ని నేను తప్పుగా అనుకున్నాను.. దయచేసి నన్ను క్షమించండి అని కళ్ళల్లో నీరు పెట్టుకుంటూ అంటాడు రవి.. అయ్యో అదేమీ లేదు బాబు నీ పరిస్థితిలో నేను వున్నా అలాసే అనుకుంటాను.. కాని ఈ రహస్యం మన మధ్యనే వుండాలి.. నాకు మరొక్క సహాయం చేస్తావా ? అని రవిని అడుగుతాడు ఆ పెద్దాయన.. ఏంటి చెప్పండి నా చేతుల్లోది అయితే తప్పక చేస్తాను అని బదులిస్తాడు రవి.. నా తదనంతరం ఈ అమ్మాయిని ఎలాగైనా మీ వూరికి తీసుకెళ్ళి ఒక మంచి అనాధాశ్రయములో చేర్పించండి... అందుకు అగు ఖర్చులు నేనే నా ఆస్తిలోనుంచి భరిస్తున్నట్లుగా నేను ఈ లోకాన్ని వదిలే లోపు ఒక వీలునామా రాసి పెడతాను... మీరు నాకు ఈ ఒక్క సహాయం చెయ్యండి అని అర్థిస్తాడు ఆ పెద్దమనిషి...
ఆయన అన్న ఆ మాటలకు రవి మనసులో అతనిపై మరింత గౌరవం, అభిమానం పెరిగింది... తప్పకుండా మీరు చెప్పినప్రకారం నడుచుకుంటాను అని ప్రమాణం చేస్తున్నాను అని చెప్పి నేను మీకో విషయం చెప్పాలి ..అని .... రవి ఈ ఊరు వచ్చిన రాత్రి జరిగిన సంఘటనలనుంచి తను వెళ్ళాలని నిర్ణయించుకొని వున్న ఆ పర్వతపు సిఖరాగ్ని దాకా ప్రతీ విషయాన్ని ఆ పెద్దమనిషికి వివరిస్తాడు రవి.. ఇవన్నీ విన్న ఆ పెద్దమనిషి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.. మీ మరదలు నాతో ఆ లాంతరు పట్టుకున్నది నువ్వే అని, ఆమె మార్గదర్శివి కూడా నువ్వే అని అన్నప్పుడు ఏమో అనుకున్నా.. నిన్ను చూసినతరువాత పసివాడు అనుకున్నా, కాని ఇప్పుడు నువ్వు నా కంటికి ఒక అసాధారణ వ్యక్తిలా కనిపిస్తున్నావు.. నాకు నమ్మకం వచ్చింది .. అత్యంత శీఘ్రముగా మా ఊరు బాగుపడే సమయం ఆసన్నమైనది అని చెప్తాడు.. ..

ఇప్పుడు నువ్వు ఆ చెరువును దాటడానికి ఒకే ఒక మార్గం వుంది.. అని అనగానే.. ఏంటి అది ? అని రవి ప్రశ్నిస్తాడు..

ఈ చెరువు మా తాత ముత్తాతల ఏళ్ళ నాటినుంచి వుంది దీనిగురించి ఊరిలో ఎవ్వరికీ తెలియని విషయం ఒకటి వుంది.. ఒకప్పుడు ఈ ఊరిని పాలించిన రాజా వారు ఈ చెరువు నిర్మాణాన్ని రహస్యంగా, యెంతో అద్భుతంగా రూపొందించారు.. కారణం ఎవరన్నా అకస్మాత్తుగా దండయాత్ర చేయు

సమయంలో రాజమాతలు, పట్టపురాణులు రాజ్య సంక్షేమ నిమిత్తం దొరకకుండా ఆ చెరువు ఆవల ఉన్న పర్వతపు శ్రేణులలోనికి వెళ్ళే లా ఏర్పాటు చేసివున్నారు.. ఈ రహస్యం అక్కడ పనిచేసే మా పూర్వీకులకు మాత్రమే తెలుసు.... వారు ప్రతీ తరానికి అందిస్తూ వస్తూ వున్నారు.. అత్యవసర సమయం తప్ప ఈ దారిని వాడరాదని ప్రమాణం కూడా చేసుకొని, లోకుల కంటకు కానరారాదని వాగ్దానం చేసుకొని వున్నారు... అందువల్ల ఇప్పుడు ఈ దారిని తెరుచు సమయం ఆసన్నమైనదనే అనుకుంటూ వున్నాను. అని ఆ పెద్దమనిషి చెప్తాడు..

ఇంతకీ ఏంటి ఆ దారి ఎలా వుంటుంది.. ?? నేల మాళిగలా ఉంటుందా.. ?? అని ప్రస్నిస్తుంటే .. కాదు కాదు... నిశ్చలంగా వున్న నీటి కింద నేలమాళిగ తీయ్యడం అసాధ్యం.. అది కాదు.. అని చెప్తాడు... మరీ ఏంటి ?? దయచేసి వివరించండి అని రవి అనగా.. వివరించడం ఎందుకు పద చూపిస్తాను అని తన చెయ్యి పట్టుకొని తీసుకెళతాడు...

అలా రవి చెయ్యి పట్టుకొని వేగంగా తీసుకెళతాడు ఆ పెద్ద మనిషి.. ఆ చెరువుకు దూరానా ఒక ప్రదేశం వుంది.. ఆ ప్రదేశం ఎలా వుందంటే అక్కడ వీచే గాలి కూడా స్పష్టంగా వినిపించేంత నిర్మానుష్యంగా, నిశ్శబ్దంగా వుంది.. నువ్వు ఇక్కడే వుండు అని చెప్పి ఆ పెద్దమనిషి హడావిడిగా అటు, ఇటూ చూస్తూ అక్కడ వున్న ఒక పెద్ద రాతిగుట్ట వద్దకు వెళ్తాడు.. తనమెడలో వున్న లాకెట్ తీసి అక్కడ రాళ్లమధ్యన వున్న సన్నని రంధ్రములో పెడతాడు.. ఆ సన్నని రంధ్రం కాస్త చెయ్యి పట్టేంత వీలుగా మారి తెరుచుకుంటుంది... లోపల తొంగి చూడగా అక్కడ ఒక చిన్నని చక్రాకారములో వున్న ఒక ఆకృతి కనిపిస్తుంది.. ఈ పెద్దాయన ఆ రంధ్రములో చెయ్యి పెట్టి ఆ చక్రాన్ని తిప్పసాగాడు.. కాసేపటికి ఏదో శబ్దం వినిపించసాగింది... అది ఎలా వుందంటే ఎక్కువ మోతాదులో వున్న నీటిని ఒక్కసారిగా వేగంగా గా కదిలిస్తే ఎలా వుంటుందో ఆ శబ్దం అలా వుంది... ఆ చెరువులో నుంచి వస్తుంది ఆ శబ్దం.. కాసేపటికి అంతా నిశ్శబ్దం ఆవరించింది.. రవికి ఏమి అర్ధం కాక తెల్లమొహం వేసుకొని చూస్తున్నాడు.. ఆ పెద్దాయన రవి వద్దకు వచ్చి .. ఇక వెళ్ళు రవి నీకు దారి ఏర్పడింది.. త్వరగా వెళ్ళిపో అని చెప్తాడు.. రవికి అయిననూ ఏమీ అర్ధం కాదు.. మీరేమంటున్నారో నాకు అర్ధం కావట్లేదు.. దారా .. ఎక్కడా ?? నాకు కనిపించట్లేదు అని చెప్తాడు.. ఇలా రా నాతో అని ఆ చెరువు దగ్గరకు తీసుకువెళ్ళి చూడు రవి నీ వెనక వున్న ఈ రాతి గుట్టకు ఎదురుగానే నువ్వు ఈ చెరువు మీద నడిచి వెళ్ళాలి.. అటు, ఇటు అడుగులు వేస్తే మాత్రం లోపల చెరువులో పడి మునిగిపోతావు.. ఈ చెరువు ఎన్నో తాటి చెట్ల లోతుగా వుంటుంది.. అదీకాక ఊబిలా కూడా వుంటుంది... ఎన్నో సంవత్సరములనుంచి ఈ

చెరువు కొంచం కూడా ఎండలేదు అంటే అర్ధం చేసుకో.. నీ ప్రతీ అడుగు జాగ్రత్తగా పడాలి.. కొన్ని ముఖ్య విషయాలు గుర్తుపెట్టుకో..

1. ఇది ఒక రహస్య మార్గం.. చెరువులోనుంచి ఒక సన్నని దారి నీటికి పైభాగాన రెండు అడుగుల లోతులో ఎవ్వరికీ కనపడకుండా నిర్మించడం జరిగింది..

2. ఈ మార్గం నువ్వు నడిచే అడుగుకు అనగా కుడి, ఎడమ మరో అడుగు కొల్తతో నిర్మితమైనది..

3. కనిపించే రాతిగుట్టకు సరిగ్గా ఎదురుగా దారిని అర్ధం చేసుకొనేందుకు అవతల వడ్డు దాకా ఈ మార్గం వుంటుంది...

4. ఇది చాలా ముఖ్య విషయం... ఈ రహస్య మార్గం కేవలం ఒక్క గంటకు మించి ఎక్కువసేపు వుండదు.. ఆ సమయం అయిపోగానే దానికంతటికదే లోపలకు వెళ్ళిపోతుంది.. ఇక్కడ రాతిగుట్ట మళ్ళి యదాస్థానానికి వచ్చేస్తుంది.. తద్వారా నువ్వు జాగ్రత్త ..

అని వెళ్ళు సమయం వృధా అవుతుంది అని పంపుతాడు ఆ పెద్దాయన.. రవి భయం, భయం గా ఆ చెరువు మీదనుండి వెళ్ళసాగాడు... సూర్యుని వెలుగు నడినెత్తిన ఉండుటచే ఆ రహస్య మార్గం ఆ కాళ్ళ లోతు నీళ్ళల్లో స్పష్టంగా కనిపిస్తుంది... అందుకు కొంచం అదృష్టంగా భావిస్తూ త్వరగా వెళ్లాలని చేతికి వున్న గడియారం చూస్తూ వేగంగా నడవసాగాడు రవి....

ఇంకా కొన్ని నిమిషాల వ్యవధి ఉండగానే రవి అవతలి వడ్డుకు చేరుకున్నాడు...అక్కడకూడా ఒక రాతిగుట్ట వుండటం రవి గమనించి ముందుకు నడవ సాగాడు.. ఆ పర్వత శ్రేణి కంటికి దగ్గరగా కనిపించిననూ ఎన్నో మైళ్ళ దూరంలో వుంది.. పోతూవుంటే వస్తూనే వుంది ఆ దారి.. పర్వతం దగ్గరకు వెళ్ళే కొద్ది పక్షుల కిలకిలారావాలు ఆ పర్వతానికి స్వాగతిస్తున్నట్లుగా మనసుకు ఆనందాన్ని కలిగిస్తూ కొంచం ఆందోళనకు కూడా గురిచేశాయి.. అందుకు గల కారణం సంధ్యాస్తమ సమయం కావస్తుంది.. చీకటి పడుతుంది.. ఉండటానికి నివాసం ఎలా ?? ఇదే విషయం రవిని భయపెడుతుంది.. అక్కడ వున్న ప్రాంతం మొత్తం అడవిని సంతరించి వుంది.. మెల్లిగా చీకటి పడటం ఆరంభమైంది.. ఇక లాభం లేదు వెంటనే ఎక్కడో ఒకచోట ఈ రాత్రికి విశ్రాంతి తీసుకోవాలి అని నిశ్చయించుకొని మంచి చోటు కొరకు వెతకసాగాడు... ఒక పెద్ద కొండచర్య విరిగిపడిన ప్రదేశాన్ని చూసి ఇది అనువైన ప్రదేశం అని భావించి అక్కడ నామమాత్రపు స్థావరం ఏర్పాటు చేసుకొనుటకు సంసిద్ధుడు

అవుతాడు... తన బాగ్ లో వున్న టెంట్ వేసుకునే పరికరాలను తీసి ఒకచిన్న నివాసం ఏర్పాటు చేసుకొని తనతోపాటు తీసుకొచ్చిన బ్యాటరీ లైట్ ని వెలిగించి వాళ్ళ అమ్మగారు మంజుల చేసిన జంతికలు, వగైరా తినుబండారాల డబ్బా తీసి తింటూ ఒక మంచి పుస్తకం చదువుతున్నాడు రవి.. కొంతసేపు చదివాక బాగా అలసిపోయి వుండటం చేత మెల్లిగా నిద్రలోకి జారుకుంటాడు రవి.... మధ్యరాత్రి, చిమ్మ చీకట్లు తన నివాసం మాత్రమే కొద్దో, గొప్పో అందరికి కనిపించేలా ఆ ఖటిక చీకట్లో చిన్నని వెలుగుతో మిరిమిట్లు గొల్పుతుంది... గొంతెత్తి అరిచినా విసే నాధుడే లేని నిర్మానుష్య ప్రదేశం.. తనతోపాటు ఎన్నో జీవాలు ప్రతీ రాత్రివేళ జీవన్మరణ పోరాటం చేస్తూ గడుపుతున్న దుర్భేధ్యమైన ఈ భయంకర సమయాన రవి అలా వొళ్ళు తెలియకుండా ఘాదనిద్రలో నిదురిస్తూ వున్నాడు..

దూరాన అరుస్తున్న అరుపులు.. అది నక్కో, కుక్కో, తోడేలో ఆలోచించలేని నిస్సహాయస్థితిలో రవి మస్తిష్కం వుంది.... ఒక పెద్ద అరుపు ఉలిక్కిపడి లేచి కూర్చుంటాడు రవి.. వెంటనే ఆ లైట్ ని తీసేస్తాడు.. మళ్ళీ అదే అరుపు ఈ సారి బిగ్గరగా.. చక చక మని అడుగుల శబ్దం.. అంత చలిలో కూడా చమటలు పడుతున్నాయి .. గుండె వేగంగా కొట్టుకోవడం మొదలైంది.. తన గుండె చెప్పుల్లె తనకు భయాన్ని కలిగించేలా అక్కడి వాతావరణం మారిపోయింది.. మళ్ళీ ఒక పెద్ద ఆక్రందన ఎవరినో కత్తితో నరికిన శబ్దం.. దూరాన ఎవరో నలుగురు బలమైన మనుషుల కదలికలు.. మరోమనిషిని తరుముతున్న శబ్దాలు.. రవిని బతికుండగానే మరణపు అంచులకు తీసుకేల్తున్నాయి.. అక్కడ ఏదో జరుగుతుంది కాని అదేంటో అర్ధం కాని పరిస్థితిలో, అయోమయ స్థితిలో తను అలానే వుండిపోయి వున్నాడు.. అప్పుడే ఆ దూరాన నుంచి అగ్గిపుల్ల వెలిగిన వెలుగు... ఒక పెద్ద చుట్టను నోటికి కరిపించుకొని ఒకతను గుప్పు గుప్పుమని పొగ ఊదుతూ రవి వున్న వైపే చూస్తూ వున్నాడు.. ఆ కొన్ని క్షణాల అగ్గిపుల్ల కాంతిలో రవి కొన్ని గమనిస్తాడు... బలమైన నల్లని మనుషులు వాళ్ళ వంటిమీద వస్త్రములు లేవు.. శరీరాలు నూనేవంటి కాంతితో వున్నాయి.. వారి శరీరాలకు రక్తపు మరకలు ముగ్గురి చేతుల్లో పెద్ద పెద్ద కత్తులు వాటికి అప్పుడే తగిలి బొట్లు బొట్లు గా కారుతున్న యెర్రని రక్తం.. వారికి రెండు అడుగుల దూరంలో మరోవ్యక్తి కాలుమాత్రమే కనిపిస్తుంది.. అదికూడా చివరి నిమిషపు ఘడియలలో కొట్టుకుంటూ కదులుతూ వుంది.. కాసేపటికి ఒక పెద్ద నవ్వుతో కూడిన విచిత్రపు స్వరం.. మెల్లిగా అడుగులు దూరం జరుగుతున్నట్లు చప్పుడు.. మరికాసేపటి తరువాత నిశ్శబ్దం ఆవరించి యధాప్రకారం మారిపోయింది...

హమ్మయ్య అనుకుంటూ వుండగా ..... నా వెన్నెముఖలోనుంచి తెలియకుండా ముందు కడుపులో నుండి చొచ్చుకు వచ్చిన షుమారు ఐదు అడుగుల కత్తి .. దాన్ని పట్టుకొని వున్న బలమైన కాటుక రంగును పోలివున్న నల్లని దృఢమైన చెయ్యి... వికటాట్టహాసముతో ఆ కత్తి పట్టుకున్న వ్యక్తి ఏదో మాట్లాడుతున్నాడు.. కాని నాకు వినపడటం లేదు.. కళ్ళు బయర్లు కమ్ముకున్నాయి.. శరీరం నిస్తేజంలా మారి ప్రత్తి దూదివలె తేలికగా మారిపోయింది.. నా తల నేలకు వొరిగింది.. కళ్ళు మూతలు పడ్డాయి..

ఉలిక్కిపడి నిద్రనుంచి లెయ్యగా ఎదురుగా సూర్యభగవానుడు సంధ్యా రాగారంజితుడై అలలారుచున్నాడు... వెంటనే కడుపులో తడిమి చుసుకోనగా ఏమి లేదు.. ఇది కలా అనుకొని యెంత ఆశ్చర్యం నిజంగా యెంత భయంకరమైన కల కన్నాను.. ఇంకో రాత్రి ఇక్కడ వుండకూడదు అని అనుకోని అన్నీ తన బ్యాగ్ లో సర్దుకొని ముందుకు వేగంగా కదులుతాడు...

సన్నని దారి అటుపక్కనా ఇటు పక్కనా కొండలు నిశ్చలంగా ఎన్నాళ్ళనుంచో అవే రూపుతో అటు, ఇటు, వెళ్ళే నాలాంటి వారిని చూసి పలకరిస్తున్నట్లుగా అనిపించింది.. కంటి చూపు మేరా లేత పచ్చదనపు పొలాలలో అప్పుడే వచ్చిరాని చిన్న చిన్న మొలకలు వచ్చి కంటికి ఆహ్లాదకరంగా కనువిందు చేస్తున్నాయి... అక్కడక్కడా మార్గ మధ్యలో పొడవైన కొబ్బరి చెట్లు ఈత చెట్లు, నానాజాతి ఫల వృక్షాలు నేను ఆ పర్వతాన్ని అధిరోహించేందుకు ఆహ్వానం పలుకుతున్నట్లు గా వుంది.. తలపై కిరీటం ధరించిన మహారాజులా నేను అవన్నీ ఆస్వాదిస్తూ ముందుకు సాగుతున్నాను ... ప్రపంచాన్ని జయించిన మహారాజుకి కూడా అంత సంతృప్తి, గర్వం ఉండవేమో అనిపిస్తుంది ఈ సమయంలో నన్ను చూస్తుంటే ... అనుకోని సుఖాలు, సంపదలూ ఈ పచ్చని ప్రకృతి కౌగిలిఏమో అని మనసులో అనుకుంటూ... అకాలపు ఈ అనుకోని ప్రయాణం లో నా ఈ ప్రయాణం మాటల్లో చెప్పలేని మధురానుభూతిని కలిగిస్తోంది. అలాగే భయాన్ని కూడాను.... కళ్ళూ విప్పార్చి, మనసు లో తలపులు కూడా బాహాటం గా తెరిచి పెట్టి నా ముందు కదులుతున్న అద్భుత దృశ్య మాలికలను చూస్తూ ఎంత హాయిని పొందుతున్నానో ఈ సమయాన .. నేనో పదేళ్ళ వెనక్కి ప్రయాణం చేసి, చిన్న తనం లోకి వెళ్ళి పోయానా అనిపించింది. ముందు ముందు ఈ ప్రయాణం ఇంకా యెంత అందంగా, ఆశ్చర్యంగా ఉండబోతుందో అని అనుకుంటూ ముందుకు కదులుతూ వున్నాను... అలా ఒక పచ్చని ప్రపంచం లో విహరిస్తున్న నాకు ఆ పర్వతపు మొదలుభాగం వచ్చిందనే విషయం ఆ పర్వతం నాకు చెప్పకనే చెప్తుంది..

నేనేమో అనుకున్నాను కాని ఆ పర్వతం చాలా సుందరంగా వుంది.. దారికూడా నడిచే విధంగా వుంది.. కొంచం కొంచం గా మధ్యాహ్నసమయానికి చివరికి చేరుకున్నాను.. అక్కడనుంచి చూస్తే ప్రపంచం మొత్తం నా కాలుకింద నలుగుతున్నట్లుగా ఓ చిత్రమైన అనుభూతి కలిగింది.. అక్కడక్కడ కొన్ని శ్వేతవర్ణం గల పతాకాలు నిర్మలంగా వీచే చల్లని గాలికి కదులుచూ కన్నులకు ప్రశాంతతను కలిగిస్తున్నాయి...మధ్య మధ్యలోమేఘాలు అమాంతం దగ్గరకు వచ్చి కౌగిలించుకుంటున్నట్లుగా మీదనుంచి వెళ్తున్నాయి.. ఎప్పుడు కలగని మధురానుభూతి, మహదానందం కలుగుతోంది ఈ మహత్యం ఈ ప్రాంతముదే కాబోలు అని అనుకుంటూ ముందుకు నడవసాగాను... అక్కడ చిన్నని కోవెల ఒకే రాతితో చెక్కబడినది వుంది.. దానిమీద అద్భుతమైన కళానైపుణ్యం.. సృష్టి ఆవిర్భావపు మొదలు నుంచి అంతమొందే వరకు గల పలురకాల ఆకృతులు వాటి అర్థాలు అక్కడ కనిపిస్తున్నాయి... ఇవన్ని నిన్న, మొన్న చేసినవి కాదు... ఎన్నో ఏళ్ళ చరిత్ర కళ్ళముందు కాలగర్భంలో కలిసినా ఇక్కడ ఈ పర్వతపుశ్రేణి పైభాగాన ఇప్పటికీ చెక్కుచెదరకుండా సుస్థిరంగా, శాశ్వతంగా విరాజిల్లుతూ వుందంటే ఇది మామూలు విషయం కాదని అనుకుంటూ ముందుకు కదలసాగాడు... ఒకపక్క నుంచి దభా దబా మనే శబ్దం వస్తుండటంతో ఆ వైపుగా నడవసాగాడు...

అక్కడ ఓ పెద్ద జలాశయం... యెంతో అధిక మోతాదులో నీరు కిందకు అమాంతం పడుతుంది .. ఆ నీరంతా చుట్టూరా వున్న వందల ఎకరాల పంట భూములకు సాగుకు అందుతోంది... కొంచం దూరంలో ఒక సాధువు ఒక చిన్నని రాతి గుట్టమీద కూర్చుని రవినే చూస్తూ వున్నాడు.. ఒక్కసారిగా ఆశ్చర్యంతో ఆ సాధువు దగ్గరకు వెళ్ళగా చాలా దూరంనుంచి వచ్చినట్లు వున్నావు బాబు.. ఏం కావాలి నీకు అని అడుగుతాడు ఆ సాధువు..

గురువర్యా మీకు ముందుగా నా నమస్కారములు అంటూ వినయ విధేయతలతో చెప్పనారంభించ యత్నించి మరలా సంశయంలో వుండగా ... నిస్సందేహంగా నీ మదిలో మెదిలే ప్రవాహాన్ని బయటపెట్టు నాయనా అని ఆ సాధువు అంటారు.. చెప్పాలని వుంది కాని చెప్పాక మీ కోపాగ్నిజ్వాలల్లో నేను బలిఅవుతానేమో అని భయంగా వుంది అని రవి చెప్తాడు..

రవి ఆ మాట అనినవెంటనే ఆ సాధువు మనోనేత్రం తో ఆలోచించ సాగాడు.. కళ్ళకు కట్టినట్లు వారి శిష్యుల నిర్వాకం కళ్ళముందుకు కనిపించి కదలసాగింది ఆ సాధువుకు.. ఒక్కసారిగా కళ్ళు తెరిచి ఒక్కవుదుటున పైకి లేచి నిలబడి కోపంతో రవిని చూస్తూ వేగంగా ఆ కోవెలవైపు నడవసాగి లోపలకు

వెళ్లి తలుపులు వేసుకుంటాడు ఆ సాధువు.. రవికి ఏమి అర్థం కాక కొంచం భయంతోనూ, అయోమయంతోను ఆలోచనలో పడతాడు... అక్కడ వున్న కొన్ని చెట్ల కింద కాసేపు సేదతీరుదామని లోపలకు వెళ్ళిన ఆ సాధువు కోసం ఎదురుచూస్తూ ఉంటాడు రవి...
కొంతసమయం తరువాత ఆ తలుపు తెరుచుకొని ఆ సాధువు బయటకు వస్తాడు.. రవిని చూసి నవ్వుతూ ఇలా రా నాయన అని పిలుస్తాడు.. రవి పరుగెత్తుకుంటూ దగ్గరకు వెళ్ళగా.. నువ్వు నీ మరదలు కొరకు యెంత తాపత్రయ పడుతున్నావో నాకు అర్థం అయింది.. ఇల్లు విడిచిన దగ్గరనుంచి ఈ క్షణం వరకు నువ్వు ఎన్ని బాధలను అనుభవించావో తెలిసింది.. నువ్వు ఇక్కడకు రాకుండా, నీ ఆవేదన నాకు చెప్పకుండా, వుండి వుంటే .... నేను నా మనోనేత్రం తో చూడకుండా వుండివుంటే .... ఇంకా ఎన్నో ఘోరాలు జరిగివుండేవి .. నా బిడ్డలులా భావించిన నా శిష్యులను నేను అనుమానించక, వారి గురించి తెలుసుకోక పోవడం, నేను చేసిన తప్పు.. గురు భక్తికి దాసోహం అయ్యి .... ఆ మత్తులో వారిగురించి ఆలోచించకుండా వున్నాను ఇన్ని రోజులు... నీ వల్ల ఆ మాయాపు ముసుగు తొలిగిపోయింది... ఎందరో ఆడబిడ్డల ఉసురుకు నేను భాద్యుడను అయ్యాను.. ఇలాంటి వాళ్ళకా నా తపోశక్తిని ధార పోశాను అని సిగ్గుపడుతున్నాను... సృష్టించిన నేనే నాశనం చెయ్యగలననే విషయం వారికి తెలియదు ... నీ సహాయం నాకు కావాలి రవి అని పేరుతో పిలవగా... గురువర్యా మీరు సర్వాంతర్యామి.. మీకు అన్నీ తెలుసు.. తప్పకుండా మీరు చెప్పినట్లు నడుచుకుంటాను అని అంటాడు రవి..

వారికి నేను అందించిన శక్తి, సామర్థ్యాలు అనితరసాధ్యాలు... వాటిని నాశనం చెయ్యాలంటే ఎంతో దీక్ష కావాలి, దానికన్నా ముఖ్యం సంకల్ప బలం, దృఢనిశ్చయం, అవి నీలో మెండుగా వున్నాయి.. నీ సంకల్ప బలమే వారికి మరణపు ఆయుధం అవ్వాలి అనగానే.. గురువర్యా మీరేమంటున్నారో నాకు భోదపడటం లేదు అని అంటాడు రవి.. నీకున్న శక్తి సామర్థ్యాలు నీకు తెలియవు.. నీలో దైవ శక్తి ఇమిడి వుంది.. అదేంటో తెలుసా.. ?? అనగానే ఏంటి గురువర్యా అని సమాధానమిస్తాడు రవి.. నీ నిష్కల్మషమైన మనసు అని జవాబిస్తాడు ఆ సాధువు.. ఇప్పుడు నేనేం చెయ్యాలో నాకు మార్గదర్శకాన్ని అందించండి అని అర్థిస్తాడు రవి.. నువ్వు ఇక్కడకు 20 మైళ్ళ దూరంలో వున్న శ్మశానానికి వెళ్ళు రాత్రింతా అక్కడ గడపాలి.. నీలో వున్న శక్తిని మేల్కొలుపు ప్రతీ ఆత్మను లోబరుచుకో.. వాటికి నాయకత్వం వహించు.. వాటిల్లో కొన్ని అనితరసాధ్యపు శక్తులు గల ఆత్మలు వుంటాయి అవి లొంగవు.. వాటిని లొంగదీయాలి.. నీ వల్ల అవుతుందిలే అంటూ నవ్వ సాగాడు..

ఆ సాధువు మాట్లాడిన మాటల్లోని ఆంతర్యాన్ని గ్రహించిన రవి మీరు చెప్పినప్రకారమే నేను చేస్తాను గురువర్యా అంటూమరోసందేహాన్ని నివృత్తి పరచమని వినమ్రుడై వేడుకొనగా... ఏమిటి రవి ఆ సందేహం నిరభ్యంతరంగా అడుగు అని సమాధానమిస్తాడు ఆ సాధువు.. నేను ఆ ఆత్మలకు నాయకత్వం వహించి ఆ నలుగురిని ఎలా కట్టడి చెయ్యాలి ? వారిని ఏ విధంగా అంతమొందించాలి ?? అని ప్రశ్నించగా.. నువ్వు వారిని అంతమొందించలేవు రవి.. ఆ ఆత్మల వలయం కేవలం వారిని ఆపే ప్రయత్నమే ... సరే వివరిస్తాను గుర్తుపెట్టుకో... అని ఇలా చెప్పనారంభించాడు... ఆ సాధువు..

ఆ నలుగురు చాలా బలవంతులు.. మొదట నువ్వు ఆ ఆత్మల వద్దకు వెళ్లి వాటిని నీ ఆధీనంలోకి తెచ్చుకో.. తరువాత ఆ నలుగురి వద్దకు వెళ్లి నీ ఆత్మల ద్వారా వారిని వేరు పరుచు ... వారు వేరు వేరుగా ఉంటేనే వారి బలం కొంతమేర నిర్వీర్యం అవుతుంది.. కలిసి ఉంటే ఎవ్వరూ వారిని ఏమీ చెయ్యలేరు...గుర్తుపెట్టుకో.. తరువాత కొన్ని నిమిషాల వ్యవధిలో నేను నా శక్తి ద్వారా వారికి అందించిన జ్ఞానాన్ని వశీకరణ ద్వారా వారు మరిచేవిధంగా చేస్తాను.. అప్పుడు వారు సాదారణ మనవులవలె మార్పు చెందుతారు.. తరువాత గ్రామస్తులందరికీ ఈ విషయాన్ని తెలియజెయ్యి.. వాళ్ళే వారి పాపాలకు తగిన శాస్తి చేస్తారు .. అని చెప్పగా.. ఆత్మలతో పనిలేకుండా మీరే ఇప్పుడే, ఇక్కడే వారిని అలా చెయ్యెచ్చు కదా గురువర్యా.. అని రవి ప్రశ్నిస్తాడు.. ఒక చిన్నని చిరుమందహాసముతో నాయనా రవి వశీకరణ విద్య సాధారణ మానవులకు అయితే ఏ క్షనమైననూ చెయ్యవచ్చు.. కాని ఎన్నో విధ్యలను అభ్యసించి నిష్టాటి నిష్టులైన వారిని లోబరుచుకొనుట అసాధ్యం.. అలా ప్రయత్నిస్తే వారు తిరిగి మనల్ని లోబరుచుకొని ప్రాణాలను అవలీలగా తియ్యగల శక్తి, సామర్ధ్యములు వున్నవారు .. అందువల్ల వారి దృష్టిని ఆత్మలవైపు పోరాడే విధంగా మరల్చినప్పుడు వారు నా శక్తికి ప్రతిచర్యపు శక్తిని సంధించలేరు.. కారణం ఇక్కడ ఆత్మలు వారిని ప్రశాంతంగా వుండనీయకుండా ఆత్మలవైపు వారి దృష్టిని మరల్చే లా చిత్రహింసలకు గురిచేస్తాయి ... ఆ కొంచం సమయమున నేను చెయ్యాల్సిన కర్తవ్యాన్ని నేను నిర్వర్తిస్తాను... ఇదే మన ప్రణాళిక అని చెప్తాడు ఆ సాధువు..

గురువర్యా చాలా అద్భుతమైన ప్రణాళికను నిర్దేశించారు .. ఇక నేను చెయ్యాల్సిన నా కర్తవ్యాన్ని వెంటనే నేను అమలుచేస్తాను.. అని ఆ సాధువు దగ్గర ఆశీర్వాదం అందుకొని దృఢమైన విశ్వాసం, సంకల్పబలంతో, అపారమైన నమ్మకంతో, అమితానందోత్సాహం తో అక్కడనుంచి నిష్క్రమిస్తాడు... సంధ్యాస్తమ సమయమునకే ఆ సాధువు చెప్పిన స్మశానంలోకి వెళ్లి ఒక సమాధిపై కూర్చుంటాడు.. ఎన్నో గంటలు అలానే పద్మాసనం వేసుకొని కళ్ళుమూసుకొని ధ్యానంలో కూర్చుంటాడు రవి..

కొంతసేపటికి నిదానంగా కళ్ళు తెరుస్తాడు... రవి ఎదురుగా మరోరవి కూర్చుని వుండటం గమనిస్తాడు.... అక్కడ కూర్చుంది రవి కాదు రవి లోని ఆత్మ.. తన ఆత్మను బయటకు తీసాడు రవి.. అప్పుడే తను అనుకున్నది సాధ్యం అవుతుంది... అనుకున్నదే తడువుగా ప్రతీ ఆత్మను ప్రేరేపిస్తూ స్వాగతిస్తాడు.. కొన్ని గంటల వ్యవధిలోనే పదుల సంఖ్యలోనే ఆత్మలు అక్కడకు చేరుకుంటాయి... వాటిల్లో కొన్ని భయంకర దురాత్మలు కూడా వున్నాయి.. రవి ఆత్మ .... ! ప్రతీ ఆత్మ దగ్గరకు వెళ్లి ... మీరు బ్రతికుండగా ఎన్నో అధర్మ కార్యాలు చేసుంటారు.. గతించిన తరువాత అనుకోని ఉంటారు అయ్యో ఇలా చేసివుండకూడదే అని .... ఒక మహత్కార్యాన్ని చేయు ఉద్దేశించి మీతో నేను ఒక ఆత్మవలె సంభాషించడం జరుగుతోంది.. మా గురువుగారి ఆజ్ఞ మేరకు నేను ఇక్కడ ఈ సమయమున ఈ సమావేశమొనర్చినాను .. నా ఈ అభ్యర్ధన మీరు వినగలరనే భావించి మీకు వివరిస్తున్నాను అని మొత్తం కథంతా ఆ ఆత్మలకు పూసగుచ్చినట్లు వివరిస్తాడు రవి...

ఇదంతా వింటున్న ఆ ఆత్మల్లో కొన్ని మాత్రమే అంగీకరించాయి.. ఎక్కువ సంఖ్య గల ఆత్మలు వినకపోగా పైశాచికంగా రవి మీదకు దాడి చెయ్య యత్నించగా .. దూరాన నుంచి ఇవన్నీ వింటున్న ఒక భయంకరమైన పిశాచి దురాత్మ దగ్గరకు వచ్చి రవి మీదకు వస్తున్న ఆ ఆత్మలను భయపెట్టి రవికి అనుకూలంగా మారిపోతుంది.. అంతటి శక్తివంతమైన ఆత్మ మాట మీరలేక మిగిలిన ఆత్మలు కూడా అందుకు అంగీకరించగా.. రవి ఆ ప్రేతాత్మకు ధన్యవాదములు తెలపగా.. నువ్వు చెప్పినవాటిల్లో నాకు రెండు బాగా నచ్చాయి అందుకే నీకు నేను సహాయం చెయ్యడానికి సిద్ధమయ్యాను... 1. నువ్వు ప్రేమించిన అమ్మాయి కోసం నువ్వు పడే ఆవేదన నాకు బాగా నచ్చింది. నేను నా ప్రేమను విఫలం చేసుకొనే మరణించాను.. అందుకే మిమ్మల్ని కలపాలని నిర్ణయించుకున్నాను.. ఇకపోతే 2 వది అంతటి దుర్మార్గమైన పనులు చేస్తున్న వారిని అడ్డుకుని మంచివైపు నిలబడితే నేను బతికివున్నప్పుడు చెయ్యలేని బతుక్కి ఇప్పుడు ఈ ఆత్మగా ఆ పని చేసి కొంతమేర ఆత్మ సంతృప్తిని పొందుతాను అప్పుడే నేను జన్మించిన దానికి ఒక అర్ధం వుంటుంది.... మీరేమంటారు.. మనమేంటో, మన శక్తి ఏంటో ఆ నలుగురికి చాటి చెప్దామా అని బిగ్గరగా అరిచి చెప్తాది ఆ ప్రేతాత్మ.. మిగిలిన ఆత్మలు కూడా బిగ్గరగా అరుస్తూ సమరానికి సిద్ధమైనట్లుగా వుంటాయి... రవి చెవికి దగ్గరగా ఆ ప్రేతాత్మ వచ్చి చెవిలో నువ్వు మాకు ఒక అవకాసం ఇచ్చావ్... ! ఏదైనా మావల్ల పొరపాటు జరిగితే ముఖ్యంగా నన్ను మన్నిస్తావు కదా మిత్రమా... అని ఎంతో ఆప్యాయంగా అంటుంది.. అందుకు రవి కంటివెంట నీరు ధారలా ప్రవహించగా.. ఇలాంటి హృదయం నీది కనుకనే ఇప్పటివరకు మహా

మహానులకే లొంగని నేను నీ సున్నిత హృదయానికి లొంగిపోయాను మిత్రమా ... నీలో తెలియని శక్తి ఏదో వుంది.. ముఖ్యంగా ఆకర్షణ ఏదో వుంది.. ఎలాంటివారినైనా నీ వైపు నడపగల ఆ ఆకర్షణ నీలో పుట్టిపడుతుంది.. ఇంకా నువ్వు ఎన్నో అద్భుతాలు చేస్తావు.. నా సమయం తీరునంతవరకు నీతోనే ఉంటాను వుండనిస్తావా ?? అని ఆ ప్రేతాత్మ అనగా.. నువ్వు చేస్తున్న సహాయానికి, నువ్వు పిలిచిన మాటకు విలువకట్టలేను .. నేను ఎంత చేసినా అవి వాటిముందు దిగదుడుపే అవుతాయి.. నువ్వు నాతో వుండటం నాకెంతో ఆనందదాయకం మిత్రమా అని తిరిగి సమాధానమిస్తాడు రవి..

ఇక అన్నీ ఆత్మలకు ఎలా ఆ నలుగురు దుర్మార్గులను వేరు చెయ్యాలి ?? ఎలా నిర్భందించాలి ?? అనే తదితర విషయాలపై ప్రణాలికలను సిద్దం చేసుకొని ..... అప్పటికే సూర్యోదయం అవ్వడంతో ఈ రోజు సాయంత్రానికే అంతా అనుకున్నది అనుకున్నట్లు జరిగిపోవాలని నిర్ణయించుకొని అందరూ కలిసి బయలుదేరుతారు... రవి ఆత్మ మరలా రవిలోనికి ప్రవేశించి ఆ ప్రేతాత్మతో కలిసి రవి ప్రయాణమౌతాడు ... దారి పొడవునా ఆ ప్రేతాత్మ తన జీవితకాలపు స్మృతులను రవికి వివరిస్తూ ఇద్దరూ కలిసి సంధ్యాస్తమ సమయానికి ఆ ఊరు చేరుకుంటారు... అప్పుడే రవికి మరొక్క విషయం గుర్తుకు వస్తుంది... అదేరోజు అర్ధరాత్రి సమయమున రవి ఆ నీలంరంగు ఆత్మను కలవాల్సి వుంటుంది.. ఇక్కడ వీరి ఆటలు కట్టించి తనని కలవచ్చులే అని అనుకోని ఆ నలుగురి కోసం వెతక సాగాడు.. ఆ ఊరిలో ఎక్కడా వారి ఆచూకి కనపడలేదు.. ఇక లాభం లేక తన మిత్రుడు అయిన ప్రేతాత్మను పంపగా.. కొన్ని నిమిషాలు వెతుకులాట అనంతరం వారు ఆ మతిస్థిమితం లేని అమ్మాయి దగ్గర వున్నట్లు తెలుస్తుంది...

భయంతో, ఆందోళనతో రవి అక్కడకు చేరుకొనగా.. ఆ అమ్మాయిని ఆ చెట్టు తోర్రలోనే ఆ దుర్మార్గులు చంపేసి ఆరగిస్తూ వుండటం రవి చూసి తట్టుకోలేక వారు అనుకున్న ప్రణాలికను అమలు చెయ్యమని ఆదేశం ఇచ్చి అక్కడ కుప్పకూలిపోయి ఏడుస్తూ వుండగా... ఆ నలుగురిని ఒక్కవుదుటున ఆ ప్రేతాత్మ దూరంగా విసిరికొట్టి నాలుగు గ్రూపులుగా ఎన్నో ఆత్మలు వారిని చుట్టుముట్టి దాడి చేస్తున్న సమయంలో ఆ సాధువు అక్కడ నుంచి వశీకరణ చెయ్యాలని యెంత ప్రయత్నించిననూ ఇక్కడ ఈ నలుగురూ అనుకున్న దానికన్నా బలవంతులుగా వున్నారు... అయిననూ ఆ సాధువు చిన్న అవకాసం కోసం చూస్తుండగా ఆ ప్రేతాత్మ రవి దగ్గరకు వచ్చి నీ జీవాత్మ నా ఆత్మతో ఐఖ్యం అయితే కాని వారిని నిలువరించలేము రా త్వరపడు.. ఇప్పుడు ఏడవటానికి సమయం లేదు రా అని బిగ్గరగా అరుస్తాడు... వెంటనే రవి లోని ఆత్మ బయటకు వచ్చి ఆ ప్రేతత్మతో కలవగా రెండు శక్తి వంతులుగా

మారి ఆ నలుగురిని అనుకున్న విధంగా కట్టడి చెయ్యగా ఈ సమయంకోసం వేచివున్న ఆ సాధువు వెంటనే వశీకరణ ద్వారా వారి నలుగురి శక్తిని నిర్వీర్యం చేస్తాడు.. స్పృహ కోల్పోయి ఆ నలుగురూ నేలకు వొరుగుతారు .. రవి ఆత్మ కూడా బలహీన పడి నేలకు వాలిపోయి.. కళ్ళు మూతలు పడిపోతుంది.. కొన్ని నిమిషాల అనంతరం ప్రశాంతమైన, నిశ్శబ్దమైన వాతావరణం నెలకొంటుంది.. అన్నీ ఆత్మలు రవి కొరకు వేచి వుండగా... మెల్లగా కళ్ళుతెరిచి తన శరీరంలోకి ప్రవేశించి నిదానంగా పైకిలేచి నిలబడుతాడు.. ఆ ప్రేతాత్మ దగ్గరకు వచ్చి నువ్వు సాధించావ్ మిత్రమా.. అని చెప్పగా.. ఏం సాధించాను ఇదిగో ఈ పసిహృదయం నలిగిపోయింది.. కొంచం ముందుగా వచ్చివుంటే కాపాడుకునే వాడినేమో.. అంతా నా వల్లే అని అనుకోని బాదపడుతూ కూర్చుండగా.. అంతలో ఆ నీలంరంగు ఆత్మ అక్కడికి రానే వస్తుంది.. రవి నీ తప్పు అనువంతైననూ ఇందులో లేదు.. ఇంకా చనిపోయే వారిని ఎందరినో నువ్వు కాపాడావు.. అంతెందుకు నీ మరదలు, తన స్నేహితురాల్లను నువ్వు కాపాడావు.. తెలుసా అని అంటుంది.. మీరేం అంటున్నారు అని రవి అనగా.. అక్కడ పూడ్చిపెట్టినది ఏంటో నీ కళ్ళతోనే నువ్వు వెళ్లి చూసిరా అంటూ చెప్తుంది.. రవి అక్కడనుంచి పరుగెడుతూ అక్కడకు కొంచం దూరంలోనే వున్న ఆ చెరువుగట్టు దగ్గరకు వెళ్తాడు... అక్కడ పూడ్చిన గ్రుంత త్రొవ్వగా.. అందులో వున్నవి చూసి భయంతో వెనక్కి పడిపోతాడు రవి...

ఆ గుంటలో శృతికి సంబంధిన వాడిపారేసిన వస్తువులు, అలానే శిల్ప, కల్పన వస్తువులు దొరుకుతాయి.. ఇంకొన్ని రోజులు గనుక సమయం వృధా అయివుంటే వారికి కూడా నాగతే పట్టివుండేది అని రవి వెనక వున్న ఆ నీలంరంగు ఆత్మ చెప్తుంది.. వాళ్ళకు కలలు కూడా ఇందుమూలంగానే వస్తున్నాయి.. ఇప్పుడు భయపడాల్సిన పనిలేదు.. అంతా సర్దుకుంటుంది లే.. నువ్వు ఇది ఏడవాల్సిన సమయం కాదు.. ఆనందించాల్సిన సమయం.... అని చెప్పి ఇక నేను వుంటాను రవి.. నేను ఈ లోకంలో ఎదురుచూసిన పని నీ వల్ల సమాప్తం అయింది.. ఇక నాకు ఈ లోకంతో పని లేదు.. అని చెప్పి ఆ నీలంరంగు ఆత్మ కనుమరుగైపోతుంది.. రవి ఆ వస్తువులను తన బాగ్ లో వేసుకొని ఆ నలుగురు దుర్మార్గుల వద్దకు వెళ్ళాడు.. వారిని ఆ పెద్ద చెట్టుకే కట్టేసి అక్కడే కూర్చుని వున్నాడు.. తెల్లవారింది.. సూర్యునికన్నా ముందుగనే ఎదురుగా ఆ సాధువు అక్కడ వచ్చి వున్నాడు.. ఆయన్ని చూసిన రవి లేచి నిలబడి అమాంతం ఆయన పాదపద్మములపై వాలిపోయాడు.. మీరు కనుక లేకుంటే ఇదంతా జరిగేది కాదు.. అంటూ ఏడుస్తూ వుండగా.. నాయనా రవి ముందు వెళ్లి గ్రామస్తులకు ఈ విషయం చెప్పి అందరినీ ఇక్కడ సమావేశపరుచు అని అంటాడు.. అలానే రవి

ఊరిలోకి వెళ్లి మొదటగా ఆ పెద్దమనిషికి అంతరం అందరికీ చెప్పి పరుగు పరుగున అందరినీ అక్కడకు తీసుకువస్తారు..

శక్తి హీనులు అయిన ఆ నలుగురిని చూడగానే ఆ ఊరి జనం మొత్తం ఒక్కసారిగా వారిమీదకు వెళ్లి దారుణంగా కొట్టి చంపేస్తారు... కొన్ని నిమిషాల అనంతరం ఆ సాధువు ఆ చనిపోయిన నలుగురిని చూస్తూ

'ఇహ సన్తో న వా సన్తి సతో వా నానువర్తసే....

యథా హి విపరీతా తే బుద్ధిరాచార వర్జితా' . .

వినాశకాలే విపరీత బుద్ధి... అంటూ అలనాడు రావణుని మదమెక్కిన పైసాచాకత్వానికి సీతమ్మ గారు అన్న మాటలను ఆ సాధువు గుర్తు చేస్తూ కోపంతో వారిని అలా అని .... తన వద్దనున్న పవిత్ర జలాన్ని ఆ నలుగురి మీద చల్లి.. ఇక వీరి ఆత్మలు కూడా ఈ లోకంలో ఉండబోవు మీరు అందరూ సుఖ, సంతోషాలతో వర్ధిల్లండి.. అంటూ రవిని దగ్గరకు లాక్కొని.. నాయనా రవి ఇక ఆలస్యం చెయ్యక వెంటనే నువ్వు వెళ్లి ఆ అమ్మాయిని వివాహమాడు.. అని చెప్పి వెళ్ళిపోతాడు..
ఆ సాధువు ఎందుకలా అలా వెంటనే వివాహమాడమన్నారా అని ఆలోచిస్తూ ఆ పెద్దమనిషి దగ్గరకు వెళ్లి ఇక నేను వచ్చిన పని అయిపోయింది వెళ్లివస్తాను నాకు సెలవు ఇప్పించండి అని చెప్పి బయలు దేరబోతుండగా.. బాబు రవి ఎక్కడనుంచి వచ్చావో తెలియదు వచ్చావ్.... గొంగళిపురుగు వలె వున్న మా ఊరును సీతాకోకచిలుక వలె రంగులమయం చేసి వెళ్ళిపోతున్నావ్.. ఏమిచ్చి నీ ఋణం తీర్చుకోను అంటూ బాదతో, బరువెక్కిన హృదయంతో మాట్లాడగా.. నేను ఇలా ఈ కార్యాన్ని చెయ్యాలనే ఏమో ఆ భగవంతుడు నాకు ఈ శక్తికి అందించాడు.. ఇది దైవ నిర్ణయం.. అని చెప్పి అక్కడనుంచి శిల్పా వాళ్ళ ఊరువెళ్లి శృతికి, శిల్పా కి జరిగిన విషయాన్ని వివరిస్తాడు రవి..

వారి ఆనందానికి అంతేలేకుండా ఆ క్షణం ప్రపంచాన్ని జయించిన వారివలె చిన్నపిల్లల మాదిర గంతులేస్తూ ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శృతి, రవి ఇద్దరూ వారి ఊరికి పయనమౌతారు..
ప్రక్కరోజు ఉదయాన్నే వారి ఊరుకు వెళ్లి ఇక్కడ జరిగిన సంగతులంతా కుటుంబ సభ్యులకు వివరించి వారి పెళ్లి ప్రస్తావన కూడా చెప్తారు.. అందుకు పెద్దలు అంగీకరించి.. విదేశాలలో వున్న గజేంద్రరావు భూపతి కొడుకు, శృతికి తండ్రి అయిన రమేష్ గారికి ఫోన్ కలుపుతారు.. మొదట నిరాకరించిననూ

గజేంద్రరావు భూపతి గట్టిగా చెప్పడం వల్ల ఒప్పుకొని కొద్దిరోజులలోనే వారి పెళ్లి అంగరంగ వైభవేత సమేతంగా జరుగుతుంది..
కొన్ని నెలలు అనంతరం ఇద్దరూ మంచి ఉద్యోగాల్లో స్థిరపడే సమయములో శృతికి ఒక చిత్రమైన ఆలోచన తడుతుంది... రవి, శృతిల పరిచయ జీవితాన్ని కళ్ళకు కట్టినట్లుగా ఒక పుస్తకం రాయాలని సంకల్పించి ఇద్దరూ కలిసి ఎన్నో నిద్రలేని రాత్రులతో ప్రతీ సన్నివేశాన్ని కళ్ళకు కట్టినట్లుగా రచించి చివరన ఈ కావ్యానికి ఏ పేరు పెట్టాలా అనే సందిగ్ధంలో ఉంటూ .. ఇది జరిగింది కొన్ని సంవత్సరముల ముందు కదా అని తలంచి.. దాన్నే ఆ మహా కావ్యానికి పేరుగా పెట్టుకుంటారు.. వారి ఇద్దరికీ అది ఒక జ్ఞాపిక లా భద్రంగా దాచుకుంటారు..

తరువాత ఇద్దరూ కలిసి ఉద్యోగరీత్యా తీరికలేని పనిలో నిమగ్నమై... వుండగా ఇద్దరికీ మరో ఇద్దరు గడుగ్గాయిలు జన్మిస్తారు.. ఒక పాప, ఒక బాబు.. పాప పెద్దది... పిల్లలు ఇద్దరూ పెద్దవాళ్ళు ఐపోతారు.. చదువులకోసం విదేశాలకు వెళ్ళాల్సిన సమయం రావడంతో వారికి కావాల్సిన వస్తువులు సర్దుకుంటున్న సమయాన అనుకోకుండా వారి అమ్మా, నాన్న రాసుకోనివున్న

"కొన్ని సంవత్సరములకు ముందు... " పుస్తక మహా కావ్యం బయట పడుతుంది.. దాన్ని తెరిచి మొత్తం చదువుతారు ఆ పిల్లలు.. నేటి కాలంలో ఇలాంటి ఒక అద్భుతమైన కథను ఇప్పటివరకు చూడలేదు.. అమ్మా. నాన్నల యదార్థ గాధ మాటలకందని మధురాతి మధురం .. వారి స్వచ్ఛమైన ప్రేమ, అనురాగాలు, ఆప్యాయతలు, పోరాట ప్రతిమలు, సంతోషకర సమయములు, ఇలా ఈ పుస్తకంలో ఎన్నో వున్నాయి.. దీన్ని వారికి తెలియకుండా పబ్లిష్ చేసి వారి పెళ్లి రోజున చిరు కానుక ఇవ్వాలి ఈ కథను ప్రతీ ఒక్కరు చదవాలి అని ఆ ఇద్దరు పిల్లలు నిశ్చయించుకొని ఆ పుస్తకాన్ని పబ్లిష్ చేసేందుకు వెళ్లి ఇస్తారు.. ఆ పబ్లిష్ చేసే అతను కొన్ని గంటలు ఈ పుస్తకాన్ని చదివి అభినందనల వర్షాన్ని కురిపిస్తాడు.... వెంటనే ఈ పుస్తకాన్ని ప్రచురణ చేస్తాను అని వాగ్దానం ఇచ్చి అనుకున్న సమయానికి మునుపే ఆ పుస్తకాన్ని ఆ పిల్లల చేతులో పెడతాడు ఆ ప్రచురణ కర్త... మొదటగా ఒక 1000 అచ్చులు వేశామని చెప్పి అక్కడవున్న వాటిని చూపిస్తాడు.. సరే వీటిని ఎప్పుడు మార్కెట్ లో పంపుతారు అనగానే మీ తల్లి, తండ్రుల అనుమతిమీద నేను ఈ మహా కావ్యాన్ని విక్రయానికి పెడతాను అని ఆ ప్రచురణకర్త చెప్తాడు.. సరే మీరు మా తల్లిదండ్రులను వారి వివాహ పర్వదినమున ఇక్కడకు స్వాగతించండి.. అప్పుడే వారి చేతులమీద ఈ కార్యాన్ని జరుపుదాం అని ఆ పిల్లలు ఇద్దరూ సమాధానమిస్తారు..కాని ఈ విషయం మా తల్లిదండ్రులకు ఇక్కడకు వచ్చేదాకా

ఈ విషయం అప్పుడే తెలియకూడదు.. వాళ్ళకు చిరు కానుక ఇవ్వాలనే సంకల్పముతో మేము ఇలా చేసాము అని చెప్తారు.. అందుకు ఆ ప్రచురణ కర్త సరే అని అంటాడు..

రవి, శృతిల వివాహ వార్షికోత్సవ మహోత్సవానికి ఆ పబ్లికేషన్స్ వారినుంచి మర్యాద పూర్వక స్వాగతపు పత్రము వస్తుంది.. ఎవరికో ఇవ్వబోయి మనకు ఇచ్చారా ఏంటి అని రవి, శృతి లు అయోమయ పరిస్థితిలో వుండగా ఆ పబ్లికేషన్స్ నుంచి కొందరు రచయితలు ఇంటికి వచ్చి మరీ వారిద్దరిని ఆహ్వానిస్తారు.. సరే అని ఆ పర్వదినమున కుటుంబ సభ్యులు అందరూ కలిసి వెళ్లి అక్కడ చక్కగా కూర్చుంటారు.. సభ జరుగుతూ వుంది.. కాని ఒక పుస్తకానికి సంబంధించి అని రవికి, శృతికి తెలుసు అదేమి పుస్తకమో వారికి బహిర్గతం చెయ్యలేదు.. సభ జరుగుతూ వుంది.. వెనక పెద్దని ఊదా రంగు వర్ణము గల వస్త్రము వుంది.. సభ చాలా అద్భుతంగా జరుగుతుంది.. ఎందరో ప్రముఖులు ఆ పుస్తకం గురించి గొప్పగా ఉపన్యాసాలు ఇస్తున్నారు... కొంచంసేపటికి ఆ దంపతులను సభ మీదకు ఆహ్వానిస్తారు... మేమెందుకు అక్కడకు అనుకుంటూ సందిగ్ధంగా ముందుకు కదిలి ఆ సభామధ్యమునకు వెళ్లి , . . . అక్కడవున్న కుర్చీలలో కూర్చుంటారు.. ఇంతలో ఒక అందమైన అమ్మాయి చక్కని చీర కట్టుకుని వచ్చి ఆ రవి, శృతి దంపతులను సాదరంగా ఆహ్వానిస్తూ ఆ ఊదా రంగు వర్ణము గల వస్త్రము దగ్గరకు తీసుకెళ్ళి దాన్ని తొలగించమని అభ్యర్ధిస్తుంది.. మాకు ఇంతటి గౌరవమా ?? అని మనసులో అనుకొంటూ ఆ వస్త్రాన్ని గట్టిగా ఇద్దరూ కలిసి లాగుతారు... దానివెనుక వారి ఇద్దరి చిత్రాలు ఇప్పటివి కాదు పెళ్లినాటి చిత్రాలు పెద్దవిగా ఆ గోడకు అంటించి వున్నాయి.. వాటికింద వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ "కొన్ని సంవత్సరములకు ముందు .." అని పెద్ద పెద్ద అక్షరాలతో అక్కడ లిఖించబడి వుంది.. అటుపక్కన బంగారపు వర్ణము గల ఎన్నో పుస్తకాలు అక్కడ వున్నాయి.. ఇవన్నీ చూస్తున్న రవి, శృతిలకు అప్పుడుకాని అర్ధం కాలేదు వారు రాసిన పుస్తకాన్నే ఇలా ప్రచురించారు అని.. కోపంతో వారి ఇద్దరి పిల్లలవైపు చూడసాగారు.. ఇక్కడ బాగోదు అని మనసులో అనుకోని కోపాన్ని లోపలే దాచేసి పైకి నవ్వుతూ అందరితో మాట్లాడుతారు.. ఆ పుస్తక ఆవిష్కరణ కూడా వారి చేతులమీద జరిగిన అనంతరం కొన్ని పుస్తకాలు వారి కుటుంబ సభ్యులకు అందించి అక్కడితో సభ సమాప్తం అవుతుంది..

ఇంటికి రాగానే రవి , శృతి లు కోపంతో పిల్లలు ఇద్దరిపై విరుచుకు పడతారు... చాలా గొప్ప బహుమతిని మీరు మాకు అందించారు మర్చిపోలేము.. మా జీవితాన్ని అమ్మేసి నడిరోడ్డులో పెట్టేసారు కదా.. అని బాధపడుతూ కూర్చుండి పోతారు.. ఇన్నేళ్ళ మా వైవాహిక జీవితంలో ఈ పుస్తకాన్ని

అచ్చువేసుకోవాలనే ఆలోచన మాకు రాలేదంటారా ?? మాకు తెలియదా ఆ విషయం.. ఇది మీరు అనుకుంటున్నట్లు ఏదో కల్పిత గాధ కాదు.. మేము అనుభవించిన మధుర స్మృతులు వాటిని మా మధ్యనే పదిలంచేసుకొని ఎంతో భద్రంగా చూసుకుంటూ వున్నాం.. మా ప్రేమకు గుర్తుగా మేము రాసుకున్న ఈ మహా కావ్యాన్ని అలా అందరికీ చూపడానికి మీరెవరు ? అని శృతి వారి ఇద్దరిమీద అరుస్తుంది.. ఇది మా ఇద్దరికీ సంబంధించిన విషయం అసలు మధ్యలో మీరు ఎవరు ? నిన్న గాక మొన్న మధ్యలోకి వచ్చారు.. రేపో మాపో రెండు రెక్కలు రాగానే ఎగిరిపోతారు... కాని అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ కలిసి నడిచేది మేము ఇద్దరం మాత్రమే.. ఇవన్నీ మీకు చెప్పినా అర్ధం చేసుకొనే వయస్సు, జ్ఞానం మీకు లేవు.. మిడి మిడి జ్ఞానంతో, వెకిలి చేష్టలతో, పిల్ల ఆటలు ఆడుతున్నారు దీన్ని మేము ఎప్పటికీ అంగీకరించబోము.. అలానే మిమ్మల్ని మేము ఎన్నటికీ ఈ విషయంలో క్షమించేది కూడా లేదు.. ఇక మీరు మాతో మాట్లాడకండి.. ఎలాగో కొన్ని రోజుల్లో మీరు విదేశాలకు వెళ్ళిపోతున్నారు.. అక్కడే వుండి పొండి అని తెగేసి చెప్పేస్తుంది శృతి.. రవి మధ్యలో కల్పించుకొని శృతి ఏంటి ఆ మాటలు పిల్లల్ని పట్టుకొని.. వాళ్ళు చేసింది తప్పు కాని దాన్ని పదే పదే వేలెత్తి చూపిస్తూ వారిని అవమానిస్తూ తిట్టడం మన పెద్దరికం అనిపించుకోదు.. వారికి అర్ధమయ్యేలా ప్రేమతో చెప్పాలి.. తప్పులు నువ్వు, నేను కూడా ఆ వయస్సులో వున్నప్పుడు చేసాము.. అని చెప్తూ వుండగా..

అమ్మా, నాన్న.. మీరు మాగురించి మరోలా అనుకున్నారు... కాని మా మనసులో వున్నది మేము చెప్పాక మీరు మాతో ఎలా ప్రవర్తిస్తారో ఇక మీ ఇష్టం.. అని ఇలా చెప్పనారంభించారు..

అమ్మ మీరు అన్నట్లు మాది పిల్ల చేష్టలే .. కాని మేము మీ కథ ను చదువుతున్నప్పుడు మాకు అనిపించిన కొన్ని మధుర భావనలు ఏంటంటే.. ఆడవారిని మరో దృష్టితో చూసే నేటి కాలంలో, మనసు అంటే ఏంటో కూడా తెలియని ప్రస్తుత యువతలో, మనిషికి మరో మనిషి నిస్వార్ధ హృదయంతో ఎలా సాయం అందించాలో మరచిన నేటి ప్రజాస్వామ్య దేశంలో... మానవ మేధస్సుకు అందని ఎన్నో అతీత శక్తులు ఈ లోకంలోనే మనమధ్యనే ఉన్నాయన్న ఆలోచన కూడా చెయ్యలేని అపారమైన పరిజ్ఞానం మనది అనుకుంటున్న నేటి జనసమ్మేళనంలో ... కార్పోరేట్ పేరుతో గురువు అన్న పదాన్నే మార్చేసిన నేటి గురువులలో.. ఆవగింజలో లక్షో వంతు కూడా విలువ చెయ్యని స్వల్ప సమస్యను పోరాడలేక ఆత్మ హత్యకు పాల్పడుతున్న నేటి తరంలో అలివిగాని సమస్యని కూడా మనవ మేధస్సు తలుచుకుంటే అధిగమించవచ్చు అనే పరిపక్వత జ్ఞానంతో, అమోఘమైన పోరాట ప్రతిమతో..

ఒంటరితనపు ప్రయాణములో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కునే విధానంతో.. మా తల్లి, తండ్రులు స్వయంగా ఇవన్నీ అనుభవించి ఒక దిశను, నిర్దేశాన్ని మా యువతకు అందించిన అమోఘమైన, ఆదర్శప్రాయమైన ఇంతటి విలువైన, మహత్తర జ్ఞానాన్ని ప్రతీ ఒక్కరు చదివి ఒక్కరికోసం అందరూ.... అందరికోసం ఒక్కరులా ముందుకు సాగుతూ .. మన మానవజాతి మనుగడ శోభాయమానంగా విరాజిల్లే లా మీరు రచించిన ఈ మహా కావ్యం అందరి హృదయంలో నిలిచిపోవాలనే గొప్ప సంకల్పంతో ఇలా చేశామే తప్ప మీరన్నట్లు మిమ్మల్ని కించపరచాలని ఏ మాత్రమూ కాదు..ఇలాంటి ఒక ఆలోచన కనుక మాలో ముందుగానే వచ్చివుంటే అసలు ఈ పుస్తకం ఇలా ప్రచురణకు ఇచ్చే వాళ్ళమే కాదు.. క్షమించండి అనేందుకు కూడా మీ ముందు మేము అర్హత కోల్పోయాము.. అని ఇద్దరూ లోపలకు వెళ్లి గడియ పెట్టుకుంటారు...

ఇవన్నీ వెనక నుంచి విన్న శేఖర్, మంజులలు మీ పిల్లలను చూస్తుంటే చిన్నప్పుడు మిమ్మల్ని చూసినట్లే వుందిరా.. వాళ్ళు మీ రక్తమే అని మర్చిపోకండి.. వారి ఆలోచనా పరిధి చూశారుగా .. వాళ్ళు చెప్పినదానిలో అనువంతైననూ తప్పు ఉందా.. అందరికీ మంచి చెయ్యాలనే సంకల్పం నుంచి పుట్టినవారే వారు.. వారిని అంటే మిమ్మల్ని మీరు అనుకున్నట్లే.. వెళ్లి వారిని దగ్గర తీసుకొని వారు చేసిన ఈ పనిని ప్రశంసించండి.. అని రవి అమ్మా, నాన్న చెప్తారు.. ఇద్దరూ వెళ్లి .... యెంత ఎదిగిపోయారు రా.. మాకు ఇలాంటి ఆలోచన రాలేనందుకు మమ్మల్ని క్షమించండి ని అడుగగా.. మీరు ఏంటి మమ్మల్ని అలా అడగటం.. మీరు మా దృష్టిలో నిజమైన కథానాయకుడు, కథానాయకి.. అని సంతోషంతో అందరూ కలిసిపోతారు..
కొన్ని రోజులతరువాత ఆ ప్రచురణ కర్త రవి వాళ్ళ ఇంటికి వచ్చి అయ్యా మీరు రాసిన ఆ పుస్తకం లక్షల్లో అమ్ముడౌతుంది నాకు, నా ప్రచురణ సంస్థకు మంచి లాభాలు, అలానే కీర్తి, ప్రతిష్టలను సమకూర్చి పెట్టాయి.. ఎక్కడ చూసినా రవి, శృతి ల గురించే మాట్లాడుకుంటూ వారిని ఆదర్శ ప్రాయంగా తీసుకుంటూ వున్నారు.. అని ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచి వెళ్ళిపోతాడు.. ఆయన చెప్పిన ఆ వార్తవిని రవి, శృతి లు మిక్కిలి సంతోష సాగరంలో మునిగిపోతారు...

ఒకరోజు రవి జారబడి పడుకొని ప్రశాంతంగా వుండగా.. వారి చిన్నబ్బాయి రవి వద్దకు వచ్చి నాన్న ఆ ప్రేతాత్మ నీ స్నేహితుడు అని చెప్పి నీతోనే ఉంటానని చెప్పాడు కదా తను ఎమైనాడు ?? అని అడుగగా.. రవి చిన్నగా నవ్వుతూ ఇప్పటిదాకా వాడితోనే మాట్లాడుతున్నాను నాన్న అని సమాధానమిస్తాడు..

సమాప్తం.